1-10Pg1FBVT.qxd:1-10Pg1FBVT.qxd 01/01/01 9:24 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

విజయవాడ : fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

1-10-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 244 పేజీలు: 12 వెల: 6.50

## ఒక దేశం, ఒకే ఎన్నికకు కేంద్రం కసరత్తు

9వ

## కర్ణాటక ముఖ్యమంత్రిపై ఇడి కేసు నమోదు



'పద్మభూషణ్' మిథున్‌కు

## 'ఫాల్కే'

### భారతీయ చలనచిత్రరంగంలో అత్యంత ప్రతిష్ఠాత్మక పురస్కారానికి ఎంపిక

### కెరీర్ ప్రారంభం 1976లోనే 'మృగయా'తో జాతీయ ఉత్తమ నటుడు పురస్కారం

### బాలీవుడ్‌లో 'బెంగాల్ టైగర్'గా గుర్తింపు

### ఏడుపదుల వయసులోనూ నటుడిగా అలరిస్తున్న మిథున్

**ముంబయి, సెప్టెంబరు 30:** సినీరంగంలో ఎంతో ప్రతిష్టాత్మకమైన దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు. ఈ యేడాది ప్రముఖ నటుడు మిథున్ చక్రవర్తిని వరించింది. దాదాసాహెబ్ ఫాల్కే అవార్డుకు మిథున్ చక్రవర్తి ఎంపికైనట్లు కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ సోమవారం ప్రకటించింది. వచ్చే నెల అంటే అక్టోబర్ 8న జరిగే 70వ జాతీయ చలనచిత్ర అవార్డుల వేడుకలో ఆయన ఈ పురస్కారాన్ని అందుకోంటారు. మిథున్ చక్రవర్తి 1976లో సినీప్రస్థానం ప్రారంభించారు. నటుడిగా,

>>2

## కల్తీ నెయ్యికి

# ఆధారాలున్నాయా?

**విజయవాడ సెప్టెంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వాడకం వివాదంపై సుప్రీంకోర్టు ఘాటుగా స్పందించింది. దేవుడిని రాజకీయాలకు దూరంగా ఉంచాలని హితవుపలికింది. లడ్డూలో కల్తీ నెయ్యి వినియోగించారనడానికి ఆధారాలు ఏమైనా ఉన్నాయా అని ప్రభుత్వం తరపున న్యాయవాది ముకుల్ రోహత్గీని జస్టిస్ బి ఆర్ గవాయ్, జస్టిస్ కేవీ వి బాలకృష్ణన్ ధర్మాసనం ప్రశ్నించింది. కల్తీనెయ్యియని లడ్డూలో వాడారో లేదో పూర్తిగా తెలియకుండా ముఖ్యమంత్రి ఎలా ప్రకటన చేస్తారని సుప్రీంకోర్టు నిలదీసింది. ఈ అంశంపై విచారణకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని నియమించిన అనంతరం కల్తీ నెయ్యిపై మీడియా ముందు ప్రకటన చేయడంపై ధర్మాసనం తీవ్ర అభ్యంతరం





### తిరుమల లడ్డూ వివాదంపై ఘాటుగా ప్రశ్నించిన సుప్రీంకోర్టు

### సిట్‌ను నియమించిన తర్వాత మళ్లీ మీడియా ముందు నప్రకటనలా?

### నెయ్యి కల్తీ అయిందని ఎలా తెలిసింది?

### దేవుడిని రాజకీయాలకు దూరంగా ఉంచండి: సుప్రీం కోర్టు

వ్యక్తం చేసింది. ఇటువంటి ప్రస్తుత పరిస్థితుల్లో కొత్తగా నియమించిన సిట్ సరిగ్గా విచారణ జరపగలదా? అన్న సందేహాలు ఉన్నాయని న్యాయస్థానం పేర్కొంది. స్వామి వారిలడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యిని వినియోగించినట్లు ఎలా తెలిసిందంటూ సుప్రీంకోర్ట్ సందేహం వ్యక్తం చేసింది. అలాగే స్వామి వారి ప్రసాదం లడ్డూని పరీక్షల కోసం ల్యాబ్‌కి ఎప్పుడు పంపారని ముకుల్ రోహాత్గిని ధర్మాసనం ప్రశ్నించింది.

ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం విచారణ జరిపితే బావుంటుందని ధార్మ సనం అభిప్రాయపడింది. అనంతరం ఈ కేసు విచారణను జస్టిస్ భీ ఆర్ గవాయ్, జస్టిస్ కేవీ బాలకృష్ణన్ ధర్మాసనం గురువారానికి వాయిదా వేసింది.

# 'సుప్రీం'వ్యాఖ్యలతో కింకర్తవ్యం?

**తిరుమల,సెప్టెంబరు 30ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి లడ్డూప్రసాదంలో కల్తీనెయ్యి వాడారని,నాణ్యతలేని లడ్డూలు విక్రయించారనే దుమారంలో సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యలు అందరిలోనూ ఆసక్తికరంగా మారింది. లడ్డూలకు కల్తీనెయ్యి వాడారనే,నాణ్యతలేని లడ్డూలు తయారుచేశారని ఆరోపణల వివాదంలో ఆధారాలు ఏవైనా ఉన్నాయా?అంటూ సుప్రీంకోర్టు వ్యాఖ్యలతో టిటిడి అధికారులు కూడా ఒకింత ఆశ్చర్యానికి లోనయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి. టిటిడి తరపున న్యాయవాది కూడా గతంలో తిరుమలకు వచ్చిన నెయ్యిట్యాంకర్ల నుండి నమూనాలు (శాంపిల్స్)ను తీసి ల్యాబ్‌లో పరీక్షలకు పంపలేదన్నారు. లడ్డూల కల్తీ నెయ్యి లేదనేది ఆయన పరోక్షంగా అంగీకరించారనేది న్యాయ నిపుణుల అభిప్రాయం. అసలు లడ్డూలకు వాడిన నెయ్యి కల్తీపై ఆధారాలు ఉన్నాయా అంటూ సుప్రీం ధర్మాసనం ప్రశ్నలకు టిటిడి వద్ద సమాధానం లేకపోయింది. ఇదిలా ఉండగా ఈ వ్యవహారంలో ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్)ను నియమించి మూడు విభాగాలుగా విడిపోయి మొదలుపెట్టిన దర్యాప్తు పై కూడా వ్యాఖ్యలు చేయడంతో ఇప్పుడు కింకర్తవ్యమేమిటని టిటిడి వర్గాల్లో శ్రీవారి భక్తుల్లో ఆసక్తికర చర్చకు దారితీస్తోంది. అయితే ఇప్పటికే తిరుమల దేవుని లడ్డూల తయారీలోగత వైసిపి ప్రభుత్వంలోని టిటిడి ధర్మకర్తలమండలి పెద్దలు, అధికారులు నాణ్యతలేని నెయ్యి సరఫరా చేయించుకున్నారని, జంతువుల కొవ్వునూనె, చేపనూనె, ఇతరత్రా పదార్థాల నూనెలతో కలసిన నెయ్యి

### కల్తీనెయ్యి వివాదం విచారణలో 'సిట్'కు ప్రత్యామ్నాయం వస్తుందా?

### నకిలీ నెయ్యితో లడ్డూల తయారీ ఆధారాలపై ట్విస్ట్!



సరఫరా చేశారనేది టిటిడి వాదన. ఇదే అంశంపై రెండువారాలు క్రిందట ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలు సంచలనం కలిగించాయి. పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా మారాయి. ఈ నేపథ్యంలో టిటిడి అధికారులు కూడా నెయ్యికల్తీ జరిగిందనే ఆధారాలతో ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. దీనిపై సమగ్ర దర్యాప్తుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఇందుకు ఐజి సర్వశ్రేష్టత్రిపాఠి, డిఐజి గోపీనాథజెట్టీ, ఎస్‌పి హర్షవర్ధన్‌రాజు

>>2



## వేగంగా సాగుతున్న 'సిట్' దర్యాప్తు

### క్షుణ్ణంగా నెయ్యి టాంకర్ల పరిశీలన

### పలువురు వైష్ణవ బ్రాహ్మణుల విచారణ

**తిరుమల,సెప్టెంబరు 30ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి లడ్డూప్రసాదం కల్తీనెయ్యితో తయారుచేశారనే వివాదంపై ఏర్పాటైన సిట్ బృందం దర్యాప్తును వేగవంతం చేసింది. విచారణలో భాగంగా మూడవరోజు సోమవారం మధ్యాహ్నం 12గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు సిట్ బృందంలోని ఐజి సర్వశ్రేష్టత్రిపాఠి, ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, మరికొందరు డిఎస్పీలు, సిఐలు తిరుమలకు చేరుకున్నారు. తిరుమలలోని మార్కెటింగ్ గిడ్డంగా ప్రాంగణంలోని పిండిమర పక్కన ఉన్న పరిశోధనశాల (ల్యాబొరేటరీ)వద్ద నెయ్యి ట్యాంకర్లను పరిశీలించింది. ఆ సమయంలో సరఫరా అయిన గోడౌన్‌కు వచ్చిన రెండు నెయ్యిట్యాంకర్ల నుండి నమూనాలు సేకరించారు. ల్యాబ్‌లో నాణ్యతా పరీక్షచేసే యంత్రాలు, పనితీరును అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గోడౌన్లలో ముడిసరుకుల నాణ్యతను సిట్ అధికారులు పరిశీలించారు. ఆ నెయ్యి ట్యాంకర్లు ఎక్కడ నుండి వచ్చాయి, వాటిని ఎంతటి భద్రత నడుమ తీసుకువచ్చారు అనే కోణంలో

>>2





## 15 నుండి పూర్తి స్థాయిలో ఇసుక: మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ సెప్టెంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** గత ఐదేళ్ల పాలనలో జరిగిన అరాచాకాల్లో దెబ్బతిన్న వ్యవస్థలన్నింటినీ చక్కదిద్దుతున్నామని, వాటిని పునరుద్ధరించేందుకు కొంత సమయం పడుతోందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. జగన్ రెడ్డి ఇసుకను ఆధాన వనరుగా భావిస్తే మేము ప్రజలకు ఇసుక ఉచితంగా అందించాలని ఇప్పటికే నిర్ణయించాం. వరదలు, వర్షాకాలంలో ఇసుక రీచులు తవ్వకూడదనే ఎన్జీటీ ఆదేశాల మేరకు రీచుల్ని నిలిపేశాం. అప్పటి వరకు స్టాక్ పాయింట్స్, డీ సిల్టేషన్ ద్వారా ఇసుక అందించాం. అక్టోబర్ 15 నుండి ఇసుక రీచుల్ని ప్రారంభించబోతున్నాం. అదే సమయంలో బోట్‌మెన్ సొసైటీలు, పట్టా భూముల్లో ఇసుక తవ్వకాలను కూడా చేప డుతాం. ధూర ప్రాంతాలకు రవాణా చార్జీలు అధికం అవుతున్నాయనే సమస్యను అధిగమిస్తాం. అవాంతరాలన్నింటినీ అధిగమించిఅక్టోబర్ 15 నుండి ఉచిత ఇసుకను అందిస్తామన్నారు.

## పట్టభద్రుల ఓటర్ల నమోదుకు ఇసి నోటిఫికేషన్

**విజయవాడ సెప్టెంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ పరిధిలో ఓటర్ల నమోదుకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది. అక్టోబరు 1 నుంచి నవంబరు 6 వరకు ఈ జిల్లాలపరిధిలో పట్టభద్రులైన ఓటర్ల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఫాం–18 ద్వారా ఓటర్లుగా నమోదు చేసుకోవాలని ఈసీ సూచించింది. నవంబర్ 23న ఓటర్ల జాబితా ముసాయిదాను ప్రకటించనున్నారు. డిసెంబర్ 9 వరకు అభ్యంతరాలను స్వీకరించి అదే నెల 30న తుది జాబితాను వెల్లడించనున్నారు. ఇప్పటికే ఉమ్మడి తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రలు నియోజకవర్గాల్లో ఓటర్ల నమోదుకే ఈసీ నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే.

## హిందుత్వంపై పవన్ కల్యాణ్ ట్వీట్

**విజయవాడ సెప్టెంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం వివాదంలో జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాన్ ఇప్పటికే ప్రాయశ్చిత్త దీక్ష చేస్తున్నారు. ఇక, ఈ తరుణంలో ఆయన తిరుమలలో జరగుతోన్న వ్యవహారంపై అంతా నోరువిప్పాలని పిలుపునిచ్చారు. మరోవైపు తాజాగా ఆధ్యాత్మికత హిందుత్వంపై సోషల మీడియా వేదికగా ట్విట్టర్ లో ఓ పోస్టు పెట్టారు. దేవాలయాలు, సైన్స్ మధ్య ఉన్నబంధాన్ని భారత దేశ చరిత్ర దేశ సంస్కృతుల్లో కనపడుతూనే ఉంటాయన్న ఆయన ఆలయాలకు ఖగోళ శాస్త్రం గణిత శాస్త్రాల మధ్య సంబంధం స్ఫూర్తిదాయకంగా ఉంటాయన్న ఆయన ఆలయాలకు ఖగోళ శాస్త్రం గణిత శాస్త్రాల మధ్య సంబంధం స్ఫూర్తిదాయకంగా పేర్కొన్నారు. వివిధ ప్రదేశాల్లో ఆధ్యాత్మిక ప్రాముఖ్యత మన చుట్టూ ఉన్న ప్రపంచంతో మనల్ని అనుసందానం చేస్తుందన్నారు. దేవాలయాలు, వాటి గోడలలో కూడా తరతరాలుగా జ్ఞానం నిక్షిప్తమై ఉందన్నారు. సంస్కృతి విజ్ఞానికి కేంద్రాలుగా దేవాలయాలు భాసిల్లేవనే గుర్తుచేశారు. దేవాలయాలు సైన్స్ ఆధ్యాత్మిక రంగాలను ఏకీకృతం చేసేవి అంతరాలను తగ్గించేవి అంటూ తన ట్విట్టర్ హ్యాడిల్‌లో జనసేన అధినేత ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.ఓ వీడియోను షేర్ చేశారు.




తిరుమలలోని పరిశోధనాశాల వద్ద సిట్ బృందం తనిఖీలు

## వేగంగా సాగుతున్న 'సిట్' దర్యాప్తు

>> కూడా డ్రైవర్లను విచారణ చేశారు.ఇప్పుడు నందిని డైరీ ట్యాంకర్లను తనిఖీ చేశారు. నెయ్యి నాణ్యత బావుందని తేల్చారు. కాగా గతంలో నాణ్యతలేని నెయ్యి సరఫరా జరిగినపుడు ఎలా కనుగొనలేకపోయారు, నెయ్యి నాణ్యత ఎలా గుర్తిస్తారు అనే ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. కాగా ఇదే నెయ్యినాణ్యత లేదని తమిళనాడు దిండిగల్‌కు చెందని ఏఆర్ డైరీ పై విచారణకు వెళ్లడంతో ముందస్తుగా ఆ డైరీ ఎండి రాజశేఖరన్ ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించి ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. టిటిడి ఫిర్యాదుతో తిరుపతిలో ఏఆర్ డైరీపై కేసు నమోదైందని, ఎఫ్ఎస్ఎస్ఏఐయ నిబంధనలు అనుసరించలేదని పిటిషన్‌లో పేర్కొన్నాడు. వివరాలు తీసుకోకుండానే కేసు పెట్టారని తన ఆవేదన తెలిపారు. మరీ దీనిపై హైకోర్టులో ఎలాంటి నిర్ణయం వెలువడనుందనేది కూడా ఆసక్తికర అంశంగా మారింది.

## 'సుప్రీం'వ్యాఖ్యలతో కింకర్తవ్యం?

>> నేతృత్వంలో ముగ్గురు డిఎస్పీలు, ముగ్గురు సిఐలతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈ సిట్ బృందం గత మూడురోజులుగా తిరుమల,తిరుపతిలో పర్యటించి కల్తీ నెయ్యి సరఫరా జరిగిందా?ఎలా గుర్తించారు? ఇందుకు సూత్రధారులు, పాత్ర ధారులు ఎవరు, ట్యాం కర్లలో నెయ్యికల్తీ డైరీల నుండే జరిగిందా!అనే అన్ని కోణాల్లో విచారణ చేపట్టారు. టిటిడి మార్కె టింగ్ విభాగం కొనుగోళ్ళ జిఎం మురళీకృష్ణ ఏకంగా తమిళనాడులోని దిండిగల్ ఏఆర్ డైరీనుండి నాలుగుట్యాంకర్ల కల్తీనెయ్యి వచ్చిందని, నాణ్యత లేకపోవడంతో వెనక్కుపంపామని వెల్లడించి, నిబంధనలు పాటించకుండా సరఫరా చేసిన నెయ్యికి ఏఆర్ డైరీయాజమాన్యం తప్పిదమని తిరుపతిలో పోలీసులకు ఫిర్యాదుచేశారు.ఈ ఫిర్యాదుపై ఎఫ్ఐఆర్ కూడా సిట్ బృందం స్వాధీనం చేసుకుంది.

**'సిట్' బృందం నిశిత సోదాలు,పరిశీలనలు:** తిరుమలేశుని లడ్డూ కల్తీ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఐజి త్రిపాఠి నేతృత్వంలోని సిట్ సోమవారం మూడోరోజు తిరుమలకు చేరుకుంది. ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు సిట్ అధికారులు తిరుమలలోని మార్కెటింగ్ గిడ్డంగా ప్రాంగణంలోని పిండిమర పక్కన ఉన్న పరిశోధనశాల(ల్యాబరేటరీ)వద్ద నెయ్యిట్యాంకర్లను పరిశీలించింది. ఆ సమయంలో సరఫరా అయిన గోడౌన్‌కు వచ్చిన రెండు నెయ్యిట్యాంకర్లనుండి నమూనాలు సేక రించారు. ల్యాబ్‌లో నాణ్యతా పరీక్షచేసే యం త్రాలు, పనితీరును అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గోడౌన్లలో ముడిసరుకుల నాణ్యతను సిట్ అధికారులు పరిశీలించారు. ఆ నెయ్యి ట్యాంకర్లు ఎక్కడ నుండి వచ్చాయి, వాటిని ఎంతటి భద్రత నడుమ తీసుకువచ్చారు అనే కోణంలో కూడా డ్రైవర్లను విచారణ చేశారు. ల్యాబ్‌లోని టిటిడి ఉద్యోగుల నుండి సమాచారం సేకరించారు.

**స్వతంత్ర్యప్రతిపత్త సంస్థ ఏర్పాటుకు మొగ్గుచూపుతారా!?:** తిరుమల దేవుని లడ్డూ కల్తీ,నాణ్యతలేని వివాదంపై సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలపై కల్తీకి సంబంధించి ఆధారాలు ఉంటే సమర్పించాలని, అసలు ఆధారాలు లేకుండా వ్యాఖ్యలు చేశారనేది ఇప్పుడు మరింతగా చర్చనీయాంశంగా మారింది. ఇప్పుడు సిట్ అధికారులు ఎలా కల్తీనెయ్యి బాగో తం విచారణ చేస్తారు?ఏ అంశాలపై దర్యాప్తు కొనసాగుతుందనేది మరీ అందరిలోనూ ఉత్కంఠగా మారింది.

# 'స్టార్టప్ హబ్'గా రాష్ట్రం

### ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు ఆదేశం

### ఐటి, ఎలక్ట్రానిక్స్‌లో అగ్రగామి కావాలి

### డ్రోన్ టెక్నాలజీ పార్కు స్థలాన్ని గుర్తించండి: సీఎం చంద్రబాబు

**విజయవాడ సెప్టెంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్టార్టప్ హబ్‌గా తీర్చిదిద్దాల్సి ఉందని, ఆదిశగా సమగ్ర ప్రణాళికలు రూ పొందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. రాష్ట్రాన్ని ఐటి అండ్ ఎలక్ట్రానిక్స్ రంగంలో దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. నేడు వివిధ ఐటి కంపెనీలు ద్వితీయశ్రేణి నగరాలకు విస్తరించేందుకు ఆసక్తి కనపరుస్తున్న నేపథ్యంలో ఐటీ కంపెనీలను రాష్ట్రానికి తీసుకువచ్చేలా ప్రయత్నాలు చేయా లన్నారు. ఐటీ ఎలక్ట్రానిక్స్ కమ్యునికేషన్స్ ఆర్టీజీ ఎస్ విభాగాలపై స సీఎం చంద్రబాబు పలు కార్య క్రమాల్లో భాగంగా ఐటీ ఎలక్ట్రానిక్స్ కమ్యు నికేషన్స్ సమీక్షను నిర్వహించారు. ఈ సం దర్భం గా సీఎం మాట్లాడుతూ విశాఖపట్నం ఐఐఎం, తిరుపతి ఐఐటీ ఇతర ఎడ్యుకేషన్ సం స్థల సహకారంతో దేశవ్యాప్తంగా ఉత్తమ విధా నాలను అనుసరిస్తున్న స్టార్టప్‌లను గుర్తించి వాటని రాష్ట్రానికి తీసుకొచ్చే ప్రయత్నం చేయాలన్నారు. రాష్ట్రంలో డ్రోన్ టెక్నాలజీ టెస్టింగ్ పార్కు ఏర్పాటుకు అనువైన ప్రాంతాన్ని గుర్తించాలని ఆదేశించారు. పౌరులకు అవసరమైన వివిద రకాల సేవలను అందించేందుకు యాప్ అందుబాటులోకి తెచ్చేలా రూపకల్పన చేయాలన్నారు. ఇప్పటికే టాటా సంస్థ ఈ విషయంలో ప్రత్యేక యాప్ రూపొందించి కొంత వరకూ మెరుగైన సేవలను అందిస్తోందని చెప్పారు. పౌరులకు సంబంధించి పలు రకాల సేవలందించడంలో లాజికల్ కన్ఫ్యూజన్ కు రావాలన్నదే తన ఆలోచన అని, ఆ దిశగా వెంటనే కసరత్తు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు ఎస్ఆర్ఎం ఆర్టిఫిషియల్ ఇంటి లెజిన్స్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసేందుకు రిలయెన్సు సంస్థ ఆర్టిఫిషియల్ డేటా సెంటర్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసే యోచనలో ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. రాష్ట్రంలో సైబర్ సెక్యురిటీ సంబంధించి ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉం



దన్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న అన్ని సీసీ కెమెరాలను పూర్తిస్థాయిలో పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడ ఏ ఘటన జరిగినా గుర్తించి కాలంలో చర్యలు తీసుకునేలా పూర్తిగా అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. రాష్ట్ర మానవ వనరులు, ఐటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యునికేషన్స్ అండ్‌ఆర్టీజీఎస్ శాఖ మాత్యులు నారా లోకేశ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఐటీ రంగాన్ని అన్ని విధాలా ప్రోత్స హించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ విధానంలో ప్రజల సమస్యలను స్ట్రీమ్ లైన్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. ఐటీ ఎలక్ట్రానిక్స్ రంగంలో మెరుగైన అభివృద్ధి తీసుకోవాల్సిన అంశాలపై ఒక సమగ్ర ప్రణాళికను సిద్ధం చేయనున్నట్టు పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీఎం అదనపు కార్యదర్శి కార్తికేయ మిశ్రా ఏపీ ఫైబర్ నెట్ ఎండి దినేశ్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## వైద్య, ఆరోగ్యం మరింత పటిష్టం

### మంత్రి సత్యకుమార్

**కడప, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** వైద్య ఆరోగ్య రంగాన్ని, వైద్య విద్యను మరింత పటిష్టం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖామంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం వైఎస్ఆర్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ జిజిహెచ్ ప్రాంగణంలోని ప్రభుత్వ దంత వైద్య కళాశాలలో రూ.14 లక్షలతో అభివృద్ధి చేసిన మిని ఆడి టోరియం, ఎమర్జెన్సీ డెంటల్ క్లినిక్, సెంట్రల్ ల్యాబ్‌లో రూ.2లక్షలతో ఏర్పాటు చేసిన అధు నాతన పరికరాలను, అలాగే రిమ్స్ సూపర్ స్పెషాలిటీ బాకులో రూ.6 కోట్లకు పైగా వెచ్చించి నూతనంగా ఏర్పాటు చేసిన క్యాథ్ లాబ్ సెం టర్‌ను ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపల్‌రెడ్డి, కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి, జెసి అదితిసింగ్‌లతో కలిసి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రారంభించారు.అనంతరం దంత వైద్యకళాశశల మిని ఆడిటోరియంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ఏ ఒక్క నిరుపేద ప్రాణానికి వైద్యం కొరత రాకూడదన్న సహృద్భావంతో రాష్ట్ర సిఎం చంద్రబాబు, వైద్య ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. ఇప్పటికే డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం పూర్తి ఉచితంగా అందిస్తున్నామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైద్య ఆరోగ్య రంగాన్ని, వైద్య విద్యను మరింత పటిష్టం చేస్తున్నాయన్నారు. గ్రామస్థాయిలో కూడా నాణ్యమైన ప్రభుత్వ వైద్యాన్ని అందిం చాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నాయన్నారు.

## హైకోర్టును ఆశ్రయించిన ఏఆర్ డెయిరీ

**విజయవాడ,సెప్టెబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూ తయారీ కత్తీ నెయ్యి సరఫరా తిరుమల తిరుపతి దేవస్థానం ఫిర్యాదుతో ఏఆర్ డెయిరీపై పోలీసులు కేసు నమోదు చేసారు.ఈ నేసథ్యంలో ఆ సంస్థ ఎండీ రాజశేఖరన్ హైకోరుట్లో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలుచేసారు. వివరణ తీసుకోకుండా కేసు పెట్టడం సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమని పిటిషన్‌లో పేర్కొన్నారు. అరెస్ట్ సహా ఎలాంటి తొందపాటు చర్యలు తీసుకోవద్దని కోరారు.

బెయిల్ మంజూరులో ఎలాంటి షరతులు విధించినా కట్టుబడి ఉంటానని, కేసు దర్యాప్తునకు సహకరిస్తానని పిటిషన్‌లో తెలిపారు.ఈ పిటిషన్ విచారణ మంగళవారం జరిగే అవకాశం ఉంది.

## దసరాకు 6వేల ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 30 ప్రభాతవార్త:** ప్రస్తుత పండుగల సీజన్‌లో ప్రజల సౌక ర్యార్థం రైల్వేశాఖ దేశ వ్యాప్తంగా ఆరు వేల పండుగ ప్రత్యేక రైలు సర్వీసులను నడుపు తున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి ఇందులో భాగంగా తెలుగు రాష్ట్రాల నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకై దక్షిణమధ్య రైల్వే 650 విశాఖపట్నం డివిజన్ నుంచి మరో 14వెరసి మొత్తం 664 పండుగ ప్రత్యేక రైళ్లను నడుపుతున్నాయి.

## 'పద్మభూషణ్' మిథున్‌కు 'ఫాల్కే'

>> నిర్మాతగా సేవలందించారు. డిస్కో డాన్సర్ చిత్రం ద్వారా విశేష ప్రేక్షకాదరణ పొందారు. ఇప్పటికే పలు అవార్డులను కూడా సొంతం చేసుకున్నారు. ఇక సినీ రంగంలో ఆయన సేవలను గుర్తించిన కేంద్రం ఈ ఏడాది జనవరిలో ఆయనకు పద్మభూషణ్ అవార్డును కూడా అందచేసింది. ఇప్పుడు దాదా సాహెబ్‌తో సత్కరించనుంది. సోదరుడి మరణంతో తన ఆలోచనలు మార్చుకుని డిస్కో డాన్సర్‌గా అవతారమెత్తిన ఆయన బాలీవుడ్‌లో బెంగాల్ టైగర్ అనే కీర్తి గడించాడు. ఏడుపదుల వయసులో నటుడిగా అలరిస్తున్నారు. సినీరంగానికి ఆయన అందించిన సేవలను గుర్తించిన కేంద్రం తాజాగా ప్రతిష్టాత్మక దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు ప్రకటించింది. బసంతకుమార్ చక్రవర్తి, శాంతి రాణి దంపతులకు 1950 జూన్ 16న మిథున్ చక్రవర్తి జన్మించారు. ఆయన అసలుపేరు గౌరంగా చక్రవర్తి. బిఎస్సీ కెమిస్ట్రీలో డిగ్రీ పూర్తి చేశారు. సమాజంలో పెత్తందారి వ్యవస్థతో ప్రజలు పడుతున్న ఇబ్బందులు చూసి ఆయన రగిలిపోయారు. స్వేచ్ఛ అందించేందుకు ఉద్యమబాట పట్టారు. ఉద్యమకారుడిగా ఒక వెలుగువెలిగారు. అదే సమయంలో సోదరుడు మరణించడంతో ఆయన మనసు చలించిపోయింది. ఏం చేయాలో పాలుపోక ఉద్యమ బాట వీడి, ముంబయి వెళ్లి కొత్త జీవితాన్ని ఆరంభించారు. ఉద్యోగం కోసం ప్రయత్నాలు చేసి, చివరకు ఒక క్లబ్‌లో డ్యాన్సర్‌గా చేరారు. అక్కడిని వచ్చే సినీ ప్రముఖులు ఆయన డ్యాన్స్ చూసి మెచ్చుకున్నారు. అలాంటి సమయంలో 1976లో బెంగాలీ దర్శకుడు మృణాల్‌సేన్ మృగయాలో నటుడిగా తొలి అవకాశం ఇచ్చారు. ఈ క్రమంలోనే యాక్టింగ్‌లో శిక్షణ తీసుకున్నారు. మృగయాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన మిథున్ తొలి ప్రయత్నంలోనే ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డు అందుకున్నాడు. ముంబయి రోజులను గుర్తు చేసుకుంటూ ఆయన గతంలో ఓ ఇంటర్వ్యూలో 'ఫుట్‌పాత్ నుంచి ఈ స్థాయికి వచ్చా. ముంబయి వచ్చినప్పుడు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నా. పబ్లిక్ పార్కులు, హాస్టల్స్ ఆవరణల్లో పడుకునేవాడిని. కష్టాలు తట్టుకోలేక చనిపోవాలనిపించింది. కాకపోతే ధైర్యంగా నిలబడ్డా. అన్నింటినీ ఎదుర్కొన్నా అని మిథున్ తెలిపారు. 1982లో విడుదలైన షౌకిన్, అశాంతి వంటి చిత్రాలు ఆయనకు స్టార్ స్టేటస్ అందించాయి. అదే ఏడాదిలో విడుదలైన డిస్కో డ్యాన్సర్ ఆయనకు ప్రపంచదేశాల్లో గుర్తింపు తెచ్చిపెట్టింది. ఐయామ్ ఎ డిస్కో డాన్సర్ అంటూ ఆయన స్టెప్పులకు సినీ ప్రియులు ఉర్రూతలూగారు. ఆ తర్వాత ఆయన వెనక్కి తిరిగిచూసుకోలేదు. హీరోగా వరుస సినిమాల్లో యాక్ట్ చేశారు. హీరో అనే మాటకు ఆయన అర్థం మార్చేశారు. బలిష్టమైన శరీరం, బ్రేక్ డ్యాన్సులు ఆశ్చర్యపరిచే ఫైట్లతో ప్రేక్షకులతో ఔరా అనిపించుకున్నారు. అప్పట్లోనే ఆయనకు సిక్స్‌ప్యాక్‌బాడీ ఉండేది. 1989లో ఒకే ఏడాదిలోఅత్యధిక సినిమాలు విడుదలైన హీరోగా లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సొంతం చేసుకున్నారు. బాలీవుడ్‌లో బెంగాల్ టైగర్ అని కీర్తి పొందారు. తర్వాత ఆయన హీరోగానే కాకుండా విలన్, సహాయ నటుడు పాత్రలు పోషించారు. అగ్నిపథ్‌లో సహాయ నటుడిగా నటించిన ఆయనకు ఫిలింఫేర్ అవార్డు దక్కింది. హిందీలోనే కాక, బెంగాలీ, ఒరియా, భోజ్‌పురి చిత్రాల్లో నటించిన మిథున్ మూడుజాతీయ అవార్డులు, నాలుగు ఫిలింఫేర్ అవార్డులు అందుకున్నారు. దాదాపు 370 చిత్రాల్లో నటించిన ఆయన రోజులు నాలుగు షిఫ్టుల్లో పనిచేసిన సందర్భాలు ఉన్నాయన్నారు. ఫ్యాన్స్ నా నుంచి డాన్సులు ఫైట్స్ కోరుకునేవారు. నన్ను ఈ స్థాయిలో నిలబెట్టిన అభిమానులకు నా ధన్యవాదాలు అని చెప్పారు. అవకాశాలు రావడం పూర్తిగా ఆగిపోకముందే ఆయనే సినిమాలకు దూరంగా వెళ్లారు.

ఊటిలో ప్రకృతి ఒడిలో ప్రశాంత జీవనం గడిపుతూనే మోనార్క్ గ్రూప్ పేరుతో హోటల్ బిజినెస్‌లోకి అడుగుపెట్టారు. నటుడు, వ్యాపారవేత్త, నిర్మాతగా బిజీగా ఉన్నప్పటికీ ప్రజల కోసం పాటుపడాలని మిథున్ భావించారు. రాజకీయాలు అందుకు ఉపయోగపడతాయని నమ్మారు. తృణమూల్ కాంగ్రెస్‌లో చేరిన ఆయన 2014లో రాజ్యసభ సభ్యుడిగా పనిచేశారు. 2016లో ఆ పదవికి రాజీనామా చేసి, 2021లో బిజెపిలో చేరారు.

## వారం - వర్జ్యం

తేది : 01-10-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
చతుర్దశి, రా.9.40
పుబ్బ ఉ.9.15
వర్జ్యం సా.5.23-7.12
దు.ఉ.8.30-9.18
2) రా.10.53-11.41
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** ఆకస్మిక ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు. విందు, వినోదాలు, శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**వృషభం :** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. సంతానం నూతన విద్యావకాశాలు పొందుతారు.

**మిథునం:** ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు. కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.ధన,వస్తు లాభాలు.

**కర్కాటకం:** భాగస్వామ్య వ్యాపారాలలో లాభాలు పొందుతారు. పట్టుదలతో ముందుకుసాగుతారు. వాహనసౌఖ్యం.

**సింహం :** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. నూతన మిత్రులు పరిచయమై సహాయ సహకారాలు అందిస్తారు.

**కన్య :** ఆరోగ్యం, వాహనాల విషయాలలో నిర్లక్ష్యం తగదు. రాజకీయ, పారిశ్రామిక కళారంగాలలోని వారికి కొంత అనుకూలం.

**తుల :** షేర్ల, భూముల క్రయ విక్రయాలలో ప్రోత్సాహకరంగా వుంటుంది. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.

**వృశ్చికం:** శ్రమ తప్ప ఫలితం అంతగా ఉండదు. కొత్త కార్యక్రమాలు చేపట్టినా ముందుకు సాగవు. స్వల్పధనలాభం.

**ధనుస్సు:** గృహనిర్మాణ ఆలోచనలలో తొందరపాటు వద్దు. ఆర్థికపరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది.

**మకరం:**కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకొంటారు. ఇంటర్వ్యూలు, పోటీపరీక్షలకు హాజరుతారు.

**కుంభం :** పెట్టుబడులలో తొందరపాటు వద్దు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**మీనం :** గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. నూతన ప్రయత్నాలు అనుకూలిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

THE GOVERNMENT OF BODOLAND
Results of 30/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:14
1st Prize Rs.100000/- 090012
2nd Prize Rs.7000/- 52382
3rd Prize Rs.3500/-
06533 11831 13105 17683 17741
23475 37480 38278 55635 71314
4th Prize Rs.200/-
1647 1779 1850 3078 3436
5568 6389 8325 8919 9514
5th Prize Rs.100/-
3307 3596 3819 4080 4343
5009 6573 7042 8258 9484
6th Prize Rs.50/-
0072 2398 4065 5376 7078 8818
0163 2713 4133 5430 7156 8828
0576 2728 4199 5445 7219 8947
1020 2899 4342 5466 7373 9080
1135 2996 4407 5553 7610 9182
1182 3050 4450 5690 7693 9263
1251 3116 4480 5786 7767 9386
1264 3125 4591 6160 7829 9391
1274 3207 4620 6377 7886 9396
1325 3342 4659 6414 7954 9423
1513 3456 4769 6550 8001 9512
1518 3506 4979 6599 8027 9578
1555 3692 5012 6637 8199 9620
1851 3715 5072 6735 8481 9857
1911 3761 5095 6769 8512 9890
2141 3797 5176 6869 8608
2187 4017 5374 7060 8732

SINGAM SERIES Dr No:14
1st Prize Rs.100000/- 050851
2nd Prize Rs.7000/- 29618
3rd Prize Rs.3500/-
20498 26591 34717 46214 53177
72196 72393 73934 76570 79698
4th Prize Rs.200/-
1242 1354 1543 4136 4647
5153 5268 6996 8880 9488
5th Prize Rs.100/-
2780 3303 3818 5182 5393
6286 6477 6665 8672 9422
6th Prize Rs.50/-
0037 1650 4160 6021 7468 9120
0069 1731 4503 6024 7531 9125
0472 1809 4728 6062 7550 9130
0493 1900 5025 6146 7581 9151
0571 1921 5082 6378 7697 9175
0719 2186 5254 6653 7735 9283
1033 2319 5298 6672 7849 9417
1048 2438 5332 6845 7901 9424
1076 2466 5340 6855 7916 9485
1255 2689 5364 6858 7961 9521
1394 3248 5444 7010 8213 9574
1464 3382 5521 7049 8329 9778
1477 3456 5604 7060 8391 9837
1495 3742 5619 7084 8610 9881
1507 3836 5841 7107 8844 9997
1515 3979 5925 7252 8906
1588 4128 5945 7253 9106

KUIL SERIES Dr No:14
1st Prize Rs.100000/- 553138
2nd Prize Rs.7000/- 41128
3rd Prize Rs.3500/-
40815 45977 52260 57020 58149
59210 69410 74840 79666 88663
4th Prize Rs.200/-
1436 2394 2647 3017 4307
8163 9033 9142 9156 9999
5th Prize Rs.100/-
1771 2748 3424 4657 6239
6984 7382 9037 9247 9931
6th Prize Rs.50/-
0048 1673 3085 4734 5965 7891
0244 1679 3155 4941 6074 7910
0255 1713 3381 4979 6149 7937
0274 1817 3440 4997 6178 7964
0361 1922 3552 5071 6206 7974
0394 1933 3569 5125 6308 8010
0408 1966 3608 5208 6414 8087
0541 2144 3648 5317 6610 8098
0599 2208 3860 5488 6688 8310
0939 2250 4117 5524 6695 8401
0944 2255 4293 5553 7283 8671
1098 2361 4298 5641 7506 8799
1432 2533 4374 5654 7612 9112
1575 2841 4462 5809 7655 9700
1581 2877 4564 5841 7671 9827
1589 2948 4624 5855 7836
1627 3006 4645 5857 7882

ROSA SERIES Dr No:14
1st Prize Rs.100000/- 923797
2nd Prize Rs.7000/- 76380
3rd Prize Rs.3500/-
04049 08967 22410 35935 50697
55239 56904 64754 67205 96536
4th Prize Rs.200/-
0396 1626 1860 2243 2663
4705 4826 6710 8991 9285
5th Prize Rs.100/-
1050 1707 2688 3770 4198
4810 6756 8971 9081 9766
6th Prize Rs.50/-
0025 1357 3063 5034 6954 8445
0270 1496 3202 5093 7000 8531
0282 1662 3208 5241 7129 8602
0341 1710 3281 5248 7239 8684
0440 1722 3329 5295 7291 8743
0483 1731 3410 5445 7335 8784
0496 1772 3419 5456 7380 8925
0695 1998 3527 5599 7462 9113
0847 2071 3805 5877 7509 9343
0877 2315 3988 5965 7585 9387
1011 2469 4275 6025 7835 9503
1082 2480 4297 6192 7869 9531
1174 2623 4359 6388 7899 9533
1247 2870 4429 6490 7999 9904
1257 2895 4575 6525 8010 9942
1321 2961 4681 6537 8149
1340 2998 4936 6760 8381

KUMARAN SERIES Dr No:14
1st Prize Rs.100000/- 378512
2nd Prize Rs.7000/- 04256
3rd Prize Rs.3500/-
06281 07620 12209 45105 55741
65812 70915 73300 74222 89821
4th Prize Rs.200/-
0019 0102 1543 2943 3130
5078 5153 5552 8802 9796
5th Prize Rs.100/-
0788 1162 2022 3274 3409
4372 7546 7583 9207 9368
6th Prize Rs.50/-
0046 1420 2845 4195 6006 8089
0117 1422 3118 4246 6131 8235
0236 1424 3203 4379 6274 8347
0406 1438 3239 4492 6368 8401
0415 1533 3414 4544 6388 8459
0479 1610 3450 4796 6766 8471
0537 1636 3479 5042 6778 8550
0663 1954 3667 5268 6890 8771
0785 1972 3728 5305 6963 8871
0828 2016 3770 5309 7045 8914
0862 2137 3828 5587 7209 8994
1000 2321 3882 5648 7233 9197
1193 2439 3937 5700 7513 9277
1210 2504 3944 5759 7644 9733
1271 2551 3998 5818 7675 9938
1322 2564 4020 5843 8027
1354 2732 4029 5957 8066

VISHNU SERIES Dr No:14
1st Prize Rs.100000/- 748505
2nd Prize Rs.7000/- 19696
3rd Prize Rs.3500/-
22282 23041 30724 32078 73385
80110 86886 88391 90445 95245
4th Prize Rs.200/-
0397 1389 2799 3955 4046
4571 4969 7247 7525 9080
5th Prize Rs.100/-
2354 2903 3845 4379 4778
5316 5462 5630 6176 9470
6th Prize Rs.50/-
0074 1606 3200 5359 6987 7999
0185 1698 3214 5360 7006 8158
0340 2054 3319 5379 7043 8285
0352 2194 3378 5610 7292 8407
0479 2232 3571 5641 7293 8456
0639 2255 3740 5705 7370 8527
0668 2334 4259 5730 7557 8629
0722 2337 4488 5817 7586 8704
0729 2371 4495 5973 7675 8937
0842 2479 4551 6297 7678 9228
0949 2516 4741 6364 7700 9241
0994 2692 4756 6413 7798 9271
1336 2699 4894 6661 7802 9555
1379 2741 4967 6671 7822 9591
1472 2800 5102 6754 7888 9760
1507 2957 5176 6832 7956
1573 3040 5226 6841 7981

THE GOVERNMENT OF BODOLAND
Results of 30/09/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:14
1st Prize Rs.100000/- 511669
2nd Prize Rs.7000/- 46888
3rd Prize Rs.3500/-
18159 23971 31690 36060 42811
44366 52393 81441 94752 99847
4th Prize Rs.200/-
0017 2144 2474 2844 4163
5398 8140 8425 8621 8965
5th Prize Rs.100/-
1151 2425 2512 3034 5932
6414 6930 8629 9050 9428
6th Prize Rs.50/-
0003 2445 3903 5947 7374 8785
0072 2476 4141 6053 7468 9025
0167 2502 4199 6081 7668 9084
0221 2610 4231 6148 7805 9178
0357 2708 4312 6174 7945 9219
0467 2839 4837 6294 7950 9265
0482 2851 4859 6362 8072 9296
0633 2864 4984 6396 8135 9731
0786 2902 5187 6409 8196 9734
1158 2930 5214 6546 8235 9846
1274 2937 5361 6612 8289 9867
1345 2971 5559 6668 8334 9890
1696 3060 5613 6851 8380 9902
2142 3145 5787 6943 8442 9950
2153 3172 5845 7001 8488 9968
2307 3573 5873 7210 8557
2318 3873 5916 7266 8708

THANGAM SERIES Dr No:14
1st Prize Rs.100000/- 897516
2nd Prize Rs.7000/- 36999
3rd Prize Rs.3500/-
21928 24759 26326 37316 38920
53040 54265 55916 58120 91378
4th Prize Rs.200/-
1740 2172 2313 2861 3401
3662 5689 7968 8126 9993
5th Prize Rs.100/-
1065 2442 5803 5972 6278
6396 6519 7805 9395 9432
6th Prize Rs.50/-
0218 1631 3106 4889 7051 8862
0226 1978 3110 4946 7078 8925
0269 2000 3172 5068 7117 8990
0324 2106 3239 5085 7130 9021
0337 2239 3304 5138 7146 9066
0342 2247 3484 5483 7159 9268
0378 2262 3715 5617 7238 9369
0525 2270 3768 5697 7613 9371
0606 2324 3796 5946 7789 9424
0897 2484 3929 6085 7916 9433
0908 2512 3943 6202 7943 9541
1159 2701 4282 6363 8215 9788
1311 2749 4557 6402 8234 9828
1390 2823 4684 6563 8269 9848
1434 2847 4780 6767 8387 9980
1439 2895 4836 7001 8580
1565 3034 4871 7047 8644

ABBLE SERIES Dr No:14
1st Prize Rs.100000/- 739130
2nd Prize Rs.7000/- 03729
3rd Prize Rs.3500/-
06349 15647 24417 25494 39617
49496 52240 61149 75505 91591
4th Prize Rs.200/-
1479 2096 3208 4134 6579
8576 9150 9247 9327 9778
5th Prize Rs.100/-
0483 0868 1908 3017 3600
3712 4965 5126 8946 9139
6th Prize Rs.50/-
0103 1896 3583 4287 5731 7842
0124 1948 3630 4307 6076 7891
0209 1956 3641 4360 6248 7905
0224 1960 3646 4429 6257 8368
0242 2004 3689 4563 6289 8389
0288 2102 3735 4654 6495 8725
0651 2158 3741 4783 6609 8789
0703 2202 3795 4883 6669 9149
0877 2416 3865 4993 6677 9184
0899 2649 3971 5005 6803 9531
1166 2792 3974 5076 6806 9678
1375 2866 3990 5159 6855 9732
1398 2912 4100 5220 6958 9773
1491 3077 4146 5299 7109 9889
1554 3119 4150 5330 7418 9915
1604 3306 4152 5513 7422
1765 3473 4270 5593 7551

NALLANERAM SERIES Dr No:14
1st Prize Rs.100000/- 462157
2nd Prize Rs.7000/- 35646
3rd Prize Rs.3500/-
02482 21001 23523 31477 32091
44200 46231 51707 76619 78179
4th Prize Rs.200/-
2113 2251 2346 3288 4133
4388 5271 7197 9207 9843
5th Prize Rs.100/-
0663 1685 4845 5574 5755
6730 7884 8974 9024 9954
6th Prize Rs.50/-
0052 1654 3424 5822 6637 8112
0063 1686 3461 5846 6718 8202
0393 1802 3568 5882 6762 8301
0401 1973 3579 5933 6765 8673
0410 1990 3661 5944 6790 8844
0461 2174 3715 5975 6828 8943
0727 2231 3875 6001 6855 9026
0737 2313 3984 6005 7020 9029
0915 2332 4109 6009 7178 9070
0935 2420 4151 6054 7348 9177
1041 2435 4160 6059 7360 9462
1068 2461 4307 6137 7430 9525
1109 2499 4698 6176 7684 9723
1218 2544 5132 6369 7697 9933
1233 2632 5380 6581 7945 9984
1289 2929 5630 6593 8000
1474 3198 5769 6607 8090

SWARNALAXMI SERIES Dr No:14
1st Prize Rs.100000/- 262842
2nd Prize Rs.7000/- 84741
3rd Prize Rs.3500/-
16136 27486 38106 38809 49946
51615 62294 73863 84191 95757
4th Prize Rs.200/-
0170 0782 0853 1466 2861
4408 5462 6606 7663 8607
5th Prize Rs.100/-
1504 2726 2848 3234 3576
5918 6182 6451 8876 8879
6th Prize Rs.50/-
0018 2130 3704 4688 6691 8706
0050 2245 3717 4709 6874 8730
0245 2334 3771 4873 7087 8830
0331 2505 3822 4897 7135 8864
0521 2599 3855 4959 7309 8870
0600 2898 3876 5142 7340 8969
0644 2906 3885 5205 7404 9104
0847 2969 3969 5425 7472 9109
1170 3004 4014 5490 7581 9197
1209 3035 4048 5522 7768 9245
1344 3232 4188 5614 7834 9488
1519 3364 4287 6112 7882 9574
1588 3428 4345 6346 8013 9662
1774 3483 4353 6421 8205 9788
1852 3488 4365 6432 8358 9924
1961 3489 4381 6653 8401
2107 3661 4413 6688 8463

LION SERIES Dr No:14
1st Prize Rs.100000/- 859668
2nd Prize Rs.7000/- 15286
3rd Prize Rs.3500/-
15679 26155 26535 37545 48652
61475 72643 83194 83787 94612
4th Prize Rs.200/-
0318 3053 4143 4165 5291
6901 7058 7388 7714 8658
5th Prize Rs.100/-
4898 5545 6009 6560 6729
6906 7154 7642 9839 9938
6th Prize Rs.50/-
0309 2505 3769 5111 6876 8283
0356 2602 3992 5122 6937 8423
0371 2702 4108 5434 6981 8506
0374 2744 4134 5677 7011 8829
0573 2745 4182 5793 7152 8833
0585 2872 4274 5829 7173 8900
0811 2947 4401 6133 7349 8931
0973 2960 4472 6243 7423 9120
0992 2962 4478 6255 7453 9437
1046 3164 4572 6333 7495 9544
1053 3209 4816 6357 7751 9643
1166 3352 4894 6433 7787 9758
1497 3383 4912 6465 8101 9761
1573 3507 4950 6578 8174 9944
1618 3598 5024 6619 8224 9950
1722 3616 5057 6714 8234
1747 3690 5099 6806 8260

01-10Pg3exHMNWJQERP.qxd:01-10Pg3exHMNWJQERP.qxd 01/01/01 9:05 AM Page 1



# ప్రపంచ సవాళ్లకు తత్వ చింతన దోహదం

## - మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు - ప్రముఖ తత్వవేత్త ఆచార్య కొత్త సచ్చిదానందమూర్తి శత జయంతి వేడుకల్లో ప్రసంగం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,సెప్టెంబర్ 30,ప్రభాతవార్త:** నేటి ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక సవాళ్ళను భారతీయ తత్వ చింతనే



పరిష్కరమని భారత పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు చెప్పారు. ప్రముఖ భారతీయ తత్వవేత్త ఆచార్య కొత్త సచ్చిదానంద మూర్తి శతజయంతి సందర్భంగా సోమవారం నాగార్జున విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ సచ్చిదానందమూర్తి సెంటర్ ఫర్ స్టడీస్ ఇన్ ఆఫ్రో-ఏషియన్ ఫిలాసఫీ నిర్వహించిన ప్రత్యేక సదస్సుకు వెంకయ్య నాయుడు ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. కొత్త సచ్చిదానంమూర్తి విగ్రహాన్ని ఆవిష్కరించి పుష్పాంజలి ఘటించారు. ఇప్పటివరకు ముద్రితం కాని ఆచార్య సచ్చిదానందమూర్తి రచనలను "ఆన్ ఎడ్యుకేషన్ అండ్ ది ఫిలాసఫీ ఆఫ్ ఎడ్యుకేషన్" పేరుతో ప్రొఫెసర్ అశోక్ వోహ్రా,కె.రమేష్ సంపాదకత్వంలో తీసుకొచ్చిన పుస్తకాన్ని,ఆయన స్మృతి చిహ్నంగా తీసుకొచ్చిన పోస్టల్ కవర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ ఆధునిక విద్యా బ్యాసంలో తత్వశాస్త్రం ఒక ప్రత్యేక విభాగంగా రూపుదిద్దుకోవడం మనిషి వికాసానికి,సమాజ వికాసానికి ఎంతో మేలుచేసే విషయం.అయితే ఒక ప్రత్యేక విభాగానికే పరిమితం కాకుండా బాల్యదశ నుంచే పాఠ్యప్రణాళికలో మన తత్వవిజ్ఞానాన్ని క్రమ బద్దమైన భాగంగా చేయడంవల్ల దీర్ఘ కాలికంగా మన దేశానికి ఎంతో ప్రయోజనకరం, అని సూచించారు. విద్యార్థి దశలోనే సరైన, సానుకూల బీజాలు నాట గలిగనప్పుడే మంచి పౌరులు, తద్వారా మంచి సమాజం ఏర్పడుతుందని చెప్పారు. 20వ శతాబ్ధంలోజిడ్డు కృష్ణమూర్తి,డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ తర్వాత భారతీయ తత్వశాస్త్రాన్ని విశ్వవ్యాప్తంచేసిన గొప్ప జ్ఞాని కొత్త సచ్చిదానందమూర్తి అన్నారు."జ్ఞానసముపార్జనలో దాన్ని పదిమందితో పంచుకోవడంలో వారు చూపిన తపన నేటి తరానికి స్ఫూర్తి దాయకం" అని వెంకయ్యనాయుడు అన్నారు. ఒకసాధారణ రైతు కుటుంబంలో పుట్టిన సచ్చిదానంద మూర్తి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన స్థాయికి ఎదగడం వెనుక ఆయన స్వయంకృషి ఉందన్నారు. సచ్చిదానంద భారతీయ తత్వాన్ని అణువణువునా జీర్ణించుకొని ఆచరించి చూపిన ఆధునిక ఋషి అన్నారు."భారతీయ తత్వ దర్శనం లోనే కాకుండా ఇతర దేశాల్లోని తత్వ చింతనలను కూడా పూర్తిగా ఆకళింపు చేసుకున్న గొప్ప జ్ఞాననిధి" అని చెప్పారు.ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో సచ్చిదానందమూర్తి పేరిట ప్రొఫెసర్ సచ్చిదానంద మూర్తి సెంటర్ ఫర్ స్టడీస్ ఇన్ ఆఫ్రో -ఏషియన్ ఫిలాసఫీ పేరుతో తత్వ శాస్త్ర కేంద్రాన్ని ఏర్పాటుచేయడం సంతోషకరమన్నారు.నేటితరం విద్యార్థులు కొత్త సచ్చిదానంద మూర్తిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ కులమతాలతో పాటు యుద్దాలు లేని సమాజాలు,దేశాలు, ఉన్నప్పుడు మానవాళి సుఖశాంతులతో ఉంటుందన్నారు. ప్రొఫెసర్ సచ్చిదానంద మూర్తి గుంటూరులో ఆంధ్ర యూనివర్సిటీ అనుబంధంగా పిజీ కేంద్రం ఏర్పాటుకు ముఖ్య భూమిక పోషించారని పేర్కొన్నారు.తన తండ్రి మండలి వెంకటకృష్ణరావు రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడు సచ్చిదానంద మూర్తి వెంకటేశ్వర విశ్వవిద్యాలయానికి విసిగా నియమించారని చెప్పారు. కీలకోపన్యాసం చేసిన ప్రొఫెసర్ అశోక్ వోహ్రా మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో పూర్తిస్థాయి ఫిలాసఫీ విభాగాన్ని ఏర్పాటుచేసి విద్యార్థులకు బోధన,పరిశోధన అందుబాటులోనికి తేవాలన్నారు.ఫిలాసఫీ అవసరాన్ని గుర్తించబట్టే నేడు ప్రతిష్టాత్మక విద్యాసంస్థలైన ఐఐటీలు సైతం ఫిలాసఫీ విభాగాలను ఏర్పాటుచేసి అక్కడి విద్యార్థులకు బోధిస్తున్నారని వివరించారు.కొత్త సచ్చిదానంద మూర్తి రచనలు వివిధ భాషల్లోకి అనువదించాలని సూచించారు.సమకాలిన అంశాలకు అనుగుణంగా సచ్చిదానంద మూర్తి తత్వశాస్త్రం దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ సదస్సులో ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస రావు,రెక్టార్ ప్రొఫెసర్ కె.రత్న షీలా మణి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.సింహాచలం మాట్లాడారు. ఈ సదస్సులో అధికారులు, విద్యావేత్తలు, మేధావులు, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సిఎం చంద్రబాబుకు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న మంత్రి ఆనంరామనారాయణరెడ్డి

## దేవీనవరాత్రి ఉత్సవాలకు సిఎంచంద్రబాబుకు ఆహ్వానం

**విజయవాడ,సెప్టెంబరు30,ప్రభాతవార్తప్రతినిధి:**3 నేడు విజయవాడలో నారా వారికి అమ్మవారి ఆశీర్వాదాలు అందించిన వేద పండితులు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ లను విజయవాడ కనకదుర్గమ్మ శ్రీశైలం భ్రమరాంబికా దేవి దసరా నవరాత్రి మహోత్సవాలకు ఆహ్వానించిన మంత్రి ఆనం. అమరావతి సచివాలయంలో రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీరామ్ సత్యనారాయణ శ్రీశైలం మరియు విజయవాడ దేవస్థాన ఇఒలు, మరియు వేద పండితులతో కలిసి దసరా ఉత్సవాలకు గౌరవప్రదంగా ఆహ్వానించిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి. వేద ఆశీర్వచనాలతో ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు మంత్రివర్యులు నారా లోకేష్ లను వేదపండితులు ఆశీర్వదించగా ఘనంగా సత్కరించి శరన్నవరాత్రి ఉత్సవాలకు విచ్చేయాలనిక ఆహ్వాన పత్రికలు మంత్రి ఆనం అందజేసారు.

# తిరుమల సమాచారం

## తిరుమలేశుని బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

### - అక్టోబర్ 3న అంకురార్పణ - 4న ధ్వజారోహణం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** వైకుంఠం నుంచి శ్రీనివాసుడు వేంకటాద్రిపై వెలసిన తొలిరోజుల్లోనే బ్రహ్మదేవుడు లోకకల్యాణం కోసం జరిపించిన ఉత్సవాలకు బ్రహ్మోత్సవాలు అని పేరు వచ్చాయి. ఏడుకొండలదేవుడికి తొమ్మిదిరోజులు భక్తిశ్రద్ధలతో, వైఖానస ఆగమోక్తంగా నిర్వహించే ఈ బ్రహ్మోత్సవాలకు తొలిఘట్టంగా అక్టోబర్ 3వతేదీ గురువారం రాత్రి అంకురార్పణతో శ్రీకారం చుట్టనున్నారు. అక్టోబర్ 4వతేదీ శుక్రవారం సాయంత్రం ధ్వజారోహణంతో ఉత్సవాలు మొదలవుతాయి. తొలిరోజురాత్రి తొలివాహనంగా పెద్దశేషవాహన సేవతో మొదలై చివరగా అక్టోబర్ 12వతేదీ ఉదయం చక్రస్నానంతో ఉత్సవాలు



ముగుస్తాయి.ఆలయ మాఢవీధుల్లో వాహనసేవలు నిర్వహిస్తుండటంతో దసరా సెలవులు ప్రారంభంతో భారీగా భక్తులు తిరుమలకు చేరుకోనున్నారు. భక్తుల రద్దీకి తగ్గట్లు టిటిడి అధికారులు ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, సివిఎస్ఒ శ్రీధర్ ఆలయ అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు, సౌకర్యాలు కల్పించారు. ఆలయ మాఢవీధుల్లో ఉండే భక్తులకు గ్యాలరీలు, తాగునీరు, అన్నప్రసాదాలు, మజ్జిగ,వైద్యసేవలు అన్నీ అందుబాటులో ఉంచేలా ఏర్పాట్లుచేశారు. గురువారం సాయంత్రం శ్రీవారి సేనాధిపతి శ్రీవిశ్వక్సేనులు ఆలయానికి నైరుతుమూలలో వున్న వసంతమండపానికి ఛత్రఛామర మంగళవాయిద్యాలతో వెళతారు. అక్కడ పుణ్యాహవచనం, భూమిపూజ తదితరాలు నిర్వహించి పుట్టమనున్న సేకరించి మృత్సంగ్రహణంచేస్తారు. ప్రదక్షిణగా ఆలయంలోనికి చేరుకుంటారు. నవధాన్యాలతో అంకురార్పణం జరుగుతుంది. వైఖానస ఆగమశాస్త్రంగా గరుడకేతన ప్రతిష్ట, కంకణధారణ, శ్రీదేవిభూదేవి సమేత శ్రీమలయప్పస్వామి సమక్షంలో ఆలయ అర్చకులు, జీయ్యంగార్లు,వేదపండితులు వేదమంత్రోచ్ఛరణల మధ్య మంగళవాయిద్యాలు మోగుతుండగా బంగారు ధ్వజస్తంభంపై గరుడధ్వజాన్ని ఎగురవేస్తారు. బ్రహ్మోత్సవాల్లో మొదటిరోజు శుక్రవారంరాత్రి తొలివాహనంగా ఏడుతలల శేషునిపై ఉభయనాంచారులతో కలసి విహరిస్తారు.స్వామిని నిత్యం కొలిచి సేవించే వారిలో శేషుడు ఒకడు. స్వామికి క్షీరసాగరంలో ,పరమపదంలో శయనమందిరంగా ,పడకగా, ఆసనంగా ,పాదుకలుగా, వస్త్రంగా ,గొడుగుగా ఆయా అవసరాలకు తగినట్లు రూపాంతరం చెంది కైంకర్యం చేసే మూర్తి. విశేష జ్ఞాన బలముకలిగినవాడు. ఈ శేషవాహనం దాస్యభక్తికి నిదర్శనం.

## బడి ఈడు పిల్లలు చదువుకోవాలి

### - శ్రీవారి సేవలో బాలల హక్కుల కమిషన్

**తిరుమల,సెప్టెంబర్ 30ప్రభాతవార్తప్రతినిధి:** బాలలు బడి ఈడు పిల్లలు చదువుకోవాలని, ఎక్కడైనా బాలకార్మికులు ఉంటే వారిని పాఠశాలల్లో చేర్చాలని బాలల హక్కుల కమిషన్ ఛైర్‌పర్సన్ కేసలి అప్పారావు తెలిపారు. కమిషన్ సభ్యులు త్రిపర్ణ ఆదిలక్ష్మి, బి.పద్మావతితో కలసి సోమవారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు.

ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి వెళ్ళి స్వామివారిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## మొదటిఘాట్‌లో బోల్తాపడిన వాహనం

### - తమిళనాడు భక్తులకు తీవ్రగాయాలు

**తిరుమల, సెప్టెంబర్ 30ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవారి దర్శనం ముగించుకుని తిరుగుప్రయాణమైన తమిళనాడువాసుల వాహనం సోమవారం మధ్యాహ్నం మొదటిఘాట్‌లో అదుపుతప్పింది. చిన్నపాటి రెయిలింగ్‌ను ఢీకొని బోల్తాపడింది. ఈ ప్రమాదంలో తమిళనాడు క్రిష్ణగిరికి చెందిన కల్యాణ్‌సుందరం, మంజుల,ప్రియ భక్తులు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న టిటిడి భద్రత సిబ్బంది వెంటనే క్షతగాత్రులను రుయాకు తరలించారు. డ్రైవర్ అజాగ్రత్త వల్లే ప్రమాదం జరిగిందని పోలీసులు ప్రాధమిక నిర్ధారణకు వచ్చారు.



## కీరవాణి ఓం నమో నారాయణాయ ఆడియో.. థాంక్స్ చెప్పిన పవన్

**విజయవాడ సెప్టెంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** ఓం నమో నారాయణాయ మంత్రాన్ని సాధారణ ప్రజలు సైతం సులువగా పఠించేందుకు వీలుగా ఆడియో రికార్డు రూపొందించిన ప్రముఖ సంగీత దర్శకుడు ఎం.ఎం.కీరవాణికి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ధన్యవాదాలు తెలిపారు. తిరుమల మహా ప్రసాదం లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగం భక్తి భావం కలిగిన ప్రతి ఒక్కరికీ తీవ్ర ఆవేదన కలిగించిందన్నారు. ఈ ఆవేదన నుంచే ప్రాయశ్చిత్త దీక్ష ప్రారంభించినట్లు తెలిపారు. దీక్షకు సంఘీభావంగా జనసేన నాయకులు, వీర మహిళలు, జన సైనికులతోపాటు ధార్మిక విశ్వాసాలు కలిగిన వారందరూ ఆలయాల్లో పూజలు, హోమాలు, భజనలు చేస్తున్నారని వివరించారు.దీక్షలు, పూజలు చేసే వారంతా ఓం నమో నారాయణాయ మంత్రం పఠిస్తున్నారని వారికి ఉపయోగపడేలా కీరవాణి ఆడియో రికార్డు చేశారని కితాబిచ్చారు. ఈ గీతమంతా భక్తి భావంతో సాగిందని ఇందులో భాగస్వాములైన సంగీత కళాకారులు, సాంకేతిక నిపుణులకు పవన్ ధన్యవాదాలు తెలిపారు.

## రాష్ట్రంలో చలన చిత్రాభివృద్ధికి ముందుకొచ్చిన తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్

**విజయవాడ ,సెప్టెంబరు30, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో తెలుగు చలనచిత్రాభివృద్ధికి తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, తెలుగు నిర్మాతల మండలి ముందుకొచ్చిందని రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ " ఎక్స్" వేదికగాద తెలిపారు. తెలుగు సినీ పరిశ్రమ నుంచి ఒక బృందం త్వరలో అమరావతిని సందర్శించనుంది. చిత్ర పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి కావలసిన సహకారం, ప్రోత్సాహకాలు, అనుమతులు తదితర అంశాలపై ఆ బృందం చర్చించనుంది. ప్రకృతి రమణీయతకు, సుందరమైన ప్రదేశాలకు నెలవైన ఏపీలో తెలుగు చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, రాష్ట్రానికి రావాలని ఇటీవల తాము



కందుల దుర్గేష్

లేఖపై తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సానుకూలంగా స్పందించిందని పర్యాటక, సినిమాటోగ్రఫి మంత్రి కందుల దుర్గేశ్ వివరించారు.. ఏపీలో తెలుగు సినీ పరిశ్రమ అభివృద్ధికి సంసిద్ధతను వ్యక్తం చేస్తూ మంత్రికి సహకరిస్తామని చలనచిత్ర వాణిజ్యమండలి తెలిపిందన్నారు. తెలుగు చిత్ర పరిశ్రమ నుంచి ఎపెక్స్ కమిటీ అమరావతికి రానుందన్నారు. ఏపీలో పరిశ్రమ అభివృద్ధికి చర్చించి, ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళదాం. చిత్ర నిర్మాణాలకు ఏకగవాక్ష విధానంలో వివిధ అనుమతులు తదితర అంశాలపై చర్చిద్దాం అని తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ తమకు గతంలో లేఖ రాసిందన్నారు..ఏపీలో సినిమా రంగ అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటామన్నారు.ఏపీలో పూర్తిగా నిర్మాణం జరుపుకునే చిత్రాలకు సహకారం అందిస్తామన్నారు.

## మరోమారు ప్రభుత్వానికి లేఖ రాయాలని అప్సా నిర్ణయం

**విజయవాడ సెప్టెంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** సచివాలయ ఉద్యోగుల సంఘం గుర్తింపు రద్దు వ్యవహారంపై మరోమారు ప్రభుత్వానికి లేఖ రాయాలని అప్సా నిర్ణయించింది. అప్సా జనరల్ బాడీ సమావేశం తర్వాత రద్దు నిర్ణయాన్ని పునఃపరిశీలించాల్సిందిగా కోరాలని నిర్ణయించారు. సచివాలయ ఉద్యోగుల సంఘం గుర్తింపు రద్దుపై ఇటీవల సాధారణ పరిపాలన శాఖ షోకాజ్ నోటీసు జారీ చేసింది. సీఎస్ నుంచి సీఎం వద్దకు చేరిన సచివాలయ ఉద్యోగుల సంఘం గుర్తింపు రద్దు ఫైల్, అప్సా రద్దు అంశంపై రెండు మూడు రోజుల్లో ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. సచివాలయ ఉద్యోగుల సంఘం గుర్తింపు రద్దు కాకుండా చూసేందుకు అప్సా ప్రతినిధులు నానా అవస్థలు పడుతున్నారు.

దీనిపై ఇటీవలే సంఘం నేతలు ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం నిర్వహించారు. రద్దు నుంచి తప్పించుకోవాలంటే ప్రస్తుతం ఉన్న వాళ్లు రాజీనామా చేయాలని అంశంపై ఈసీ సమావేశంలో చర్చించారు.

## ఏడేళ్ల చిన్నారి అస్పియ కిడ్నాప్ -11బృందాలతో దర్యాప్తు ముమ్మరం

**పుంగనూరు, సెప్టెంబరు 30 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా పుంగనూరు పట్టణానికి చెందిన ఉబేదుల్లా కాంపౌండు నుంచి ఏడేళ్ళ అస్పియా అంజుం ఆదివారం రాత్రి ఏడుగంటల నుంచి అదృశ్యం కావడం ప్రజలలో తీవ్ర ఆందోళన రేకెత్తించింది. వివరాలిలా ఉన్నాయి. ఉబేదుల్లా కాంపౌండుకు చెందిన అమ్జాద్‌కుమార్తె అస్పియ ఆదివారం ఇంటికి దగ్గరలోనే ట్యూషన్‌కు వెళ్ళి



అస్పియాఅంజుం

ఇంటికి తిరిగివచ్చింది. అనంతరం ఇంటివద్ద చుట్టుపక్కల పిల్లలతో ఆడుకుంటుండగా కుటుంబీకులు గమనించారు. కొంతసేపటికి అస్పియ జాడ లేకపోవడంతో ఖంగారుగా కుటుంబీకులు వీధి మొత్తం వెదికారు. ప్రయోజనం లేకపోవడంతో తెలిసిన వారిండ్ల వద్దకు వెళ్ళి ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. ఆదివారం రాత్రి మొత్తం ఎక్కడ వెదికినా బాలిక కనుపించకపోవడంతో,బహుశా కిడ్నాప్ జరిగిఉంటుందని, ఆదివారం రాత్రి పదిగంటలకు కుటుంబీకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్బీసిఐ భాస్కర్ ఆధ్వర్యంలో మూడు బృందాలు తీవ్రంగా వెదికినా జాడలేకపోవడంతో సమాచారాన్ని ఎస్పీకు అందచేశారు. దీంతో గంటల వ్యవధిలో ఎస్పీ మణికంఠ చందోళ్ ఆదేశాలమేరకు క్లూస్‌టీం,డాగ్‌టీం రంగంలోనికి దిగాయి.బాలిక ఇంటివద్దనుంచి వెళ్ళి జాడలను పోలీసుజాగిలం పసిగట్టి పలు దారులలో పరుగులు తీసింది. సోమవారం మొత్తం ఏడు బృందాలు బాలిక ఆచూకి కోసం తీవ్రంగా గాలించారు. ఈసందర్భంగా పోలీసులు కుటుంబీకుల సెల్‌ఫోన్‌ల చాటింగ్‌తో పాటూ తండ్రి అమ్జాద్ ఫైనాన్స్ వ్యాపారానికి చెందిన వ్యక్తుల వివరాలు కూడా సేకరించారు.బాలికను ఎవరో కిడ్నాప్ చేసిఉంటారనే అనుమానాలు వెల్లడౌతున్నాయి.

## ప్రజా సమస్యలపై డిఆర్‌ఎంను కలిసిన సిపిఐ నేతలు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** రైలు ప్రయాణికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ప్రతినిధి బృందం డిఆర్‌ఎం విజయ్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. దీర్ఘకాలంగా రైల్వేకు సంబంధించిన అనేక సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని వాటిని పరిశీలించి పరిష్కరించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేవరగుడి జగదీష్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం సోమవారం డిఆర్‌ఎం విజయ్‌కుమార్‌ను కలిసి చర్చించింది. ధర్మవరం నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్ 17216 ధర్మవరంలో సాయంత్రం 5:30 గంటలకు బయల్దేరి మచిలీపట్నంకు మరుసటి రోజు ఉదయం 9:15 గంటలకు చేరుతుంది. గుంటూరు నుంచి విజయవాడ 32 కి.మీ మాత్రమే ఉండగా ఈ రైలు గుంటూరుకు ఉదయం 4:15 గంటల వచ్చి, విజయవాడకు 6:20 గంటలకు చేరుతుందని, ఈ మధ్య ప్రయాణం 2 గంటలు తీసుకుంటుందని వివరించారు. కొండాపురంకు రాత్రి 7:44 గంటలకు వచ్చి 8:55 గంటలకు ఎర్రగుంట్లకు చేరుతుంది. ఈ మధ్య 41 కిలోమీటర్లు ఉండగా ఒక గంటా 10 నిమిషాలు సమయాన్ని తసీఉకుంటుందని తద్వారా 17216 రైలును వృథా సమయాన్ని తగ్గించవలసిందిగా కోరుతున్నామన్నారు. అలాగే రైలు నెంబర్ 17216 నర్సాపూర్ ఎక్స్‌ప్రెస్, ప్రస్తుతం ధర్మవరం నుంచి తిరుపతి మీదుగా నర్సాపూర్‌కు ఉన్నది. ఈ రైలు ధర్మవరం నుంచి తిరుపతి వరకు ఖాళీగా వెళ్తున్నందున 17248 నర్సాపూర్ ఎక్స్‌ప్రెస్ రైలును అనంతపురం నుంచి బయల్దేరే విధంగా చేయడం వల్ల అనంతపురం నుంచి తిరుపతి వరకు ఈ రైలు పూర్తిగా ప్రయాణికులతో నిండిపోతుంది. అనంపతురం, గుంతకల్లు, దర్మవరం రైల్వేస్టేషన్‌లలో వృద్దులు, పసిపిల్లల తల్లులు ప్రయాణించేందుకు వీలుగా స్టేషన్‌లో బ్యాటరీ వెహికల్స్‌ను ఏర్పాటు చేయవలసిందిగా కోరారు. అనంతపురం రైల్వే స్టేషన్‌లో ఒక లిఫ్టు మాత్రం 4 నెంబరు ప్లాట్ ఫాంలో ఉన్నది. ఇక తక్కిన ప్లాట్ తక్కిన ప్లాట్ ఫారంలో లిఫ్టులు ఎస్కలేటర్లు లేనందు వల్ల ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కావున తక్షణమే అన్ని ప్లాట్ ఫారాలలో లిఫ్టులు, ఎస్క్‌లేటర్లు ఏర్పాటు చేయాలని కోరారు. డిఆర్‌ఎంను కలిసిన వారిలో సిపిఐ ప్రతినధులు గోవిందు, గోపినాథ్, ఎస్‌ఎండి గౌస్, రామాంజినేయులు, రాహుల్‌రాము, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా పలువురు పిపిల నియామకాలు రద్దు

### ఆదేశాలు జారీ చేసిన డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్

**విజయవాడ క్రైం,సెప్టెంబరు 30,ప్రభాతవార్త** రాష్ట్ర వ్యాప్తంగా కేసుల విచారణ నిమిత్తం నియామకమైన పలువురు ఎపిపిల నియామకాలను రద్దు చేస్తూ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ ఆదేశాలు జారీ చేసింది.నార్కొటిక్ డ్రగ్స్ కేసుల విచారణకు గాను ప్రభుత్వం తరపున స్పెషల్ పిపిగా నియమితులైన లక్ష్మీనారాయణ రెడ్డి(అనంతపురం),చేపూరి శ్రీకాంత్(శ్రీకాకుళం), వన్‌జ్రాన గోవిందరావు(విశాఖ),ఎస్.వెంకట కనకరాజు (రాజమండ్రి),నిమ్మల రాము(ఏలూరు) ఎం.రాధాకృష్ణ(మచిలీపట్నం)ఎరికపల్లి దేవదానం క్రిస్టఫర్(విజయవాడ), తన్నేరు సాంబశివ రావు(గుంటూరు), ఎన్. శ్రీనివాసరావు (ఒంగోలు), దాట్ల రమణ(నెల్లూరు), టి.మహేశ్వర రెడ్డి(కర్నూలు), టి. మల్లిఖార్జున(వైఎస్‌ఆర్ కడప)ల నియామకాలను రద్దు చేస్తూ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ఉత్తర్వులు జారీ చేసింది. అంతే కాక డిపాజిటర్స్ చట్టం క్రింద నమోదైన కేసుల విచారణకు గాను ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లుగా నియమితులైన బి.శ్రీనివాస రావు (ఒంగోలు) నియామకాన్ని కూడ రద్దు చేసింది.

## దసరా ఉత్సవాలపై మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో సన్నాహాలు

**విజయవాడ సెప్టెంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** దసరా ఉత్సవాల ఏర్పాట్లపై మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్ రావు, సుజనా చౌదరి, కామినేని శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే జలీల్ ఖాన్ సమీక్ష, దసరా ఉత్సవాల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని నిర్ణయం. గర్భగుడి అలంకరణ విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలన్న మంత్రి కొల్లు రవీంద్ర. వీఐపీ ప్రోటోకాల్ కంటే సామాన్య భక్తులకు అదిక ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయం. క్యూ లైన్లలో మంచినీరు, మజ్జిగ అందుబాటులో ఉంచాలని నిర్ణయం . భక్తుల విషయంలో పోలీసులు దురుసుగా ప్రవర్తించకుండా చూసుకోవాలని అదే సమయంలో క్రమశిక్షణతో దర్శనం చేసుకునేలా చూడాలని పోలీస్ సిబ్బందికి సూచన. సర్వదర్శనం క్యూ లైన్లలో వచ్చే భక్తులు ఎక్కడా నిలిచిపోకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.

## పివి సునీల్‌కుమార్ సాక్షులను బెదరిస్తున్నారు: రఘురామ

**విజయవాడ సెప్టెంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** కస్టడీలో తనను చిత్రహింసలకు గురిచేసిన కేసులో నిందితుడైన సీఐడీ విభాగం మాజీ అధిపతి పీవీ సునీల్‌కుమార్ సాక్షులను బెదిరిస్తున్నారని ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణరాజు ఆరోపించారు. ఆయన్ను వెంటనే పోలీసుకస్టడీకి తీసుకోవాలని కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆదివారం లేఖ రాశారు. వైకాపా పాలనలో నాపై జరిగిన కస్టోడియల్ టార్చర్ కేసు, దానిలో గుర్తించిన అంశాలపై ఈ నెల 27న ఈనాడులో కథనం ప్రచురితమైంది. ఆ మర్నాటి నుంచి పీవీ సునీల్‌కుమార్ కేసులో కీలక సాక్షులుగా ఉన్న పోలీసులు, వైద్యులను బెదిరిస్తున్నారు. ఆయన్ను వెంటనే అదుపులోకి తీసుకోవాలి అని లేఖలో కోరారు. నా ఫిర్యాదు ఆధారంగా పీవీ సునీల్‌కుమార్ పీఎస్ఆర్ ఆంజనేయులు,నాటి సీఎం జగన్ విజయ్‌పాల్ డాక్టర్ ప్రభావతి, మరికొందరిపై పట్టాభిపురం పోలీసుస్టేషన్‌లో జులై 11న హత్యాయత్నం కేసు నమోదైంది. ఈ కేసులో దర్యాప్తు బృందం ఇప్పటికే ఆధారాలు సేకరించింది. నా నుంచి, పలువురు సాక్షులు నుంచి వాంగ్మూలాలు సేకరించారు. ఈ కేసులో నాలుగో నిందితుడైన విజయ్‌పాల్ అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఇప్పుడు సునీల్‌కుమార్ సాక్షుల్ని బెదిరిస్తున్నారు.

## పుస్తకంపై వచ్చిన రూ.50 లక్షల ఆదాయం పేద విద్యార్థులకు: మాజీ మంత్రి గల్లా అరుణకుమారి



తన స్వీయచరిత్ర పుస్తకాన్ని చంద్రబాబుకు అందిస్తున్న మాజీ మంత్రి గల్లా అరుణకుమారి

**విజయవాడ సెప్టెంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** చిన్నతనంలోనే తల్లి మరనించగా తండ్రి పెంపకంలో సమాజాన్ని చదివారు ఆమె. మాజీ మంత్రిగా, అమరరాజ సంస్థల సహ వ్యవస్థాపకురాలిగా పేరుప్రఖ్యాతులున్నా ఆమె నిత్య సమాజ సేవకురాలు, రాజగోపాల నాయుడు కుమార్తెగా, రామచంద్ర నాయుడు భార్యగా జయదేవ్ రమాదేవిల తల్లిగా మాత్రమే కాక ఓ రచయితగా అవతారమెత్తి తన జీవితాన్ని తానే రాసుకున్నారు. ఆమే చిత్తూరు జిల్లాకు చెందిన గల్లా అరుణకుమారి, ఇటీవల ఆవిష్కరించిన ఆమె స్వీయచరిత్ర పుస్తకం మొదటి ప్రతులు 5000లకు పైగా అమ్ముడయ్యాయి. వచ్చిన నగదును పేద విద్యార్థుల చదువులకు ఉపయోగపడేలా ట్రస్ట్‌కు విరాళంగా అందించనున్నారు. ఈ సందర్భంగా ఆమె ఈనాడుతో మాట్లాడారు. నిజానికి ఈ పుస్తకాన్ని ఉచితంగానే ఇవ్వాలన్న ఆలోచన ఉండేది. కానీ నా స్వీయచరిత్ర రాయడంలో సహకరించిన రచయితల నామిని సుబ్రహ్మణ్యం నాయుడు, సాకం నాగరాజాలు ఉచితంగా ఇవ్వడం వల్ల ఎదురయ్యే పరిస్థితులను వివరించారు. వెయ్యి పేజీలు ఉన్న ఈ పుస్తక ప్రతులను అమ్మిన సొమ్మును సేవా కార్యక్రమాలకు వాడాలని అప్పటికప్పుడే, అను కున్నా. పుస్తకం వెల రూ.1000 గా నిర్ణయించింది. ఆ సందర్భంలోనే తొలి ముద్రణలో 5000 పైగా పుస్తకాలు అమ్ముడుపోయాయి. వచ్చిన డబ్బు రూ.50 లక్షలనే అక్టోబరు 2న శ్రీకృష్ణదేవరాయ ఎడ్యుకేషనల్ ట్రస్ట్‌కు విరాళంగా ఇస్తున్నా. నేను చదువుకునే రోజుల్లో మా ఊళ్లో బాగా చదివే ఓ విద్యార్థి ఉండేవారు. పేదరికంవల్ల చదువుకు ఇబ్బంది ఏర్పడటంతో మా నాన్న అతనికి పాకెట్ మనీగా కొంత సొమ్మిచ్చేవారు. అది గమనించిన నేను నా మిత్రుల సహకారంతో నెలకు కొంత సొమ్ము జమచేసి, ఆ అబ్బాయి పుస్తకాల ఖర్చులకు ఇచ్చేవాళ్లం, పెళ్లి తరువాత మా ఆయనకు ఈ విషయం తెలియడంతో అలాంటి వాళ్లకోసం ఏదైనా చేయాలని ఆలోచించి స్వచ్ఛంద సంస్థను స్థాపించారు. అప్పటినుంచి చదువుకునే పేద విద్యార్థులకు ఉపకారవేతనాలు అందిస్తున్నాం. నా ఈ విరాళం కూడా వాళ్లకు ఈ విధంగానే ఉపయోగపడనుంది. ఇటీవల ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి అచ్చెన్నాయుడు పుస్తకం అందజేశా వాళ్లిద్దరి దగ్గరా డబ్బులు తీసుకున్నాం.

రూ.వెయ్యి ఇచ్చిన తరువాత ఈ పుస్తకం చదువుతాను. ఒకవేళ కంటెంట్ లేకుంటే నా రూ.వెయ్యి నాకు తిరిగివ్వాలి అని సీఎం సరదాగా అన్నారు. వెంటనే కంటెంట్ నచ్చకపోతో రూ.వెయ్యి కాదు నేనే మీకు రూ.రెండు వేలు ఇస్తా అని నవ్వుతూ నేనూ సవాల్ విసిరాను. నిజానికి ఒకప్పటిలా పుస్తకాలు చదివేవాళ్లు లేరు. చిన్నపిల్లలకు కథలు చెప్పి గోరుముద్దలు తినిపించే రోజుల నుంచి సెల్‌ఫోన్‌లో వీడియోలు చూపించి అన్నం పెట్టే రోజుల్లోకి వచ్చాం. చేతిరాతలు తగ్గిపోయాయి. ఎంత సాంకేతికత పెరిగినా వచ్చిన పుస్తకాన్ని చేతుల్లోకి తీసుకొని చదవడంలోనే సంతృప్తి ఉంటుంది అని గల్లా అరుణకుమారి వివరించారు.

వార్త

కోపంగా ఉన్నప్పుడు నీవు ఏ పని చేయొద్దు. అప్పుడు అన్నీ పొరపాట్లే చేస్తావు.

-బల్తజాన్

# జ్వరాల వలయంలో ప్రజారోగ్యం


జనారోగ్యమే జాతి మహాభాగ్యమనే ఆశయం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని, దేశ ప్రజలందరికి వైద్యసేవలు అందుబాటులోకి తెస్తామని పాలకులు ఎంతగా చెప్తున్నా ఆశించిన ఫలితాలు చేకూరడం లేదు. ఇప్పటికే గత ఎనిమిది దశాబ్దాలుగా ఎన్నో లక్షల కోట్లు ప్రజారోగ్యంపై వెచ్చించినా,వెచ్చిస్తున్నా లక్ష్యానికి కనుచూపుమేరలోకి కూడా చేరుకోవడం లేదు. అధికార లెక్కల ప్రకారమే దేశవ్యాప్తంగా దాదాపు నలభై ఏడు కోట్ల మందికిపైగా మందులు అందుబాటులో లేవు. దేశంలో దిగువ మధ్యతరగతి పెట్టే ఖర్చులో దాదాపు డెబ్భైశాతంపైగా మందుల కొనుగోళ్లకే ఖర్చు చేస్తున్నారు. అది యేడాదియేడాదికి పెరిగి కుటుంబాలపై మోయలేని భారం పడుతున్నది. ఈ మందుల్లో కూడా నాసిరకం, నకిలీవి పెరిగి జనారోగ్యాన్ని పతనం అంచుకు తీసుకుపోతున్నాయి. దేశవ్యాప్తంగా దాదాపు ఇరవైఐదువేలకుపైగా రకాల మందులు నమోదై ఉంటే రెట్టింపు స్థాయిలో అనధికారికంగా నకిలీ, నాసిరకం మందులు చెలామణి అవుతున్నాయి. ప్రజారోగ్యాన్ని గుల్ల చేస్తున్న ఈ నకిలీ మందులను ఒక వ్యూహం ప్రకారం ప్రవేశపెడుతున్నారు. మందుల్లో ప్రమాణికత దెబ్బతినడం వల్ల చోటుచేసుకుంటున్న అనర్థాలు అన్నీఇన్నీకావు. ఈ నాసిరకం మందులు కొత్తగా ఇప్పటికిప్పుడు పుట్టుకురాకపోయినా, ఎప్పటినుంచో ఉన్నా ఇటీవల కాలంలో విపరీతంగా పెరిగిపోయాయి. గతంలో ముంబయిలో నాసిరకం మందులతో డజన్ మందికిపైగా మరణించడంతో ఆనాటి ప్రభుత్వం జస్టిస్ లెంటిన్ కమిషన్‌ను నియమించింది. మంత్రిత్వ స్థాయి మొదలు దిగువస్థాయి వరకు ఆరోగ్య ఔషధి విభాగాల్లోని లొసుగులను, వైఫల్యాలను అవినీతిని ఎత్తిచూపుతూ లెంటిన్ ఆనాడే తన నివేదికలో స్పష్టంగా పేర్కొన్నారు. కానీ ఆ నివేదికలో చేసిన ప్రతిపాదనలను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదనే చెప్పొచ్చు. ఈ నాసిరకం మందుల వల్ల కలిగే దుష్ప్రభావాలను అటుంచి వైద్యుడి వైఫల్యమా?ఉపయోగించిన మందులు కారణమా? అర్థం కాక మళ్లీమళ్లీ పరీక్షలు చేయిస్తూ ఇతర మందులతో రోగులపై ప్రయోగాలు చేస్తున్నారు. దానివల్ల ఆరోగ్యంతో పాటు ఆర్థికంగా కూడా కుప్పకూలిపోతున్నారు. ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కోకొల్లలు. అసలు వైద్య,ఆరోగ్య విషయంలో నిర్దిష్టమైన ప్రణాళిక, ముందుచూపు లేకపోవడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. గత నెల రోజులుగా తెలుగు రాష్ట్రాలతోసహా దేశవ్యాప్తంగా విస్తరిస్తున్న విషజ్వరాలు ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలను అతలాకుతలం చేస్తున్నాయి. హైదరాబాద్‌తోసహా ఎన్నో నగరాలు జ్వరాల బారినపడిన రోగులతో కిటకిటలాడిపోతున్నాయి. కొన్ని ప్రైవేట్ ఆస్పత్రులు రోగుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఇష్టానుసారంగా డబ్బులు వసూలు చేసుకుంటున్నారు. అన్నింటికంటే ముఖ్యంగా ఇటీవల డెంగ్యూవ్యాధి ప్రబలిపోతున్నది. భారతదేశంలోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా కూడా ఈ వ్యాధి మానవాళిపై పంజా విసురుతున్నది. యేటా దాదాపు నలభై కోట్ల మంది ఈ వ్యాధిబారిన పడుతున్నారని, అందులో నలభైవేల మందికిపైగా అసువులు బాస్తున్నట్లు అంచనా. ఆసియా ఖండంలోనే ఇది అధికంగా విస్తరిస్తున్నది. భారత్‌లో అధికార లెక్కలప్రకారమే ఈ యేడాది దాదాపు రెండులక్షలకుపైగా కేసులు నమోదైనట్లు సమాచారం. రాష్ట్రాలవారీగా చూస్తే కేరళలో అధికకేసులు నమోదుకాగా ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో కూడా భారీసంఖ్యలోనే ఈ వ్యాధిబారిన పడుతున్నారు. ముందుగా గుర్తించిన వారు సకాలంలో చికిత్స చేయించుకోగలిగితే బయటపడగలుగుతున్నారు. వ్యాధిముదిరిన తర్వాత ప్లేట్‌లెట్స్ పడిపోయి బలహీనత ఆవరించి ప్రాణాలు పోతున్న సంఘటనలు కూడా తరుచుగా జరుగుతున్నాయి. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ ఈ వ్యాధి విస్తరిస్తున్నట్లు వార్తలు అందుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి ఆందోళనకరంగాఉంది. సకాలంలో వ్యాధిని గుర్తించలేకపోతున్నారు. తెలుసుకునే సరికి ప్రాణాలకు ముప్పువస్తున్నది. వైద్యం విషయంలో కూడా స్పష్టత లేదనిచెప్పొచ్చు. అన్నింటికంటే ముఖ్యంగా డెంగ్యూ వ్యాధికి ఇప్పటివరకు కచ్చితమైన టీకా, ఔషధం లేకవడంతో విస్తరణను అడ్డుకోలేకపోతున్నారు. ఇక ఈ వ్యాధితో పాటు స్వైన్‌ఫ్లూ, చికెన్‌గున్యా లాంటి వ్యాధులు ప్రబలిపోతున్నాయి. అందుకు తగినట్లుగా ఆస్పత్రులు కానీ, సిబ్బంది కానీ లేరనేది నిర్వివాదాంశం. దారిద్ర్యరేఖ దిగువనున్న బడుగువర్గాల కుటుంబాలకు కనీసవైద్యం అందుబాటులో లేదు. దీంతో గ్రామాల్లో వచ్చీరాని వైద్యంతో డాక్టర్లుగా చెలామణి అవుతూ మందులు ఇచ్చేవారు రోజురోజుకు పెరిగిపోతున్నారు. కనీసం మందుల పేర్లు రాయలేనివారు కూడా డాక్టర్ల జాబితాలో చేరిపోతున్నారు. అలాంటివారు చిన్నచిన్న ఆపరేషన్లకు కూడా వెనుకాడడం లేదు. అర్హతలేని వైద్యులు చేసే ఇలాంటి చికిత్సల్లో కొన్ని సందర్భాల్లో ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. ఈ పరిస్థితులు అంతకంతకు పెరుగుతుండడం ఆందోళన కలిగించే అంశం. ప్రపంచ ఆరోగ్య సంస్థ విడుదల చేసిన నివేదిక ప్రకారం అల్లోపతి వైద్యం చేసేవారిలో యాభై ఏడు శాతానికిపైగా ఎటువంటి విద్యార్హతలులేవనే విషయం వెలుగు చూసింది. అలా వైద్యులుగా చెలామణి అవుతున్నవారిలో పంతొమ్మిది శాతం మందికి మాత్రమే అర్హత ఉన్నట్లు బయటపడింది. అల్లోపతితోపాటు హోమియోపతి, ఆయుర్వేదం, యునాని, సిద్ధ, యోగ విధానాల్లో వైద్యులతో కలిపి భారత్‌లో లక్ష జనాభాకు కేవలం ఎనభైమంది మాత్రమే ఉన్నారు. వారిలో సంబంధిత పట్టా కలిగిన వారు ముప్పైఆరు మంది మాత్రమే. ప్రమాణాల ప్రకారం వైద్యుల రోగుల నిష్పత్తి ప్రతి వెయ్యి మందికి ఒకరు ఉండాలి. రాబోయే రోజుల్లో ప్రజారోగ్యం అత్యంత క్లిష్ట పరిస్థితులు ఎదుర్కోబోతున్నట్లు వైద్య నిపుణులే అభిప్రాయపడుతున్నారు. పాలకులు గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రజారోగ్యం ఎదుర్కోబోతున్న సవాళ్లకు సమాయత్తం కావాలి.

కోరకుండానే పరులను కష్టాల్లో ఆదుకోవడం ఉత్తముల స్వభావం.



సిసి కోబ్బెట్

చెడును విస్మరించి మంచిని సంస్కరించి సంరక్షించుకోవడం యోగ్యత లక్షణం.



వివేకానంద

# ప్రజావాక్కు



## క్లీన్ సిటీగా నగరం

నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి అనే భావనతో ఇటీవల తెలంగాణాప్రభుత్వం గోడలమీద రాతలను వాల్ పోస్టర్స్‌ను నిషేధించింది. దీన్ని ఉల్లంఘిస్తే ఫైన్ వేస్తామని తెలిపింది. ఇది ముమ్మాటికీ హర్షణీయం. అలాగే బ్యానర్ ఫ్లెక్సీలపై కూడా చర్యలుతీసుకోవాలి. గత ప్రభుత్వం బ్యానర్ ఫ్లెక్సీలపై నిషేధం విధించింది. కానీ నగరంలో విచ్చలవిడిగా బ్యానర్లు ఫ్లెక్సీలు వెలుస్తున్నాయి. పండుగల నేపథ్యంలో ఈ బ్యానర్లు ఫ్లెక్సీలు వెలుస్తాయి. వీటివల్ల కాలుష్యం పెరుగుతుంది. నగరంలో బహిరంగ మూత్రవిసర్జనను గుట్కా పాన్ సిగరెట్ల నిషేధాలపై కూడా గట్టి చర్యలు తీసుకోవాలి. అవసరమైతే జరిమానాలు విధించాలి. ఇందుకు ప్రజలు సహకరించాలి. రోడ్లపై చెత్తను వేయకూడదు. వీలైతే మొక్కలను నాటాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## సాంకేతిక లోపాలు సరిచేయాలి

ఉపాధ్యాయ సిబ్బంది సమయపాలన పాటిస్తున్నారో లేదో తెలుసుకోవడానికి రెండేళ్లక్రితం ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ ఫేషియల్ యాప్‌ను ప్రవేశపెట్టింది. వాస్తవానికి బయోమెట్రిక్ విధానంతో పోల్చుకుంటే ఈ విధానమే సౌకర్యంగా ఉంది. అయితే దీనిలో తరుచుగా సాంకేతిక లోపాలు తలెత్తుతున్నాయి. రెండు,మూడు రోజులకొకసారి ఈయాప్‌ను అప్డేట్ చేయాల్సి వస్తోంది. అప్డేట్ చేసినప్పుడల్లా ఏదో ఒక కొత్త అంశాన్ని దీనిలో ప్రవేశపెడుతున్నారు. అప్డేట్ అయిన సమయంలో కొన్ని ఫోన్లలో హాజరు పడటంలేదు. అదే విధంగా ఉదయం సెలవు పెట్టి, మధ్యాహ్నం బడికి వచ్చే వారి వివరాలు కూడా హాజరు కాని జాబితాలో చూపిస్తున్నారు.

-యం.రాంప్రదీప్, తిరువూరు

## సౌకర్యాలు కల్పించాలి

పొట్టకూటికోసం వలసకార్మికులు పడే కష్టాలు వర్ణనాతీతం. రెక్కాడితేకానీ డొక్కాడని ఈ భవన కార్మికులకు ఉపాధి కరువయిందంటేఅతిశయోక్తికాదు. ఏపూటకాపూట శ్రమించి, ఉదరం నింపుకునే వీళ్లకు సౌకర్యాలు చాలా దూరం. అంతేకాకుండా చేసే పనుల్లో దుమ్ము, ధూళి కారణంగా శ్వాసకోశ సమస్యలతో అనారోగ్యపాలవుతుంటారు. ఎక్కువ పనిదినాలు, సొంతిళ్లతోపాటు రేషన్ హెల్త్, లేబర్ కార్డులు, షూ, చేతిగ్లౌస్‌లు, మాస్కులు అందించి ఆదుకొని వీరి జీవితాల్లో వెలుగు నింపాలి.

-ఆర్.వెంకటేష్ చరన్, బెంగళూరు

## దేవాలయాల్లో రాజకీయాలు వద్దు

తిరుమల లడ్డు అంశంపై సవాళ్లు, ప్రతిసవాళ్లు, ప్రమాణాలు కాదు కావలసింది ప్రజలకు నిజం తెలియాలి. అంతేకాని పవిత్రమైన దేవాలయాల్లో వికృత చేష్టలు చేయడం వల్ల అన్యాయం న్యాయమైపోదు. మనపై వచ్చిన నిందలను న్యాయబద్ధంగా,నిజాయితీనినిరూపించుకోవాలి.ఎదురుదాడికి దిగుతూ ఎవరికి ఇష్టమొచ్చినట్లు వారుమాట్లాడటం సమస్యను పక్కదోవ పట్టించడమే అవుతుంది. మానవ తప్పిదాల కోసం పుణ్యక్షేత్రాలను వేదికగా చేసుకొని రాజకీయం చేయడం తగదు. మనలో తప్పు లేనప్పుడు రాజకీయం చేయడం ఎందుకు? వాటిని న్యాయస్థానాలు చూసుకుంటాయి. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి తప్పు చేసినవారిని వదిలిపెట్టడని మనకు చాలాసార్లు రుజువైందని గుర్తుంచుకోవాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## ఉపాధ్యాయ పోస్టులను పెంచాలి

ఉభయ రాష్ట్రాల్లో విశ్వవిద్యాలయాలతోపాటు ప్రైవేటు పిజి కళాశాలల్లో నాన్ ఇంజినీరింగ్ పిజి నిరుద్యోగుల సంఖ్య పెరుగుతూనే ఉంది. వీరిలో బిఇడి అర్హతతో ఉపాధ్యాయులుగా ఉద్యోగంరాని వారికి లెక్చరర్ ఉపాధి ఒక్కటే అవకాశం. సదరు ప్రభుత్వ కళాశాలల్లో జూనియర్, సీనియర్ అధ్యాపకుల నియామకాల్లో పోస్టుల సంఖ్య పెంచితే, వారి అర్హత పరీక్ష ద్వారా కొంత ఉపాధి దొరుకుతుంది. స్కాలర్‌గా అవకాశం తక్కువగా ఉంది. ప్రైవేట్ కళాశాలల్లో చాలా తక్కువ వేతనానికి వీరు పనిచేయడం తప్పడం లేదు.

-బొల్లోజు మేఘనాధమ్, విశాఖపట్నం

## ఏమో గుర్రం ఎగరావచ్చు!

హైడ్రా హైదరాబాద్‌లో సంచలనం సృష్టించినా పేదోడికి అన్యాయం జరుగుతుందని పెద్దఎత్తున ఉద్యమాల తుఫాన్ వచ్చేలా ఉంది. ఇదే అదను చూసుకొని ప్రతిపక్షాలు పేదోళ్లతో ఆలయి బలయి చేసుకొని సందర్భాన్ని వజ్రాయుధంగా మలచుకొని కాంగ్రెస్‌ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరిచేసే అవకాశాలులేకపోలేదు. బఫర్ జోన్‌లో ఎఫ్‌టిఎల్ బడా బాబులకు అనుమతి ఇచ్చిన ఉన్నతాధికారులపై ఉక్కుపాదం మోపి కఠినచర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ భూములు కబ్జాలు చేసి అమ్మిన వారి నుండి భవనాలు కట్టిన వారినుండి ముక్కుపిండి వసూలు చేసి నిరాశ్రయులైనవారికినష్టపరిహారం ఇప్పించాలి.నిలువడానికి నీడకల్పించాలి.ఆక్రమించుకున్నపెద్దదొరల భవనాలుముందు కూల్చాలి.

-పూసాల సత్యనారాయణ, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com


# మేలైన తెలంగాణకు 'గ్యారంటీ'ల దారి!

**ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి పదవిలోకి వచ్చినప్పుడు మంచి వాతావరణాన్ని, తన ప్రవర్తనతోబాటు చొచ్చుకొనిపోయే గుణంతో ఏర్పరుచుకున్నారు! ఇంటాబయటా రాజకీయ శత్రువులేగాదు,మిత్రుల ముసుగులో వున్న శత్రువులు గూడా అదను చూసి దెబ్బతీసే ప్రయత్నం చేస్తారు.! కాంగ్రెసులో ఆ సంస్కృతి ఈ నాటిదికాదు. మహామహులే తలవంచుకోక తప్పలేదు. అందుకనే పోరాటంతోబాటు రాజకీయం తెలిసిన నాయకుడిగా రేవంత్‌రెడ్డి ప్రతి విషయంలోనూ ముందుచూపుతో ఆచితూచి అడుగేయాలి! అవసరమనుకున్న చోట గూడా మాట మీరగూడదు. ఓపికగా వుండటం నాయకుడికి చిరాకు కలిగిస్తుందేమో కాని, ఎదిరించే వారికి యిబ్బందిగా మారుతుంది. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ఈ విధంగా వుండగలరు అని ఎవరూ ఊహించలేదు! మూణ్ణాల ముచ్చటకాదు. కొన్నేళ్ల ముచ్చటయిన నాయకత్వాన్ని తెలంగాణ ప్రజలు ఆశిస్తున్నారు.**



రావులపాటి సీతారాంరావు

ఈ సంవత్సరం డిసెంబర్ నెల వచ్చేసరికి తెలంగాణలో కాంగ్రెసు ప్రభుత్వం - రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ఏర్పడి ఏడాది కాలం నిండుతుంది. ఈ సంవత్సరంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం జయాపజయాలు సమీక్షించుకోవాల్సిన అవసరం ప్రజలకూ, పార్టీలకూ ముఖ్యంగా ప్రభుత్వంలోని వారికి, ప్రతిపక్షాలకు ఏర్పడటంలో విస్మయం చెందాల్సిన అవసరం లేదు! కాంగ్రెసు పార్టీ అసెంబ్లీ ఎన్నికలలో నెగ్గి, భారతీయ రాష్ట్రసమితి (బిఆర్ఎస్)ని తొలగించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది! తొమ్మిది సంవత్సరాలకు మించిన పదవీకాలం బిఆర్ఎస్ పార్టీకి ముగిసినట్లయింది. తెలంగాణ ఏర్పాటు తమ పార్టీ వలనే జరిగిందని కెసిఆర్ చెప్పుకోవటంలో ఎవరూ తప్పుబట్టలేని రోజులవి! నిర్విరామకృషితో ఎత్తుకుపైయెత్తులు వేస్తూ ఎవరూ ఊహించని రీతిలో కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర సమితి జెండాని ఏ పార్టీ అందుకోలేని రీతిలో పైపైన ఎగరేయటం వల్లనే తెలంగాణ రాష్ట్ర పుట్టుక ఏర్పడిందని సామాన్యుడు గూడా నమ్మాడు! తిరుగులేని నాయకుడిగా తెలంగాణ జాతిపితగా కెసిఆర్‌ను కీర్తించే రోజులొచ్చినవని చాలామంది అనుకున్నారు గూడా! కాని రాజకీయాలూ,రోజులూ అనుకున్న రీతిలో నడవకపోవటం, సర్వసాధారణంగా ఏర్పడే అనుభవాలు రాజకీయ నాయకులు గుర్తించకపోవటంవల్లనే వారు ఊహించని విధంగా మార్పులు సంభవిస్తాయి! అలాంటిమార్పే రేవంత్‌రెడ్డి ప్రభుత్వ ఏర్పాటు. కనుమరుగైన మాట తెలంగాణా ఇచ్చింది సోనియా గాంధీ అన్నది తెరముందుకు కాంగ్రెసు పార్టీ దిగ్విజయంగా తీసుకొని వచ్చి, ఎన్నికలలో తమ జెండాను విజయవంతంగా రెపరెపలాడించటంతో కాంగ్రెసు మరొక్కసారి ప్రభుత్వంలోకి దూసుకొనిరావటం చాలామంది ఊహించని విషయమే! అసెంబ్లీ ఎన్నికలప్పుడు కాంగ్రెసు పార్టీ గ్యారంటీ అన్నపదాన్ని అద్భుతంగా వినియోగించుకొని తామువిచ్చే ఎలక్షన్ వాగ్దానాలను'గ్యారంటీ'ల రూపంలో కూర్చి ప్రజలలోకి వదలటంతో ఆ బాణం పనిచేసి విజయాన్ని కాంగ్రెసుకు వరంగా మార్చింది. బిఆర్ఎస్ పార్టీ సామాన్యజనానికి క్రమేపీ పాలనలో అందుబాటులో లేకపోవటం శాపంగామారింది. అభివృద్ధి పథకాలుకొన్ని మొదటి అయిదు సంవత్సరాల పాలనలో కనపడటంతో, మరోమారు ప్రజలు బిఆర్ఎస్‌కు పట్టం కట్టారు. కాని వారి ఆశలు అడియాసలవుతున్నాయన్న భావన క్రమేపీ పెరగటంతో అధికారం ఆ పార్టీ నుంచి దూరమయింది. ప్రజాపాలన అందిస్తామన్న కాంగ్రెసు వాగ్దానాన్ని తెలంగాణ ప్రజలు నమ్మారు. ప్రగతిభవన్ పేరు జ్యోతీరావుపూలే ప్రజాభవన్‌గా మార్చటం, అంతకుమునుపు అందని సౌధంగా భావించిన ఆ భవనం ప్రజలకు తమ కష్టాలు ప్రభుత్వపరంగా చెప్పుకొనేందుకు అందుబాటులోకి రావటం, రేవంత్‌ప్రభుత్వం ఏర్పడిన మొదటి కొన్ని రోజులలోనే సంభవించటంతో ప్రజలకు ప్రభుత్వంపై విశ్వాసం ఇనుమడించింది. ఎన్నికలవాగ్దానాలు ఫలిస్తాయి అని,ప్రజల ఇక్కట్లు, కోరికలు ఈప్రభుత్వం తీరుస్తుందన్న నమ్మకం ఈమార్పుతో ప్రజలకు బలంగా ఏర్పడింది. అందుకనే ఈ ప్రభుత్వాన్ని అందరూ తెగ పొగిడారు. మొదట్లో కల్పించిన విశ్వాసం అలాంటిది! హైదరాబాద్‌లో ఆగస్టు 9నాడు (ఈ సంవత్సరం) సిటిజన్స్ గ్రూప్స్ జరిపిన సమావేశంలో తెలంగాణ ప్రజలఫిర్యాదులను ఏ విధంగా ప్రభుత్వం పరిష్కరిస్తున్నది, ఎలాంటి లోపాలున్నాయి అన్న విషయాలను చర్చించినట్లు మీడియాలో కథనాలు,వ్యాసాలు వచ్చాయి!ప్రజాపాలన వేదిక అనుకున్న విజయాన్ని సాధించ



లేకపోవటం గురించి తెలంగాణ ముఖ్యమంత్రిని తర్వాత కలిసి ఆయన దృష్టికి తీసుకొనిరావటంతో ఈ విషయంలో చూపించిన శ్రద్ధ, ఏవిధంగా తన ఆఫీసులోని ప్రత్యేక టీమ్ విషయంలో పద్ధతిప్రకారం ఫిర్యాదులను మానిటర్‌చేయటంతో పాటు 'టైమ్‌బౌండ్' యాక్షన్ ప్లానిరిపోర్టులతోముందుకు సాగుతుందని, సమస్యల పరిష్కారానికి తోడ్పడగలదని ఆయన చెప్పటంతో సంతృప్తి చెందినట్లు వార్తలు వచ్చాయి! వార్తా ప్రసారాలు బాగా అభివృద్ధిచెందిన ఈ ఆధునిక యుగంలో ప్రజలకు అన్నివిషయాలు -అంటే కొన్ని నిజాలూ, కొన్ని అసత్యాలూ, కొన్ని కావాలని కల్పించిన వార్తలు త్వరితగతిన తెలుస్తున్నాయి! అందుకనే ప్రజాభిప్రాయాలు మన్నించే ప్రభుత్వాలూ, పాలకులూ, ప్రజలు ఏసమస్యలతో బాధపడుతున్నారు,ఎందుకు ప్రభుత్వాలుపరిష్కరించలేకుండా వున్నాయి అన్నఅంశాలలో సాధ్యమైనంత తొందరగా సమాచారాన్ని అందుబాటులో వున్న అనేకమాధ్యమాల ద్వారా ప్రజలకు అందించినప్పుడు నిజానిజాలు తెలుసుకోగలుగుతారు. సందేహాలను నివృత్తి చేసుకుంటారు. రుణమాఫీలాంటి గ్యారంటీలలో పొందుపర్చి ఎన్నికలలో లబ్ధిపొందిన ప్రభుత్వం, లబ్ధిదారులకు,ఆశిస్తున్న వారికి కచ్చితమైన సమాచారాన్ని జిల్లాలవారీగా అవసరమైతే గ్రామాలవారీగా తెలియపరిస్తే, ప్రభుత్వ సాధకబాధకాలు గూడా అర్థంచేసుకోగలరు! మంచి జరుగుతున్నప్పుడు అనవసర అపోహలను సాధ్యమైనంత దూరంగానే వుంచుతారు. రాజకీయాలను తేలిగ్గా అర్థంచేసుకొనే శక్తిని మనదేశంలో ప్రజాస్వామ్యం సామాన్యలకు గూడా ప్రసాదించింది! ఇంతకుమునుపు తెలుగు రాష్ట్రాలలోనే కాదు ఇతర రాష్ట్రాలలో గూడా పాలకులు ప్రజలను, వారి బాగోగులను, దూరం చేసుకోవటం చేత ఎన్నికలలో మూల్యంచెల్లించారు.తెలంగాణలో హైడ్రా కార్యక్రమాలు గాలి దుమారాన్ని రేపుతున్నాయి. ఇప్పటికే రాజకీయాలు హైడ్రాను చుట్టుముట్టుతున్నాయి. నిజానికి హైడ్రా పేరులోనే (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్,ఎసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ) ఆ సంస్థ నిర్వహించే విధులను పొందుపర్చారు.అక్రమ కట్టడాల తొలగింపులు, జలపరీవాహక ప్రాంతాలను ఆక్రమించుకొని బఫర్ జోన్‌లలోగూడా పుట్టగొడుగుల్లా వెలిసిన అక్రమ కట్టడాలు జనాలకు అందాల్సిన జలాల కోసం,పర్యావరణకు సంబంధించిన అడ్డాలను తొలగించటాన్ని ఎవరూ కాదనరు! కానీ ఈ కార్యక్రమాలు చేపట్టి,అలాంటి వాటిని ఆమోదించి, అనుమతులు ఇచ్చిన ప్రభాత్వాధికారులపై చర్యలుతీసుకుంటున్న దాఖలాలు స్పష్టంగా ప్రజలకు తెలియాలి! బీదలు ఏర్పరుచుకున్న చిన్నచిన్న కట్టడాలను తొలిగించే అవసరం ఏర్పడినప్పుడు వారికి ప్రభుత్వం గృహవసతులు కల్పించక తప్పదు. ఏ విధానమైనా లిటిగేషనుతో కోర్టు పరిధిలోకి వచ్చినప్పుడు ఆలస్యం అనివార్యమవుతుంది. చివరకు మధ్యలోనే చర్యలు ఆపేయాల్సిన పరిస్థితులు గూడా ఎదురు కావచ్చు! ప్రణాళికాబద్ధంగా, ముందుచూపుతో ప్రభుత్వాలు చేసే మంచి పనులు,రాజకీయంగా అడ్డగించినా, ప్రజలకు లాభాలు చేకూరినప్పుడు అలాంటి ప్రయత్నాలు కొన్నాళ్లే సాగుతాయి! ప్రజలు ప్రభావితం కాకుండా చూసే బాధ్యత గూడా ప్రభుత్వానిదే! ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డిపదవిలోకి వచ్చినప్పుడు మంచి వాతావరణాన్ని, తన ప్రవర్తనతోబాటు చొచ్చుకొనిపోయే గుణంతో ఏర్పరుచుకున్నారు! ఇంటాబయటా రాజకీయ శత్రువులేగాదు,మిత్రుల ముసుగులో వున్న శత్రువులు గూడా అదనుచూసి దెబ్బతీసే ప్రయత్నంచేస్తారు. కాంగ్రెసులో ఆ సంస్కృతి ఈ నాటిదికాదు. మహామహులే తలవంచుకోక తప్పలేదు.అందుకనే పోరాటంతోబాటు రాజకీయం తెలిసిన నాయకుడిగా రేవంత్‌రెడ్డి ప్రతి విషయంలోనూ ముందుచూపుతో ఆచితూచి అడుగేయాలి! అవసరమనుకున్న చోట గూడా మాట మీరగూడదు. ఓపికగా వుండటం నాయకుడికి చిరాకు కలిగిస్తుందేమో కాని, ఎదిరించే వారికి యిబ్బందిగా మారుతుంది. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ఈ విధంగా వుండగలరని ఎవరూ ఊహించలేదు! మూణ్ణాల ముచ్చటకాదు. కొన్నేళ్ల ముచ్చటయిన నాయకత్వాన్ని తెలంగాణ ప్రజలు ఆశిస్తున్నారు.అది సాధ్యపడే లక్ష్యంగా ముఖ్యమంత్రి నిరూపించుకోగలిగితే తెలంగాణకు ఉజ్వలభవిష్యత్తు ఇచ్చిన నాయకుడిగా ప్రజల జ్ఞాపకాల్లో వుండిపోతారు! ●

# వృద్ధులను జాతి సంపదగా గుర్తించాలి

రామ కిష్టయ్య సంగన భట్ల

బాల్య, కౌమార్య, యవ్వన, వృద్ధాప్యాలు జీవితంలో ఏ ప్రాణికయినా తప్పనిసరిగా సంభవించే జీవనరేఖలు.'ఎండుటాకును చూసి పచ్చుటాకు నవ్వింది' అని తెలుగులో ఒక సామెత ఉంది. పండిపోయి చెట్టునుంచి రాలే ఎండుటాకును చూసి చెట్టు రెమ్మలకు వేలాడేపచ్చుటాకు నవ్విందట. అది గమనించిన ఎండుటాకు పిచ్చిమొహమా రేపు నీకు కూడా నా గతే కదా! అని పకపకమంటూ ఆ ఎండుటాకు రాలిపోయిందట. మనిషి జీవిత చక్రంలో వచ్చే మార్పులు బాల్యం, యవ్వనం, వృద్ధాప్యం. అయితే మనిషిగా పుట్టిన ప్రతి వ్యక్తీ తుదిశ్వాస ఉన్నంతవరకు, ప్రతి దశలోనూఎంతో ఆనందంగా జీవించాలని కోరుకుంటాడు. వృద్ధాప్యం లేదా ముసలితనం మానవ జన్మలో చివరిదశ. దీనిని నిర్వచించడానికి వయోపరిమితి లేనప్పటికి,మనిషి శరీరం రోగనిరోధక శక్తిని క్రమక్రమంగా కోల్పోయి చివరకు మరణించే స్థితికి చేరే దశను వృద్ధాప్యంగా చెప్పవచ్చు. యవ్వన దశలోవారు సమాజానికి అవసరమైన సమస్త ఉత్పత్తి కార్యకలాపాలలో పాల్గొని రేపటితరాల ఉజ్వల భవిష్యత్తుకు తమవంతు కృషి చేసి ఉంటారు. పనులు మాని, లక్ష్యాలు పూర్తిచేసుకుని ఉత్పత్తికి దూరమై విశ్రాంతితీసుకుంటూ జీవన చరమదశను ముగిద్దామని దీర్ఘసెలవులో ఉన్న జాతి నిర్మాతలే వృద్ధులు. అందుకే వారికి ఓ రోజును కేటాయించి సమాజానికి వారు అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ ప్రపంచవ్యాప్తంగా యేటా అక్టోబరు 1న అంతర్జాతీయ వృద్ధాప్య దినోత్సవం జరుపుకుంటున్నారు.1990లో ఐక్యరాజ్య సమితి సాధారణ సభ ప్రతియేటా అక్టోబరు 1ని అంతర్జాతీయ వృద్ధాప్య దినంగా జరుపుకోవాలని నిర్ణయించింది. దీనినే అంతర్జాతీయ వయోవృద్ధుల దినంగా కూడా పిలుస్తున్నారు. ఐక్యరాజ్యసమితి అంచనా ప్రకారం ప్రపంచంలో ప్రతి పది మందిలో ఒకరు ఇప్పుడు 60యేళ్ల వయసును కలిగి ఉన్నారు. 2050నాటికి ప్రపంచంలోని ప్రతి అయిదుమందిలో ఒకరు 60యేళ్లు ఆపైబడి వయసు కలిగి ఉంటారట. 2150వ సంవత్సరానికి ప్రపంచంలో ప్రతి ముగ్గురు వ్యక్తుల్లో ఒకరు ముదుసలిగా ఉంటారట. సీనియర్ సిటిజన్లుగా పేరుపడిన ఈ వయోవృద్ధుల అవసరాలు తీర్చే కృషిలో వ్యక్తులూ, సమాజమూ పునరంకింతం అయ్యేందుకుగాను ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలూ అంతర్జాతీయ వృద్ధాప్య దినాన్ని జరుపుతున్నాయి. తన కుమారులను, కుమార్తెలను, మనుమళ్లకు,ముని మనుమలకు సలహాలు ఇచ్చే వయస్సుకూడా ఇదే. దీనికి అనుగుణంగా కేంద్రప్రభుత్వం కూడా వృద్ధుల సంక్షేమానికి కొన్ని జాతీయ ప్రణాళికలను,కొన్ని మార్గదర్శకాలనుప్రకటించింది. అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా గత 2007లో వృద్ధుల కోసంపోషణ,సంక్షేమం కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చింది. అయితే ఈ చట్టాలు పూర్తిగా అమలుకు నోచుకోవడం లేదన్నది తెలిసిన సత్యమే. వృద్ధుల సమస్యల పరిష్కారానికి సమాజంలో ప్రతి ఒక్కరూ శ్రద్ధ చూపాలి. వేధింపులు, ఆరోగ్య సమస్యల నుంచి వృద్ధులను దూరంగా ఉంచేలా కుటుంబ సభ్యులు సహకారం అందించాలి. జీవితంలో వృద్ధాప్యం అనేది చివరి దశకావడంతో వారిలో శారీరక మార్పులను ఆపడం ఎవరితరం కాదు. వృద్ధాప్యం అన్నది శరీరానికే కానీ మనసుకు కాదని ప్రతి వారూ తెలుసుకోవాలి. ప్రస్తుతం అరవయ్యేళ్ల వయసు దాటిన వారు దేశంలో 15 కోట్లమేర ఉంటారని అంచనా.వీరిలో సుమారుకోటిన్నర మందికిపైగా ఒంటరి జీవితం సాగిస్తున్నారు. ఆధునిక వైద్య సదుపాయాలు, ఔషధాలు అందుబాటులోకి రావడంతో ఆయుర్దాయం పెరుగుతోంది. దీంతో వృద్ధుల సంఖ్య అదే స్థాయిలో అధికమవుతోంది. ప్రపంచంలో ఎక్కువ మంది వృద్ధులున్న దేశంగా చైనా మొదటిస్థానంలో ఉంది. ఇక్కడ 60 యేళ్లకుపైబడినవారు 16.7కోట్ల మంది, 80 యేళ్లకు పైబడిన వారు పదిలక్షల మందిఉన్నారు.80 యేళ్లకుపైబడిన వారి 'సూపర్ సీనియర్ సిటిజన్స్' అంటారు. జపాన్‌లో నూటికి 30శాతంమంది 60యేళ్లు పైబడినవారు ఉన్నారు. 2050 నాటికి 64దేశాలు 30 శాతం వృద్ధులతో నిండిపోతాయట. అంటే వృద్ధుళ జనాభా 120 కోట్లకు చేరుతుంది. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో 80 శాతం వృద్ధులుంటారని ఐక్యరాజ్యసమితి చెబుతోంది. 2050 నాటికి మనదేశంలో వృద్ధుల జనాభా 30కోట్లపైనే ఉండే అవకాశముంది. మన దేశంలో ప్రతి ఐదుగురు వృద్ధుల్లో ఒకరు ఒంటరిగా జీవిస్తున్నారు. ముగ్గురిలో ఒకరు వేధింపులకు గురి అవుతున్నారు. 'హెల్పేజ్ ఇండియా' అధ్యయనం నిగ్గుతేల్చిన విషయమిది. వృద్ధుల సంరక్షణ వారి పిల్లల కనీస బాధ్యత.వృద్ధాప్యంలో ఆరోగ్య సమస్యలతోనూ, ఆర్థిక, సామాజిక సమస్యలను వారు ఎదుర్కొంటున్నారు. 60యేళ్లు పైబడిన అనుభవజ్ఞుల శక్తిని, అనుభవసారాన్ని ఉపయోగం చేసుకుంటే తప్పకుండా ఏ దేశమైనా పురోగమిస్తుంది అనడంలో అతిశయోక్తి లేదు. ●

# మానవతా వాదమే జాషువా తత్వం



డాక్టర్ కత్తి పద్మారావు

మహాకవి గుర్రం జాషువా1895లో జన్మించారు. ఇది 129వ జయంతి. ఆయన పుట్టి ఇప్పటికి129 ఏళ్ళు అవుతున్నా, ప్రజలు ఆయన్ని వేనోళ్ళ కొనియాడుతున్నారు. కారణం ఆయన మహాకవి. నిజానికి 1960-70 దశకాల్లో కవితాపరంగా మహాకవి గుర్రం జాషువాకుమంచి ప్రశస్తివుండేది. జాషువా పద్యాలకు ప్రజల్లోకి చొచ్చుకుపోయే గుణముండేది. జాషువా కిముందు చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రులు తమ అవధానాల ద్వారా ప్రజల్లోకి పద్యాన్ని తీసుకువెళ్లారు. పద్యాన్ని ఆశువుగా చెప్పటం అలవాటు చేశారు. పద్యం వీధుల్లోకి వచ్చింది.మహాకవి జాషువా తండ్రివీరయ్య యాదవుడు. ఆయన ఆ రోజుల్లో క్రైస్తవమతంతీసుకొన్నాడు. క్రైస్తవ మిషన్‌స్కూల్లోనే చదివాడు. ఆ సందర్భంలో మాదిగ కులానికి చెందిన లింగమాంబను వివాహం చేసుకొన్నాడు. ఈ కులాంతర వివాహాన్ని యాద వులు అంగీకరించలేదు. ఆయన బైబిల్ ట్రైనింగ్ పూర్తిచేసి వినుకొండలో పాస్టర్‌గా చేరాడు. మహాకవి జాషువాకి క్రైస్తవనామం పెట్టడమే గాక, జాషువా తమ్ముడికి కూడా ఇశ్రాయేలు అనే పేరు పెట్టారు. తండ్రి 'వీరయ్య' వేదవు నిగా గొల్లసుద్దులను అభ్యసించిన గాన గంధర్వుడు. డా. బి.ఆర్.అంబేద్కర్ 1891లో పుట్టగా జాషువా 1895లో పుట్టాడు. వర్ణాంతుడైన మహాకవి జాషువాకు కుల జాడ్యం లేదు. ఆయన కుల నిర్మూలనావాది. ఈయనకు మత ఛాందసత్వం కూడాలేదు. ఆయన మానవతావాది. ఇకపోతే, భారతదేశమంతటా వ్యాపించి వున్న కొద్ది కులాల్లో యాదవకులం ఒకటి. వేర్వేరు రాష్ట్రాల్లో ఈ కులానికివేర్వేరు పేర్లున్నాయి. ప్రాచీనకాలంలో భారతదేశమంతటా వీరి ముఖ్యవృత్తి గో పాలన. ఈ వృత్తినిబట్టి వారికి "గోలా" అనే పేరు వచ్చింది. ఉత్తర భారతదేశంలో ఇప్పటికీ వీరినిగోలా అనే పేరుతోనే పిలుస్తున్నారు. ఈగోలా పదమే తెలుగులో "గొల్ల" అయింది. ఆంధ్రదేశంలోని అన్ని నగ రాల్లోనూ, పట్టణాల్లోనూ గ్రామాల్లోనూ కొద్దో గొప్పో యాదవులున్నారు. వీరు లేని ఊరు లేదంటే అతిశయోక్తి కాదేమో. ఆంధ్రదేశంలో యాదవులను "గొల్లలు" అని పిలుస్తున్నారు. ఈ పదం "గో పాల" శబ్దం నుంచి వచ్చింది. గోపాల, గోల,గొల్ల అయింది. కళింగాంధ్రలో వీరిని"కోనారి" అని గూడా పిలుస్తున్నారు. ఆంధ్రదేశంలోని యాదవులకు ప్రత్యేకమయిన చరిత్ర, సంస్కరణలున్నాయి. వీరిలో అనేక శాఖలు వాటికి ప్రత్యేకమైన చరిత్ర, సంస్కృతులున్నాయి. ప్రత్యేకమైన ఇంటి పేర్లు, గోత్రాలు, వృత్తులు కులదేవతలు, ఆ కులదేవతలకు ప్రత్యేకమైన ఆరాధ్య పద్ధతులు,జాతరలు, ఉత్సవాలు, కొలువులు మొదలైనవి ఉన్నాయి. ప్రత్యేకంగా యాదవులకున్నంత కుల విజ్ఞానం మరే కులానికీ లేదు. యాదవులది భారతదేశంలోనే గొప్పజాతి. జానపద కళలను పోషించడంలో ఆరితేరినవారు. గంగిరెద్దు ఆటను నడపడంలో వారు దిట్టలు. యాదవుల సంస్కృతి, మాదిగల జీవన సంస్కృతి రెండూ జాషువాలో ప్రతిఫలించినాయి. తండ్రి వీరయ్య ప్రభావం, తల్లి లింగమాంబ ప్రభావంతో రూపుదిద్దుకున్న 'గొప్ప శిల్పమే' గుర్రం జాషువా. నిజానికి యాదవుల వేషభాషలు తెలుగు సంస్కృతికి పెట్టని కోటలు. ఒకసారి వేషభాషణలు చూద్దాం. యాదవులు ధరించేదుస్తుల్లో, అలంకరించుకునే తీరులో విశిష్టత ఉంటుంది. అడవుల్లో గొర్రెలు, మేకలు, పశువులను మేపుకుంటూ చెట్లల్లో పుట్టలల్లో తిరిగే యాదవులు సంచారజీవులు. ఒంటినిండా బట్ట కట్టుకొని జీవాలను మేపడం సాధ్యపడదని అనుభవ సారం చేతిలో దుడ్డుకర్ర, గొడ్డలి,బొడ్లో చెకుముకిరాయి, నడుముకు కీలుకత్తి, తిత్తిలో నీళ్ళ,భుజాన గొంగడి గొల్లలకు రాత్రింబవళ్లూ వెన్నంటి ఉండేనేస్తాలు.రోజువారీ జీవనానికి ఇవి యాదవులకు స్వయంసమృద్ధినిచ్చే వాస్తవాలు. చేతులకు దండకడియాలు, పొంచి, ముంజేతికడియం, కొనుకపోగు, నెత్తికి రుమాలు, వెండి టాకులు, బుర్రమీసాలు, కాళ్లకు కిర్రుచెప్పులు ఇది యాదవ పురుషుల వేషం. స్త్రీలు కొన్ని ప్రాంతాల్లో కుడిపైట వేయడం, గోచిపెట్టుకోవడం రివాజు. కాళ్లకు పట్టా గొలుసులు, కడియాలు,చెవులకు, నడుముకు బంగారునగలతో అలంకరించుకుంటారు.యాదవుల్లోని ఒక శాఖసదనపు గొల్ల స్త్రీలు రవికలు ధరించరు. కొంగు కప్పుకుంటారు. ఇది ఆదివాసీ గిరిజన సంస్కృతికి నిదర్శనం.నిజానికి భారతదేశ వ్యాప్తంగా ఎక్కువ పరిపాలన చేస్తున్నారంటే వారు శ్రమ జీవులు. దళితులు శ్రమజీవులే. ఆ శ్రమజీవులచైతన్యధారల నుండి ఉద్భవించిన వాడే మహాకవి జాషువా. మహాకవి జాషువా పుట్టింది వినుకొండ దగ్గరలోని చాట్రగడ్డపాడు. చాట్రగడ్డపాడు అడవి, కొండ,నది వున్న ప్రాకృతిక ప్రదేశం, అక్కడ ప్రకృతి సౌందర్యాలు వెల్లివిరుస్తుంటాయి. ప్రకృతి కవికి జీవన సౌందర్యాన్ని అందిస్తుంది. మహాకవి జాషువాలో ప్రకృతి సౌందర్యాలు, ప్రకృతి విన్యాసం, ప్రకృతి అంతరంగం, ప్రభాసిస్తుంటాయి.జాషువా కవిత్వం మొత్తం కూడా నదీ, కొండ, అడవితో విలసిల్లుతూ వుంటుంది. ఆయన ప్రకృతిలో పుట్టి,ప్రకృతిని కృతిగా మరల్చిన గొప్పమహాశిల్పి. ఆయన గొప్ప చిత్రకారుడు,ఆయన ధీరోదాత్తుడు,ధీరశాంతుడు కూడా. ఆయన ధీరలలితుడు కూడా. అందుకనే ఆయన కవిత్వంలో ఒక మహోజ్వల జీవన సౌందర్యం వెల్లివిరుస్తుంటుంది. జాషువా కవిత్వంలో మూలాలు గట్టిగాఉన్నాయి. ఎందుకంటే తల్లిదండ్రులు, కథ,ఊరు నేపథ్యం, సామాజిక స్థితులు చారిత్రాత్మకమైనవి. అందులో నుంచే కవి వచ్చాడు కాబట్టి, కవి విశ్వజనీనమైన కవిత్వం రాయగలిగాడు. కవి వర్ణాంతరుడు. అందువల్లే కులనిర్మూలన చెప్పగలిగాడు. కవి మతాంతరుడు. అందుకే మతాధిపత్యాన్ని నిరసించాడు. కవిసత్యవాక్య పరిపాలకుడు. అందుకే తన కవిత్వంలో సత్యం తొణికిసలాడింది. అందుకనే జాషువా కవి జన్మించిన 128 సంవత్సరాలు దాటుతున్నా ఆయన మన ముందు నవయుగ చక్రవర్తిగా నిలబడి ఉన్నారు. ●

# శేష జీవితాన్ని ఆనందంగా గడపండి

## -సిపి రాజశేఖరబాబు

**విజయవాడ క్రైం,సెప్టెంబరు 30,ప్రభాతవార్త:** శేష జీవితాన్ని మంచి ఆరోగ్యంతో ఆనందంగా గడపాలని, రిటైర్డ్ పోలీసులు అందించిన సేవలు చిరస్మరణీయమని పోలీస్ కమిషనర్ రాజశేఖర బాబు పేర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లా,నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి, కర్తవ్య నిర్వహణలో చిత్తశుద్ధి,అంకిత భావంతో పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు విశిష్టసేవలందించి సోమవారం పదవీ విరమణ చేయనున్న సెలురుకు పోలీసు అధికారులను పోలీస్ కమిషనర్ ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో డిసిపి కృష్ణమూర్తి నాయుడు,ఏఆర్ఏపిసి డి.ప్రసాద రావు, ఎన్టీఆర్ జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.సోమయ్య, అసోసియేషన్ సంఘ సభ్యులు,అధికారులు ,సిపిఒ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**పోలీస్ కమిషనరేట్ పరిధిలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ :** నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రజా జీవనానికి ప్రజలు ఇబ్బందులు లేకుండా, శాంతిభద్రతలకు విఘాతం కల్గకుండా ఉండేందుకు,



రాజశేఖరబాబు,డిసిపి గౌతమి పాలి తదితరులు పదవీ విరమణ చేసిన అధికారులను అభినందించి పోలీస్ మర్యాదలతో శాలువాలతో సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా సిపి రాజశేఖరబాబు మాట్లాడుతూ సుదీర్ఘకాలం పాటు క్రమశిక్షణతో భాధ్యతాయుతంగా విధులు నిర్వహించి, పదవీ విరమణ పొందడం అభినంద నీయమన్నారు. అన్ని రోజులు చట్టాలకను గుణంగా విధులు నిర్వహించిన మనమంతా ఒకే పోలీసు కుటుంబమని, పోలీసు డిపార్ట్‌మెంట్‌లో ప్రజాసేవ సమయం,శక్తి అన్ని వినియోగించినందుకు డిపార్ట్ మెంట్ తరపున ఈ సందర్భంగా ఆయన ఎటువంటి అవాంఛనీయ సంఘటన లకు తావు లేకుండా ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా, శాంతిభద్రతలను పరిరక్షించడానికి అక్టోబరు 1 నుండి 92 రోజుల పాటు నగర పరిధిలో పోలీస్ యాక్ట్‌ను అమలు చేయనున్నట్లు సిపి రాజశేఖరబాబు వెల్లడించారు. ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉన్న సమయంలో కమీషరేట్ పరిధిలో ఎటువంటి సభలు, సమావేశాలు,ఊరేగింపులు, నిరసన,ధర్నా కార్యక్రమాలను పోలీస్ వారి ముందస్తు అనుమతి లేకుండా నిర్వహించరాదని, నిషేధాజ్ఞలు అతిక్రమిం చి నిర్వహిస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

# ప్రభుత్వ వైద్యశాలలో పేదలకు మెరుగైన నాణ్యమైన వైద్యం అందించాలి

## - ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** నిరుపేదలకు మెరుగైన, నాణ్యమైన వైద్యం అందించటం ప్రభుత్వ వైద్యశాల ప్రధాన లక్ష్యం కావాలని అందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వవైద్యశాలలో ఆసుపత్రి అభివృద్ధికమిటి చైర్మన్‌గా రాజగోపాల్ సోమవారం తొలి సమావేశం నిర్వహించారు.



ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు అన్నిస్థాయిల్లో మంచి సేవలు అందించటం ప్రభుత్వ యంత్రాంగ బాధ్యత అని అన్నారు. ఆసుపత్రి అభివృద్ధికి ఆయన దిశా నిర్దేశనంచేస్తూ ప్రసంగించారు. వైద్యశాల ఇన్‌ఛార్జి డిప్యూటి సివిల్ సర్జన్ డాక్టర్ హరీష్ మెంబర్ కన్వీనర్ హోదాలో అజెండా వివరాలను కమిటీకి నివేదించారు. సమావేశంలో మాజీ ఆసుపత్రి కమిటి అధ్యక్షురాలు, నూతన కమిటి సభ్యురాలు యలమంచిలి వెంకటలక్ష్మి, సభ్యులు పద్మనాభుని కుటుంబరావు, గుడిసే నాగేశ్వరరావు, టిడిపి పట్టణ కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

**దివంగత బిజెపి నేత జనార్ధనరావుకు ఘన నివాళి:** దివంగత బిజెపి నాయకులు సంకా జనార్ధనరావు 95వ జన్మదినం సందర్భంగా ఆయన కుమారులు సంకా వెంకట్రావు, సంకా భాస్కరరావు తమ తండ్రి జ్ఞాపకార్థం సోమవారం అన్నక్యాంటీన్‌లో భోజనాలను వితరణగా అందించారు. స్థానిక ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ తొలుత జనార్ధనరావు చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భోజనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించగా కార్యక్రమంలో మాజీ యార్డు చైర్మన్ కట్టా వెంకటనరసింహారావు, పట్టణ టిడిపి కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, సంకా సోదరులు పాల్గొన్నారు.

**విద్యతోపాటు క్రమశిక్షణ అవసరం:** విద్యార్థులకు విద్యాభ్యాసంతోపాటు క్రమశిక్షణ అవసరమని స్థానిక ఎంఎల్‌ఏ రాజగోపాల్ అన్నారు. పట్టణంలోని లిటిల్ ఏంజిల్స్ పబ్లిక్ స్కూలులో సోమవారం నిర్వహించిన మహావందనం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.

# రామచంద్రాపురం ఎన్‌హెచ్ మలుపులో పొంచిన ప్రమాదాలు

**ఎ కొండూరు, సెప్టెంబరు 30, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం తిరువూరు జాతీయ రహదారి-30పై ఎ కొండూరు మండలం రామచంద్రాపురం ప్రమాదకర మలుపులో తరచూ వాహనాల రద్దీ వల్ల ట్రాఫిక్ సమస్య పెరిగిపోతుండడంతో విజయవాడ మైలవరం తిరువూరు భద్రాచలం వెళ్లే ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ జాతీయ రహదారి మలుపు విస్తరణలో పనులు దశాబ్దకాలంగా ఎన్‌హెచ్ అధికారులు పూర్తిచేయకపోవడంతో ఈ మలుపులో పెద్ద పెద్ద వాహనాలు హెవీ మిషనరీ వైజాక్ చెన్నై గుజరాత్ తదితర ప్రాంతాలకు వెళుతుండడంతో ఈ



ప్రమాదకర మలుపులో పెద్దపెద్ద గోతులు ఏర్పడడంతో ముఖ్యంగా రాత్రిపూట వాహనదారులు, ద్విచక్రచోదకులు గుంతల్లో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. జాతీయ రహదారిలో ప్రయాణం సులభతరం కాకపోవడం ఈ మలుపులో గంటల తరబడి వాహనాలు నిలిచి పోవడంతో సకాలంలో గమ్యానికి చేరుకోలేకపోతున్నామని పలువురు ఉద్యోగులు వ్యాపారులు విద్యార్థులు సోమవారం ఆందోళన చెందారు. ఈ జాతీయ రహదారి గుండా విజయవాడ వైజాగ్ విజయనగరం గుంటూరు ప్రాంతాల్లో జరిగే ఇంటర్వ్యూలకు పరీక్షలకు వెళ్లే నిరుద్యోగులు సకాలంలో ఆయా సెంటర్లకు చేరుకోలేక ఇంటరూ వ్యూలకు సైతం వెళ్లలేకపోతుండడంతో ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నామని ఇకనైనా ఈ జాతీయ రహదారి-30పై రామచంద్రాపురం మలుపులో విస్తరణ పనులు పూర్తిచేసి మలుపును తొలగించి పెద్దపెద్ద గుంతలు పూడ్చాలని బాడవ టోల్‌ప్లాజా అధికారులకు ఎన్‌హెచ్-30 విజయవాడ అధికారులను ప్రజలు కోరుతున్నారు.

# మండలానికి రూ.3.96కోట్లు ఆర్థికసంఘ నిధులు

**ఎ కొండూరు, సెప్టెంబరు 30, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం విడుదల చేసిన నిధులను తాగునీరు పారిశుధ్యం పనులకు 30శాతం శానిటేషన్, మిగతా 40శాతం వీధి దీపాలు పారిశుధ్య కార్మికులకు ఖర్చు చేయాల్సి మండలంలోని ఎ కొండూరు గ్రామ పంచాయతీ రూ.3.31లక్షలు, చీమలపాడు గ్రామ పంచాయతీకి రూ.3.54లక్షలు, కంభంపాడు గ్రామ పంచాయతీకి రూ.5.27లక్షలు కృష్ణారావుపాలెంకు రూ.1.51లక్ష, మాధవరం గ్రామ పంచాయతీకి రూ.2.33లక్షలు, రామచంద్రాపురం గ్రామ పంచాయతీకి రూ.2.68 లక్షలు, పోలిశెట్టిపాడు గ్రామపంచాయతీకి రూ.2.22 లక్షలు రేపూడి గ్రామ పంచాయతీకి రూ.2.74లక్షలు వల్లంపట్లకు రూ.1.23లక్షలు రేపూడి తండాకు రూ.1.16 లక్ష పెద్ద తండాకు రూ.62వేలు, మత్రియా తండాకు రూ.70వేలు, మారేపల్లికి రూ.1.25లక్షలు కుమ్మరికుంట్లకు రూ.1.29లక్ష కేశాతండాకు రూ.1.16లక్ష కోడూరుకు రూ.3.69లక్షలు జీళ్లకుంటకు రూ.92వేలు, గోపాలపురంకు రూ.1.15లక్ష గొల్లమండల తండాకు రూ.69వేలు, ఎ కొండూరు తండాకు రూ.1.46లక్ష గ్రామ పంచాయతీలకు కలిపి మొత్తం 3.96 కోట్లు గ్రామ పంచాయతీలకు కేటాయించినట్లు ఎంపిడివో రవికాంత్ తెలిపారు.

# జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేద్దాం : జనసేన నేత సామినేని ఉదయభాను

జగ్గయ్యపేట, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త : జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేద్దామంటూ జనసేన నేత, మాజీ ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. సోమవారం పట్టణంలోని ఆయన నివాసానికి నియోజకవర్గం లోని పలు ప్రాంతాల నుండి జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి ఉదయ భానును అభినందిస్తూ సత్కరించారు.



పలు గ్రామాలకు చెందిన నాయకులు జనసేన పార్టీలో చేరగా వారిని పార్టీ కండువాలతో ఉదయభాను స్వాగతించారు. ఈసందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ పార్టీని పూర్తిస్థాయి లో పటిష్టపర్చేందుకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో కృషిచెయ్యాల్సి ఉందన్నారు. కాగా మాజీ కౌన్సిలర్, వైశ్యరత్న బిరుదాంకితులు చారుగుండ్ల కొండ, మాజీ శ్రీచంద్రమౌళీశ్వరస్వామి దేవస్థాన కమిటి చైర్మన్ గెల్లా పూర్ణచంద్రరావు ఉదయభాను సమక్షంలో జనసేన పార్టీలో చేరారు.

# విజయవాడ వార్త

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 15 ఫిర్యాదులు

**విజయవాడ కార్పొరేషన్,సెప్టెంబరు 30,ప్రభాతవార్త :** నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ రూంలో సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 15 ఫిర్యాదులు అందాయని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. వచ్చిన ప్రతి ఫిర్యాదును ఖచ్చితంగా పరిష్కరించేటట్లు చూసుకోవాలని,అవసరమైతే ఇతర శాఖల సమన్వయంతో పరిష్కరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. సచివాలయం స్థాయిలో ప్రతి సచివాలయంలో సెక్రటరీ సెలవు పెట్టిన, ఇన్ఛార్జి సెక్రటరీని ఏర్పాటు చేసి ప్రజలు తీసుకొచ్చిన ప్రతి ఫిర్యాదును పరిష్కరించేటట్లు చర్యలు తీసుకొని సచివాలయం స్థాయిలో కూడ ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేస్తూ, సంతృప్తికరమైన పరిష్కారం ఇచ్చిన తర్వాతే ఆ ఫిర్యాదును ఆన్‌లైన్‌లో క్లోజ్ చేస్తున్నామన్నారు. ప్రజా ఫిర్యాదుల వేదికలో అనధికారిక ఆక్రమణలు,డ్వాక్రా సంఘాల సమస్య, రోడ్లు,డ్రైనేజీల సమస్యలపై ఫిర్యాదులను అందుకున్నామన్నారు. వాటికి సంతృప్తికరమైన పరిష్కారాన్ని అందించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ వేదికలో పట్టణ ప్రణాళికకు చెందినవి -10,ఇంజనీరింగ్-3,రెవిన్యూ,యుసిడి సంబంధిత ఒక ఫిర్యాదును అందుకున్నారు.



# పిర్యాదులపై సత్వరమే చర్యలు తీసుకోవాలి : సిపి

**విజయవాడ క్రైం,సెప్టెంబరు 30,ప్రభాతవార్త :** పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పోలీసు అధికారులు 78 ఫిర్యాదులను అందుకున్నారు. ఉదయం 10 గంటల నుండి 1 గంట వరకు జరిగిన ఈ పరిష్కార వేదికలో నగదు లావాదేవీలకు సంబంధించి-16,భార్యాభర్తల,కుటుంబ కలహాలకు చెందినవి-15,భూవివాదాలకు సంబంధించినవి-2, వివిధ మోసాలకు సంబంధించినవి 18,దొంగతనాలకు సంబంధించినవి-8,చోరీలకు సంబంధించి-6 ,ఇతర చిన్న చిన్న వివాదాలు సమస్యలు,సంఘటనలకు సంబంధించి-13 ఫిర్యాదులను అందుకున్నారు. ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు ఆదేశాల మేరకు డిసిపిలు



ఏబిటిఎస్ ఉదయరాణి,ఎం.కృష్ణమూర్తి నాయుడు,క్రైం ఏడిసిపి ఎం.రాజారావులు ఈ వేదికను నిర్వహించారు. దివ్యాంగులు,వృద్ధుల వద్దకు నేరుగా వెళ్ళి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఫోన్ ద్వారా సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓలతో మాట్లాడి సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

# గాంధీజయంతి రోజున కబేళా,చేపల మార్కెట్లు, మాంసం దుకాణాలకు సెలవు

**విజయవాడ కార్పొరేషన్,సెప్టెంబరు 30,ప్రభాతవార్త :** అక్టోబరు 2,గాంధీజయంతి సందర్భంగా విజయవాడ నగరపాలక సంస్థ కమీషనర్ ధ్యానచంద్ర ఉత్తర్వుల మేరకు నగరంలో ఉన్న కబేళాకు సెలవు ప్రకటించారు. బుధవారం రాత్రి నుండి కబేళాలో ఎటువంటి జంతువులను వధించుటకు అనుమతి లేదుప.నగరంలో ఉన్న అన్ని చికెన్ షాపులు,మటన్ షాపులు,చేపల మార్కెట్లు అన్ని కూడ తెరవడానికి అనుమతి లేదని ఆయన స్పష్టం చేశారు. ఎవరైనా అనుమతి లేకుండా జీవాలనను వధించినా,షాపులను తెరిచి యుంచి మటన్,చికెన్,చేపలను అమ్మితే చట్ట ప్రకారం వారిపై చర్యలు తీసుకుంటామని కమీషనర్ ఆదేశించారు.

# మధ్యాహ్న భోజన కార్మికులు పై రాజకీయ కక్ష సాధింపు తగదు

**నందిగామ సెప్టెంబరు 30 ప్రభాతవార్త:** తొలగించిన మధ్యాహ్న భోజన కార్మికులను ప్రభుత్వంవెంటనే విధులకు తీసుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కే గోపాల్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కే గోపాల్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం కార్మికులు గత 23 సంవత్సరాలుగా ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ, హైస్కూల్లో విద్యార్థినీ విద్యార్థులకు ప్రభుత్వ మెనూ ప్రకారం ఆహారాన్ని వండిపెడుతున్నారు. వీరంతా బడుగు, బలహీన వర్గాలకు చెందిన మహిళలే, కూరగాయలు, నిత్యావసర సరుకుల ధరలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. మౌలిక సదుపాయాలు సక్రమంగా లేకపోయినా ప్రభుత్వం నుంచి బిల్లులు సకాలంలో రాకపోయినా వారు అప్పులు తెచ్చి ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతూ వంట చేసి పెడుతున్నారు. అనేక సంవత్సరాలుగా వీరంతాదీనినే నమ్ముకుని జీవిస్తున్నారు. అయితే నూతన ప్రభుత్వం వచ్చిన తర్వాతే నందిగామ రెవెన్యూ డివిజన్ పరిధిలోని వివిధ మండాలాల్లో ప్రస్తుతం పనిచేస్తున్న మధ్యాహ్న భోజన పథకం కార్మికులను శానిటేషన్ పర్కర్లను వాచ్మెన్లను పని నుండి బలవంతంగా తొలగిస్తున్నారు. వారు తమ విదులను సక్రమంగా నిర్వహిస్తున్నప్పటికీ వారిపై ఎలాంటి రిమార్కులు లేకపోయినప్పటికీ అనేక సంవత్సరాలుగా ఇబ్బందులకోర్చి పని చేస్తున్న కార్మికులను రాజకీయ కారణాలతో




తొలగిస్తున్నారు. ఇప్పటికే నందిగామ రెవెన్యూ డివిజన్ పరిధిలోని నందిగామ మండలం లింగాలపాడు జిల్లా పరిషత్ ఎంపీపీ స్కూల్లో 23 సంవత్సరాలుగా పనిచేస్తున్న నలుగురు మధ్యాహ్న భోజన పథకం కార్మికులు, ముగ్గురు శానిటేషన్ వర్కర్లను అప్పర్ ప్రైమరీ స్కూల్లో ఇద్దరిని చందర్లపాడు మండలం ముప్పాళ్ల యంపియుపి స్కూల్లో ఇద్దరిని పెనుగంచిప్రోలు మండలం సుబ్బాయగూడెం. యంపిపి స్కూల్లో ఇద్దరిని అనిగండ్లపాడు జిల్లా పరిషత్ స్కూల్లో నలుగురిని వీరులపాడు మండలం జుజ్జూరు జిల్లా పరిషత్ హైస్కూల్ ముగ్గురు మధ్యాహ్న పథకం కార్మికులు , ఒక వాచ్మెన్ను అక్రమంగా తొలగించారు. ఇంకా అనేక చోట్ల తొలగిస్తామని అధికార పార్టీ నాయకులు బెదిరిస్తున్నారని ఇది సరైన పద్దతి కాదని గోపల హెచ్చరించారు. ఈ కార్మికులందరూ పేద దళిత వర్గాలకు చెందినవారే. అనేక సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న వీరిని తొలగించడం సమంజసం కాదు. అక్కడక్కడా అధికారులు కూడా రాజకీయ నాయకుల ఒత్తిడులకు లొంగి కార్మికులను తొలగించడం అన్యానం, కావున ప్రస్తుతం పనిచేస్తున్న వారెవరినీ రాజకీయ కారణాలతో తొలగించకుండా యథాతథంగా కొనసాగించేలా తమరు ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేయుచున్నాము. ఇదే పద్దతి కొనసాగితే కార్మికులందరినీ ఐక్యం చేసి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు కూడా సిద్దమవుతామని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు గోపి నాయక్, మధ్యాహ్నాం భోజన కార్మికులు వేల్పుల ఏసోబు కళావతి, సత్యవతి పుల్లయ్య శ్యామ్ ప్రసాద్ కార్మికులు పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్‌కు రూ.7.86లక్షల చెక్కును అందజేసిన కెఎం షకీల్

**అమరావతి, సెప్టెంబరు 30, ప్రభాతవార్త :** తుఫాన్ వరద బీభత్స బాధితులను ఆదుకునేందుకు మానవతాదృక్పదంతో రాష్ట్ర విద్య, ఐటిశాఖల మంత్రి నారా లోకేష్‌బాబును అనంతపురంకు చెందిన కెఎం షకీల్ సఫీ నేతృత్వంలో రాష్ట్ర ఐటి మంత్రి నారా లోకేష్‌బాబును ఉండవల్లి నివాసంలో కలిశారు. ఎపిస్టేట్ వక్ఫ్ ఇనిస్టిట్యూషన్స్, ముతవల్లీస్ అండ్ మేనేజింగ్ కమిటీస్ వెల్ఫేర్ అసోసియేషన్ పెనుగొండ దర్గా తాజ్‌బాబా అతా నిజాముద్దీన్ నిజామీషాతాజ్ ఖాదరీ బాబా నిజాంబాబా రాష్ట్ర



తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీ ఎస్ఎం ఫైజాన్ తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎం సల్మాన్ తెలుగుదేశం పార్టీ నాయకులు వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు షకీల్ షఫీతో కలిసి రూ.7.86 లక్షల విరాళం చెక్కును మంత్రి నారా లోకేష్‌బాబుకు అందచేసినట్లు ఎస్ఎం ఫైజాన్ సోమవారం మీడియాకు తెలిపారు. విపత్తుల్లో, కష్టాల్లో ఉన్న బాధితులకు మానవతాదృక్పదంతో తమ వంతు సాయం విరాళం అందించిన దాతలకు మంత్రి నారా లోకేష్‌బాబు కృతజ్ఞతలు తెలిపారని ఎస్ఎం ఫైజాన్ ఎస్ఎం సల్మాన్ మీడియాకు తెలిపారు.

# శాంసంగ్ గెలాక్సీ ఎస్24 ఎఫ్‌ఇ విడుదల

**విజయవాడ, సెప్టెంబర్ 30, ప్రభాత'వార్త' :** గెలాక్సీ ఎస్ 24 ఎఫ్‌ఇని విడుదల చేసినట్లు శాంసంగ్ ప్రతినిథులు ప్రకటించారు. ఏఐ యొక్క ఫోటో అసిస్ట్ ఫీచర్లద్వారా ఆధారితమైన మెరుగైన సెటప్‌ను ప్రదర్శిస్తుందన్నారు. 6.7 అంగుళాల డైనమిక్ అమోల్డ్ 2 ఎక్స్ డిస్‌ప్లే, దీర్ఘకాఇక పనితీరు అందించే 4,700 ఎంఎహెచ్ బ్యాటరీ, శక్తివంతమైన ఎక్సినోస్ 2400 సిరీస్ చిప్‌సెట్‌తో ప్రయాణంలో గేమింగ్‌కోసం సరైన పరికరంగా నిలుస్తుందన్నారు. బ్లూ, గ్రాఫైట్, మింట్ ఆన్ అనేమూడు రంగుల్లో లభించే ఈ ఫోన్ ప్రీ బుకింగ్స్ ఈనెల 27 ప్రారంభించామన్నారు.

# అమేజాన్‌గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్లో 9,500 పైగా ఉత్పత్తులు

**విజయవాడ, సెప్టెంబర్ 30, ప్రభాత'వార్త' :** అమేజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2024 సందర్భంగా అమేజాన్ యొక్క సెల్లర్ ప్రోగ్రామ్‌లు కరిగర్, సహిలీ, లోకల్‌షాప్స్, లాంచ్‌ప్యాడ్‌లో భాగమైన ఎస్ఎంబిల ద్వారా 9,500 పైగా కంటే ఎక్కువ కొత్త ఉత్పత్తులు ఆవిష్కరించామని అమేజాన్ ప్రతినిథులు ప్రకటించారు. ఆల్పినో, పూల్, ఆజోల్,చ తాజా క్రాఫ్ట్, ఇతర బ్రాండ్లు అమేజాన్ డాట్‌ఇన్‌లో తమ ప్రత్యేకమైన ఉత్పత్తులను ప్రదర్శిస్తాయన్నారు. భారతదేశంలోని 100 శాతం సేవచేయదగ్గ పిన్‌కోడ్లతో వినియోగదారులను ఇవి చేరుకుంటాయని, ఇల్లు, వంటగది, కిరాణా, దుస్తులు, మరిన్ని విభాగాల్లో 16 లక్షల మంది విక్రేతల నుండి కోట్లాది ఉత్పత్తులను అమేజాన్ డాట్‌ఇన్ అందిస్తుందన్నారు.

# అమేజాన్‌లో ఎన్ గొల్లరాధమ్మ స్ఫూర్తిదాయక ప్రయాణం

**విజయవాడ, సెప్టెంబర్ 30, ప్రభాత'వార్త' :** లక్షలాది కస్టమర్లకు వేగంగా, నమ్మకమైన డెలివరీలందించే వందల వేలమంది అమేజాన్ ఉద్యోగులు, సహచరులు, భాగస్వాముల అంకితభావమే కారణమని వారిలో కళ్యాణదుర్గానికి చెందిన 23ఏళ్ళ వినికిడి లోపమున్న భాగస్వామి ఎన్ గొల్ల రాధమ్మ ప్రయాణం స్ఫూర్తిదాయమని అమేజాన్ ప్రతినిథులు ప్రకటించారు. అసోసియేట్‌గా విధుల్లో చేరిన రాధమ్మ హార్డ్‌ఆఫ్ హియరింగ్ భాగస్వాములకు వారి విధులను నిర్వహించేలా చేయడంలో సహాయపడేందుకు కోచ్, మెంటర్‌గా అదనపు బాధ్యతలు చేపట్టి అనేక సవాళ్లను అధిగమించి కష్టపడి పనిచేయడం ఆమె విజయానికి కీలకమన్నారు.

# జాతీయ బిపి స్క్రీనింగ్ ఆవిష్కరణ

**విజయవాడ, సెప్టెంబర్ 30, ప్రభాత'వార్త' :** గ్లెన్‌మార్క్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ టెక్‌చార్జ్ 18 ప్రచారాన్ని గేట్‌వే ఆఫ్ ఇండియా వద్ద ప్రారంభించినట్లు సంస్థ ప్రతినిథులు ప్రకటించారు. హైపర్‌టెన్షన్‌పై అవగాహనకు చేపట్టిన ఈ ప్రచారం ప్రతి ఒక్కరూ 18 ఏళ్ల వయసు నుండి రక్తపోటును పరిశీలించుకోవాల్సిన ప్రాధాన్యాన్ని నొక్కి చెబుతుందన్నారు. ద అసోసియేషన్ ఆఫ్ పిజీషియన్స్ ఆఫ్ ఇండియా టెక్‌చార్జ్ ఎట్18 - బిపి స్క్రీనింగ్‌డే కార్యక్రమాన్ని ప్రతినెలా 18వ తేదీన నిర్వహించాలని నిర్ణయించామన్నారు. వివిధ ప్లాట్‌ఫారాల్లో దాదాపు లక్షమందికి పైగా వైద్యరంగ నిపుణులకు చేరిందని, 10 కోట్ల మంది భారతీయులకు రక్తపోటుపై అవగాహన కల్పించాలని తాము లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

# నాకు తగు న్యాయం చేయండి మహాప్రభో

**కంచికచర్ల సెప్టెంబరు 30 ప్రభాతవార్త:** కంచికచర్లన మండల పరిధిలోని గొట్టుముక్కల గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు కారణంగా వరద ముంపు కు గురై బీసీ కాలనీ లంబాడితండా పలు ఇళ్లల్లో వరద ముంపుకు గురయినాయి. బీసీ కాలనీలో పాలెపు పూర్ణచంద్రరావు వారి సరిహద్దు గోడ వరదకు కూలిపోయింది. గ్రామ ఇంచార్జ్ వీఆర్వోకి ఫిర్యాదు చేస్తే వచ్చి అంత పరిశీలించారు ఫోటోలు తీసుకొని మొట్టమొదట జరిగినది . అధికారులు అర్జీ పెట్టామన్నారు. ఆ అర్జీ స్వయంగా వరదల్లో నష్టపోయిన పాలెపు పూర్ణచంద్రరావు స్వయంగా కంచికచర్ల మండలం తహసీల్దార్‌కి అర్జీ ఇవ్వటం జరిగింది. తాహసిల్దార్మీకు తగు న్యాయం చేస్తామని హీమి ఇవ్వడంజరిగినది. కానీ గ్రామంలో ముంపుకు గురైన 150 కుటుంబాలకు నిత్యవసర సరుకులు ఇచ్చారే కానీ,ఇంతవరకు అర్జీదారుడుకి న్యాయం చేయలేదని అర్జిదారుడు మీడియా వద్ద వాపోయాడు. ఇప్పటికైనా తగు న్యాయం చేయాలని అర్జీదారుడు అధికారులను మీడియా పరంగా వేడుకుంటున్నారు.




# ఇన్వైట్ యువర్ కమీషనర్ కార్యక్రమం

**విజయవాడ కార్పొరేషన్,సెప్టెంబరు 30,ప్రభాతవార్త:** స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా ఇన్వైట్ యువర్ కమీషనర్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. విజయవాడ నగరపాలక సంస్థ సోమవారం,ఈ విషయాన్ని ఒక పోస్టర్ దావరా సామాజిక మాధ్యమం ద్వారా తెలియపర్చారు. ఇందులో భాగంగా ప్రజలు వారు చేస్తున్న స్వచ్ఛత కార్యక్రమాలు అనగా ఇంటి వద్దనే ఎరువులు తయారుచేయడం(హోం కంపోస్టింగ్),ఆర్ఆర్ఆర్,టెర్రస్ గార్డెన్,విజయవాడ స్వచ్ఛతలో పాలు పంచుకోవడం వంటి అంశాలతో విజయవాడ నగరపాలక సంస్థ వారు విడుదల చేసిన పోస్టర్‌లో ఉన్న క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి వారు చేసిన స్వచ్ఛత కార్యక్రమాలను అందులో జతపర్చాల్సి ఉంటుంది. నగరపాలక సంస్థ కమీషనర్ ధ్యానచంద్ర ఉత్తమ కార్యక్రమాన్ని ఎంపిక చేసి వారి వద్దకు వెళ్ళి,వారు చేసిన పనిని ప్రశంసించడమే కాకుండా ఒక బహుమతిని అందిస్తారని కార్పొరేషన్ అధికారులు సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# డా కలశనాయుడుకు ఆసియా ఐకాన్ అవార్డ్

**విజయవాడ, సెప్టెంబర్ 30, ప్రభాత'వార్త' :** శ్రీలంక ప్రభుత్వం ఈనెల 26, 27 తేదీల్లో కొలబోలో జరిగిన ఆసియా ఐకాన్ 2024 అవార్డును డా కలశనాయుడుకు అందించారు. కొలంబో గవర్నర్ సెంథిల్ తండమాన్ సమక్షంలో ఈ అవార్డును డా కలశనాయుడు అందుకున్నారు. దేశం సరిహద్దులు దాటటి ఖండాలకు పాకిన డా కలశనాయుడు మేడపురెడ్డి 11 సంవత్సరాల చిరుప్రాయంలోనే ఈ అవార్డును సాధించడమే కాక సమాజసేవ, ప్రపంచంలోని ఏ అంశంపైన అయినా అనర్గళంగా ప్రసంగించ గల అపర మేథావి, ఏకాసంథాగ్రాహి, ఆమె మేథాసంపత్తిని ప్రపంచమేథావులు సైతం భళా అంటూ ప్రసంసించారు. అంత చిన్న వయస్సులోనే డాక్టరేట్ ను సాధించారు. ఈ సన్మాన కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా శ్రీలంక విదేశాంగ మంత్రి తారల బాలసూర్య, యువజన శాఖ మంత్రి రోహన దిశాన్నాయకే పాల్గొన్నారు.



# రేపాక రఘునందన్‌కు ఘనసన్మానం

**తిరువూరు, సెప్టెంబరు 30, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా అభ్యుదయ రచయితల సంఘం కార్యదర్శి రేపాక రఘునందన్‌ను ఆదివారం అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఘనంగా సన్మానించారు. కృష్ణాజిల్లా రచయితల సంఘం 16వ మహాసభ ఆధ్వర్యంలో ప్రపథమ తెలుగు మహాసభల రూపకర్త మాజీమంత్రి కీర్తిశేషులు మండలి వెంకటకృష్ణారావు స్మృత్యర్థం ప్రకతి వైపరిత్యాలు అనే అంశంపై అవనిగడ్డలో నిర్వహించిన కవి సమ్మేళనంలో పాల్గొని కవితా పఠనం చేసిన రఘునందన్‌ను ఘనంగా సన్మానించారు.



MN 6 PAGE-GNT:MN 6 PAGE-GNT 01/01/01 6:45 AM Page 1



# పట్టభద్రుల ఓటర్ల నమోదు ప్రక్రియను వినియోగించుకోండి : మాజీ మంత్రి ఆలపాటి

**తెనాలి, సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త) :** కృష్ణ, గుంటూరు జిల్లాల పట్టభద్రులందరూ ఓటు నమోదు ప్రక్రియను వినియోగించుకోవాలని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం పట్టభద్రుల ఓటర్ల నమోదు ప్రక్రియ ప్రారంభమైన నేపధ్యంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మండల తహశీల్దార్ కార్యాలయానికి వెళ్ళి ఓటర్ల నమోదు ప్రక్రియలో తహశీల్దార్ కె.వి.గోపాలకృష్ణమూర్తితో పలు అంశాలు చర్చించారు. మండల తహశీల్దార్ కె.వి.గోపాలకృష్ణ ఓటర్ల నమోదు ప్రక్రియపై తమకు వచ్చిన కార్యచరణ వివరాలను తెలియజేశారు. సక్రమంగా ఓటర్ల నమోదు ప్రక్రియ జరిగేందుకు తన వంతుగా కృషి చేస్తానన్నారు. అనంతరం మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మున్సిపల్ కార్యాలయానికి వెళ్ళి కమీషనర్ బి.శేషన్నను కలిశారు. 2025మార్చిలో నిర్వహించే కృష్ణ, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎన్నికల ప్రక్రియలో ఓటర్ల నమోదు కార్యచరణ నవంబర్ ఆరవ తేది వరకు కొసాగుతుంది. ఆన్లైన్ ద్వారా ఆఫ్లైన్ ద్వారా 2021నాటికి డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరు ఓటరుగా తమ పేరును నమోదు చేయించుకునే అవకాశాన్ని వినియోగించుకునేందుకు తగు విధంగా సహకరిస్తామని కమీషనర్



బి.శేషన్న అన్నారు. అనంతరం మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ 100రోజుల పాలనలో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా స్పష్టమైన విధానాలతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో కృష్ణ, గుంటూరు జిల్లాల పట్టభద్రుల అభ్యర్థిగా కూటమి నాయకత్వం తనకు అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్‌కు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కు, మాజీ మంత్రి ఆలపాటి ధన్యవాదాలు తెలిపారు. పట్టభద్రుల ఓటర్ల నమోదు ప్రక్రియ సక్రమంగా కొనసాగేలా అధికారులు తమ వంతు సహకరించనున్నట్లు తెలిపారు. సకాలంలో అర్హత కలిగిన పట్టభద్రు లందరు ఓటర్లుగా నమోదు చేయించుకోవలసిన ఆవశ్యకతను ఆలపాటి వివరించారు.కృష్ణ, గుంటూరు జిల్లాల పరిధిలో 33నియోజకవర్గాల్లో పట్టభద్రులు గత ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటు వేసినా, తిరిగి కొత్తగా ఓటు నమోదు చేయించుకోవాల్సిన అవసరం తప్పనిసరి అని, ఇది గమనించి ఓటర్ల నమోదు ప్రక్రియను వినియోగించుకోవాలన్నారు. ఆలపాటి వెంకట తెలుగుదేశం పార్టీ నాయకులు మహ్మద్ ఖుద్దూస్, జొన్నాదుల మహేష్, సుంకర హరికృష్ణ, కంచర్ల ఏడుకొండలు, పణిదపు దుర్గ, అన్నం పిన్నారావు, కౌన్సిలర్లు వసువులేటి త్రిమూర్తులు, దేసు యుగంధర్, బ్రహ్మేశ్వరరావు, బోయపాటి అరుణ, కె.రమాదేవి, పార్టీలోని వివిధ స్థాయి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ముగిసిన రాష్ట్రస్థాయి క్రీడాపోటీలు

**వినుకొండ,సెప్టెంబర్30,ప్రభాతవార్త:** పట్టణంలోని లయోలా హై స్కూల్ నందు జరుగుతున్న ఫుట్బాల్ టోర్నమెంట్ పోటీలు సోమవారం ముగిశాయి. విజేతలకు స్థానిక ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు చేతుల మీదుగా బహుమతి ప్రధాన కార్యక్రమం



జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు మాట్లాడుతూ క్రీడలు వల్ల శారీరక, మానసిక ఉల్లాసం ఏర్పడుతుందన్నారు. గెలుపోటములను నిమిత్తం లేకుండా క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలన్నారు. అనంతరం బహుమతులు అందజేశారు. బాలుర విభాగంలో ప్రథమ, ద్వితీయ స్థానాలు వైజాగ్, అనంతరం జిల్లా జట్టు కైవసం చేసుకున్నాయి. బాలికల విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు కడప, అనంతరం, చిత్తూరు జిల్లాలు గెలుపొందాయి. వీరితోపాటు బెస్ట్ ప్లేయర్స్, బెస్ట్ గోల్ కీపర్‌గా నిలిచిన క్రీడాకారులకు మెమొంటోలు, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో లయోలా కరస్పాండెంట్ ఫాదర్ జా్ఞనదేవ్, హెచ్ఎం రవి ఫాదర్, జనసేన నాయకులు నాగశ్రీనురాయల్, స్కూల్ గేమ్స్ సెక్రటరీ సురేష్, టోర్నమెంట్ అబ్జర్వర్ ప్రభాకర్, పీడీలు చిరంజీవి, రాధాకృష్ణమూర్తి, యలమంద, కె. రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారాన్ని తీసుకోవడం ద్వారా ఎన్నో మంచి ప్రయోజనాలు : ఎమ్మెల్యే కన్నా

సత్తెనపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త : చిన్న పిల్లలు, స్త్రీలలో విషకాహార లోపాన్ని నివారించడానికి, ప్రతి ఒక్కరికీ ఆరోగ్యం, పోషకాహారాన్ని అందించడానికి సమాజంలో చైతన్యం, ప్రజల



భాగస్వామ్యంతో ఆహారపు అలవాట్ల గురించి సోమవారం అవగాహన కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌష్టికాహారాన్ని పిల్లలు, పెద్దలు తీసుకోవడం ద్వారా ఎన్నో మంచి ప్రయోజనాలు ఉంటాయన్నారు. మనం తినే ఆహారం మన ఆరోగ్యంపై ఆధారపడి ఉంటుందని, సంపూర్ణ ఆరోగ్యానికి పౌష్టికాహారం ఎంతో అవసరమన్నారు. పౌష్టికాహారం దీర్ఘకాలిక వ్యాధుల నుండి మనలను రక్షిస్తుందన్నారు. మనం ఆరోగ్యంగా ఉండాలంటే సమతుల ఆహారం తీసుకోవాలన్నారు. వయస్సుకు తగిన విధంగా ఆహారాన్ని తీసుకోవాలని శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సత్తెనపల్లి ఎక్సైజ్ సిఐగా విజయ్‌కుమార్

**సత్తెనపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :** సత్తెనపల్లి ఎక్సైజ్ సి.ఐ.గా విజయ్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. గుంటూరు వన్‌టౌన్ నుంచి సత్తెనపల్లికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మద్యం పాలసీని సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు అక్రమ మద్యం, గంజాయిని అరికట్టడానికి తన విధి నిర్వహణలో అంకితభావంతో పని చేస్తానన్నారు. ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.



# సమాజ సేవ చేయాలనుకునే వారికి నియోజకవర్గాలు అడ్డంకి కాదు : మంచాల రమేష్

**సత్తెనపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :** సమాజ సేవ చేయాలనుకునే వారికి నియోజకవర్గాలు అడ్డంకి కాదని, ఏ నియోజకవర్గంలో అయినా మంచి సేవా కార్యక్రమాలు జరుగుతుంటే ప్రోత్సహించడం ముఖ్యమని మంచాల రమేష్ అన్నారు. పెదకూరపాడు మండలంలోని హుస్సేన్‌నగరం గ్రామానికి చెందిన మంచాల రమేష్ కుమారుడు వెంకటలోకేష్ జన్మదినం సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు, వారి సహాయకులకు ఆర్థిక సహాయం అందించారు. అలాగే పట్టణానికి చెందిన జీవిత భీమా ఏజెంట్ పెండ్యాల కాశీ మల్లేశ్వరరావు వారి తల్లిదండ్రుల పుణ్యతిథి సందర్భంగా మాలాయపక్షం సందర్భంగా 11 మంది నిరుపేదలకు భోజన ప్యాకెట్లను అందించారు. కార్యక్రమంలో సేవలు అందించిన కుంచనపల్లి శ్రీనివాసరావుకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో దివ్వెల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# గరికపాటి శంకరరావుకు మదర్ థెరిస్సా జాతీయ సేవా రత్న అవార్డు

**రాజుపాలెం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :** మండలంలోని కొండమోడు గ్రామానికి చెందిన దీనమ్మ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఛైర్మన్, నేషనల్ యాంటీ క్రైమ్ అండ్ హ్యూమన్ రైట్స్ ఆఫ్ ఇండియా పల్నాడు అధ్యక్షులు గరికపాటి శంకరరావు కి మదర్ థెరిస్సా జాతీయ సేవా రత్న అవార్డు దక్కింది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ మార్షల్ డిఎస్పీ వి.గణేష్‌బాబు, అమ్మవాడి ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ డాక్టర్ అల్లాడి శ్రీనివాసరావు, ఎస్.పి.ఆర్.విఠల్‌కుమార్, ఏపి హౌసింగ్ కార్పోరేషన్ ఎన్‌సిఎల్‌పి ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.మార్క్, జి.ఎస్.టి.కమీషనర్ పి.శేషగిరి, హ్యూమన్ రైట్స్ అండ్ ఆఫెన్స్ కంట్రోల్ కమిటీ నేషనల్ ఆర్గనైజేషన్ కార్యదర్శి ఏ.పి.హైకోర్టు న్యాయవాది బోయ మద్దులేటి చేతుల మీదుగా సోమవారం శంకరరావు అవార్డును బ్రాడీపేట సిపిఎం ఫంక్షన్‌హాల్ నందు అందుకున్నారు. అమ్మవాడి ఛారిటబుల్ ట్రస్ట్ 6వ వార్షికోత్సవం సందర్భంగా గుంటూరు పట్టణంలో కుటుంబ పురస్కారాలు, విశిష్ఠ సేవా రత్న పురస్కారాలు, మదర్‌థెరిస్సా ఉత్తమ సేవరత్న



అవార్డులను ఆయా రంగాలలో ఉత్తమ ప్రతిభ గల వారికి, సమాజంలో ఎన్నో సేవలు చేస్తున్న సేవా మూర్తులను ఎన్నిక చేసి, వారి సేవలకు గుర్తింపుగా ఆంధ్రప్రదేశ్, తెలం గాణ రాష్ట్రాలకు చెందిన స్వచ్ఛంద సంస్థల ఉత్తమ ప్రతినిధులను ఎన్నిక చేసి వారికి మదర్‌థెరిస్సా జాతీయ సేవా రత్న అవార్డులను అందించడం జరిగింది. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత గరికపాటి శంకరరావు మాట్లాడుతూ తనకు మదర్ థెరిస్సా జాతీయ సేవా రత్న అవార్డును ప్రకటించిన అతిరథ మహారథుల సమక్షంలో వారి చేతుల మీదుగా అవార్డును అందించిన అమ్మవాడి ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ డాక్టర్ అల్లాడి శ్రీనివాసరావుకి, ఆపద్బాంధవ సేవా ట్రస్ట్ ఛైర్మన్ దామా మధుసూదన్‌రావులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# గైనకాలజిస్ట్ జనరల్ సర్జన్ డాక్టర్లను నియమించాలి

**పెదకూరపాడు, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :** పెదకూరపాడులోని కమ్యూనిటీ ఆసుపత్రిలో గైనకాలజిస్ట్, జనరల్ సర్జన్ డాక్టర్లను వెంటనే నియమించాలని రైతు సంఘం కోరింది. ఈ మేరకు సంఘం పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి శేషారావు, గ్రామస్తులు, రైతులతో కలిసి సోమవారం తహశీల్దార్ డానియేలుకు వినతిపత్రం అందజేశారు. దర్శి శేషారావు మాట్లాడుతూ పెదకూరపాడులో నూతనంగా ఆసుపత్రి నిర్మించటం మంచి పరిణామం అన్నారు. దానిలో వసతులు ఏర్పాటు చేయవలసి



ఉందన్నారు. వసతులు కల్పించి కొత్త బిల్డింగ్‌లోకి ఆసుపత్రిని మార్చాలని కోరారు. కమ్యూనిటీ ప్రభుత్వ ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ 11 నెలల 20 రోజుల నుంచి డాక్టరు అందుబాటులో లేని పరిస్థితి ఉంది. 7 నెలల నుంచి జనరల్ సర్జన్ డాక్టర్ లేరు దీంతో పెదకూరపాడు పరిసర గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. తాళ్ళూరు, అత్తలూరు, మందపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి రోగులను సర్జరీ కోసం సిఫార్సు చేసేవారు. సర్జన్ డాక్టర్ లేకపోవడంతో రోగులు దూర ప్రాంతాలకు వెళ్ళవలసి వస్తుంది. కావున డాక్టర్లను వెంటనే నియమించాలని, కొత్త ఆసుపత్రి బిల్డింగ్ వినియోగంలోనికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కె.ప్రసాద్, షేక్.ఇమ్రాన్, ఎం.మస్తాన్‌రావు, సి.హెచ్.శివాజీ, షేక్.షబ్బీర్, ఎం.హరిబాబు, షేక్.షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# వాతావరణంలో వాయు కాలుష్యాన్ని తగ్గించడానికి మొక్కలు నాటాలి

**అమరావతి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :** వాతావరణంలో వాయు కాలుష్యాన్ని తగ్గించడానికి మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పెదకూరపాడు జెడ్పీహైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కాకాని వెంకటరమణ అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులో ఆదివారం ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సౌజన్యముతో జనచైతన్య సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు స్వచ్ఛత హిసేవ, స్వచ్ఛత సంస్కారం, స్వభావ స్వచ్ఛతపై జరిగిన వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలలో విజేతలకు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రశంసా పత్రాలు, ప్రోత్సాహక బహుమతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనచైతన్య సమితి కార్యదర్శి తుళ్లూరి సాంబశివరావు మాట్లాడుతూ నివసించే ప్రాంతాలను, వీధులను పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు.




స్వచ్ఛత హి సేవ పై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేశారు. అనంతరం గ్రామ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాయపూడి సాంబశివరావు, జనచైతన్య సమితి కోఆర్డినేటర్ వెలితోటి అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత సేవ 2024 దళిత బహుజన రిసర్చ్

**రాజుపాలెం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :** స్వచ్ఛత సేవ 2024 దళిత బహుజన రిసర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో రాజుపాలెం మండలం రాజుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు స్వచ్ఛత సేవ కార్యక్రమంలో భాగంగా దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో డిబిఆర్‌సి ఏరియా కోఆర్డినేటర్



గడ్డిపర్తి కోటిరత్నం అధ్యక్షతన విద్యార్థినీ విద్యార్థులకు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శైలజా మాట్లడుతూ విద్యార్థులందరూ మీ యొక్క చేతులను పరిశుభ్రం చేసుకోవాలని, అలాగే తడి చెత్త, పొడి చెత్త వేరు చేస్తూ వేరువేరు చోట్ల వేయాలని పాఠశాలలోని పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుతూ మీరు వ్యక్తిగతంగా శుభ్రంగా ఉండాలని ఎదుటివారిని పరిశుభ్రంగా వున్నారో లేదో గమనిస్తూ మీ చుట్టూ ప్రక్కల ఉన్నవారికి సహాయం చేస్తూ సహాయ పడే వారి లక్షణాలు కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివబాబు, శ్రీనివాసరావు, దత్తు, విద్యావతి పాల్గొన్నారు.

# హైర్‌బస్సు డ్రైవర్లకు రక్షణ కల్పించాలి

**రేపల్లె(నిజాంపట్నం), సెప్టెంబరు 30, ప్రభాతవార్తః** హైర్ బస్ డ్రైవర్లకు రక్షణ కల్పించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు మణిలాల్ డిమాండ్ చేశారు. సోమవారం ఈ విషయమై రేపల్లె ఆర్‌టిసి డిపో వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపల్లె నుంచి విజయవాడ వెళుతున్న రేపల్లె డిపోకు చెందిన్ హైర్‌బస్ డ్రైవర్‌పై చింతలపూడివద్ద కొందరు యువకులు బస్‌లోకి ప్రవేశించి విచక్షణారహితంగా దాడి చేసి చేయి విరగకొట్టారన్నారు. విషయం తెలిసినా రేపల్లె ఆర్‌టిసి డిపో అధికారుల వైఖరి సరిగాలేనందుకు నిరసన తెలియజేస్తున్నామన్నారు. హైర్‌బస్ డ్రైవర్లకు రక్షణ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హైర్ బస్ యూనియన్ ప్రతినిధులు గోపి, ప్రసాద్, సుబ్బయ్య, భాను, రవీంద్ర, రవికుమార్, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.



# పంట పొలాల్లో తొలగని వర్షపు నీరు

**నిజాంపట్నం, సెప్టెంబరు 30, ప్రభాతవార్తః** ఈ నెల మొదటి వారంలో కురిసిన భారీ వర్షాల కారణంగా రేపల్లె నియోజకవర్గంలో వేలాది ఎకరాల పంట నీట మునిగింది. రేపల్లె, నగరం, నిజాంపట్నం, చెరుకుపల్లి మండలాలలో వేలాది ఎకరాలలో వర్షపు నీరు తిష్టవేసింది. వర్షాలు తగ్గి 20 రోజులు దాటుతున్నా పంట పొలాల్లో తిష్టవేసిన నీరు ఇంకా బయటకు పోలేదు. నిజాంపట్నం మండలం కొమరవోలు వద్ద, నగరం మండలం ఈదుపల్లి, పూడివాడ తదితర ప్రాంతాలలో, చెరుకుపల్లిలోకి అనేక ప్రాంతాలలో ఇంకా నీరు పొలాలలోనే తిష్టవేసింది. దీంతో వరి వేసిన రైతులు లబోదిబో మంటున్నారు. నీట మునిగిన వరి పంట కుళ్ళిపోయిందని రైతులు వాపోతున్నారు. వరి



నాట్లు వేసిన కొద్ది రోజులకే వరి పంట నీట మునగటంతో వేసిన నాటు వృధా అయిందని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికే ఎకరాకు సుమారు రూ.10వేలకు పైగా ఖర్చు చేశామని రైతులు తెలుపుతున్నారు. వరి నాటేందుకు చేసిన ఖర్చు నీటిపాలైందని రైతులు ఆవేదన చెందుతున్నారు. మరలా నాటు వేయాలంటే నీరు తగ్గాక నారు పోసి నారు వచ్చిన తర్వాత మరలా నాటు వేయాలంటే ఖర్చుతోపాటు మరో నెల రోజులు పడుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.


# మాచర్లలో విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు

**మాచర్ల, సెప్టెంబరు 30 ప్రభాతవార్తః** పట్టణంలోని పల్నాడు జూనియర్ కళాశాలలో సోమవారం విద్యార్థులకు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ రామలింగారెడ్డి మ్యాక్సీ విజన్ కంటి వైద్యశాల బృందం సుమారు 200 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు జరిపారు. కంటిపై ఒత్తిడి లేకుండా సరిపడా వెలుతురులోనే విద్యను అభ్యసించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పఠాన్ నాగూర్‌వలి, ప్రిన్సిపాల్ శివభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# గాంధీ జయంతి రోజు మాంసాహారం నిషేధం

**వినుకొండ,సెప్టెంబర్30,ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు అక్టోబర్ 2 గాంధీజీ జయంతి సందర్భంగా పట్టణంలో మాంసాహారం విక్రయాలు నిషేధించడమైందని మున్సిపల్ కమీషనర్ సుభాష్‌చంద్రబోస్ పేర్కొన్నారు. మాంసాహార దుకాణాలు, రెస్టారెంట్లు, హోటళ్ళలో విక్రయాలు నిలిపివేయాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.



# వినుకొండ మధర్‌థెరిస్సా చందోలు నాగమణికి డాక్టరేట్ ప్రధానం

**వినుకొండ,సెప్టెంబర్30,ప్రభాతవార్త:** వినుకొండ మధర్‌థెరిస్సాగా గుర్తింపు పొందిన అబిల్ కలాం థెరిస్సా సేవా సొసైటీ వ్యవస్థాపకులు పట్టణానికి చెందిన చందోలు నాగమణికి డాక్టరేట్ ప్రధానం చేశారు. విజయవాడ ఠాగూర్ గ్రంధాలయంలో నిర్వహించిన గుర్రం జాషువా జయంతి వేడుకల్లో ఆమెకు డాక్టరేట్ ప్రధానం చేసి సత్కరించారు. విద్య, వైద్య, సామాజిక రంగాల్లో చేసిన సేవలకు గాను డాక్టరేట్ అందజేశారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన పలువురు కవులు, కళాకారులు, సామాజిక సేవలకు, రాజకీయ నాయకులు నాగమణికి అభినందనలు తెలియజేశారు.



# డాక్టరేట్ అవార్డు గ్రహీత పి.వి సురేష్‌బాబుకు ఘన సన్మానం

**వినుకొండ,సెప్టెంబర్30,ప్రభాతవార్త:** వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమీషన్ వారిచే డాక్టరేట్ అవార్డు పొందిన పి.వి సురేష్‌బాబును అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ఎన్ఎస్‌పి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్ పర్వీన్‌బేగం, హెచ్.వి భానుమతి, హెల్త్ సెక్రటరీలు పాల్గొని పి.వి సురేష్‌బాబును పూలమాలలు, శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. డాక్టరేట్ రావడం తనకెంతో ఆనందంగా ఉందని మరింత సామాజిక బాధ్యత పెంచిందని పి.వి సురేష్‌బాబు పేర్కొన్నారు.



# గాంధీజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**నూజెండ్ల,సెప్టెంబర్30,ప్రభాతవార్త:** అక్టోబర్ 2 గాంధీజీ జయంతి రోజు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో వేడుకలు ఘనంగా నిర్వహించాలని ఇంచార్జి ఎంపిడివో రవికుమార్




తెలిపారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంపై సమీక్ష, సమావేశం నిర్వహించారు. గాంధీ జయంతి రోజు అన్ని గ్రామాల్లో గ్రామసభలు ఏర్పాటు చేసి క్లాప్ మిత్రులను సత్కరించి, సన్మానించాలని చెప్పారు. 2024-25 ఏడాదికి గాను అభివృద్ధి కార్యక్రమాలపై తీర్మానాలు చేయాలని పేర్కొన్నారు.

# కొల్లూరుల అంగన్‌వాడీ పౌష్టికాహార ముగింపు మహోత్సవాలు

**కొల్లూరు, సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త) :** మండల కేంద్రమైన కొల్లూరులోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన



అంగన్‌వాడీ పౌష్టికాహార మహోత్సవాల ముగింపు కార్యక్రమంలో మాజీ మంత్రి, వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనందబాబు పాల్గొన్నారు. ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు మాట్లాడుతూ పిల్లలకి రెండు సంవత్సరాలు వచ్చే వరకు పోషకాహారం ఇవ్వకపోతే ఏం జరుగుతుందో చిన్న పిల్లల తల్లులకు వివరించే బాధ్యత మీద ఉందన్నారు. ఐసిటిఎస్ ప్రాజెక్ట ద్వారా చిన్న పిల్లలకు ఏ వయస్సులో ఏ ఆహారం ఇస్తే వారు ఎదుగుదల బాగుంటుంది అనేది ఈ ప్రాజెక్ట ముఖ్య ఉద్దేశ్యమన్నారు. పోషక ఆహారం సరిగా అందించలేక పోతే అనేక వైఖల్యాలతో పిల్లల అభివృద్ధి దెబ్బతినడమే కాకుండా వారి పిల్లల కూఆ ఇలాంటి పోషకాహార లోప ఇబ్బందులు కలిగే అవకాశం ఉందన్నారు. వీటి గురించి ప్రతి ఒక్కరికి వివరించి వారిని చైతన్య పరచాలన్నారు. గర్భిణీ స్త్రీలకు చిన్న పిల్లలకు మంచి పోషక ఆహారం అందించే విధంగా అంగన్‌వాడీ టీచర్లు పని చేయాలన్నారు. పోషక ఆహారం ఎలా తయారీ చేయాలిస్టాల్స్ పెట్టి వివరించారు. ఇలాగే ఉత్సాహంతో పనిచేసి పౌష్టికాహారం లోపం లేకుండా చూడాలన్నారు. అంగవైకల్యం బారిన పడకుండా ఈ రాష్ట్రంలో పిల్లల్ని చూడాలన్నారు. ప్రభుత్వం తరపున ఎలాంటి సహకారం కావాలన్నా కూడా



అందిస్తామన్నారు. తొలుత గర్భిణీ స్త్రీలకు సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూధన్‌ప్రసాద్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగరారాజుకుమారి, విజయలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీ ఉన్నతపాఠశాల విద్యార్థుల ప్రతిభ

**చెరుకుపల్లి, సెప్టెంబరు 30, ప్రభాతవార్తః** స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రేపల్లె నియోజకవర్గ స్థాయిలో జరిగిన ఆటల పోటీలలో చెరుకుపల్లి జడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చటంపట్ల పాఠశాల హెచ్ఎం కాటూరి లక్ష్మీనారాయణ, పిడి కె శ్రీనివాసరావు విద్యార్థులను సోమవారం అభినందించారు. అండర్ 14 బాలికల ఖోఖో విభాగంలో టి ఉమ, వి దివ్యశ్రీ, పి వర్ష, పి లీలామోహన్‌కృష్ణ, అండర్ 17 ఖోఖోలో కె వాసంతి, వై రిషిశ్రీ, వాలీబాల్ విభాగంలో సిహెచ్ మహిచరన్, కబడ్డీలో శివమణిలు ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయికి ఎంపికయ్యారని పాఠశాల హెచ్ఎం తెలిపారు.



## నియోజకవర్గానికి నిధులు మంజూరు చేయాలంటూ సిఎంకు వినతి

**పెదకూరపాడు, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :** పెదకూరపాడు నియోజకవర్గ అభివృద్ధికి కావాల్సిన నిధులను మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు వినతిపత్రం అందజేశారు. అలాగే నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యల గురించి ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వివరించారు.



## ఏ సమస్య ఉన్నా ఒక్క మెసేజ్ పెట్టండి చాలు

### -ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, సెప్టెంబరు 30,ప్రభాతవార్త:** ఏ సమస్య ఉన్నా ఒక్క మెసేజ్ పెట్టండి చాలు...చాలు అంటూ పిలుపునిచ్చారు ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్. ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ మూడు దశాబ్దాల రాజకీయ ప్రస్థానం పూర్తి చేసుకొన్న సందర్భంగా అమెరికాలోని టెక్సాస్‌లో టిడిపి నేతలు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నరేంద్రకుమార్ మాట్లాడుతూ తన రాజకీయ ప్రస్థానంలో ఎన్నో ఎత్తు పల్లాలను చూశానని రాజకీయ జీవితం ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. మూడు దశాబ్దాలు పూర్తయిన సందర్భంగా అమెరికాలోని తెలుగువారందరూ ఇలాంటి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి సత్కరించడం అభినందనీయమన్నారు. అధికారం వున్నా లేకున్నా.ప్రజలకు మంచి



చేయడమే ధ్యేయంగా పనిచేయడం జరిగిందన్నారు. తన తండ్రి స్వర్గీయ వీరయ్య చౌదరి ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసి ప్రజల మెప్పు పొందడం జరిగిందన్నారు. సుదీర్ఘకాలం రాజకీయ అవకాశం కల్పించిన పొన్నూరు నియోజకవర్గ ప్రజలకు, అమెరికాలో ఉన్న టిడిపి కుటుంబ సభ్యులకు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ధూళిపాళ్ళ నరేంద్రకుమారును ఘనంగా సత్కరించారు. ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ మూడు దశాబ్దాల రాజకీయ ప్రస్థానానికి సంబంధించిన ఆడియోలు, వీడియోలను ఎల్ఈడి తెరలపై ప్రదర్శించి పండుగ చేసుకొన్నారు.

## తాగునీటిని వృధా చేయకండి

### -మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు

**పొన్నూరు, సెప్టెంబరు 30,ప్రభాతవార్త:** పట్టణ ప్రజలు రక్షిత మంచినీటిని వృధాచేయకుండా పొదుపుగా వాడుకోవాలని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు సూచించారు. పట్టణ పరిధిలోని



7వ వార్డు, రైల్వేస్టేషన్ రోడ్డులో సోమవారం మునిసిపల్ కమిషనర్ పర్యటించారు. ఈ సందర్భంగా పబ్లిక్ కుళాయిల వద్ద మహిళలతో కొద్దిసేపు మాట్లాడారు. మంచినీటి సరఫరా ఎలా ఉంది...? మంచినీరు శుభ్రంగానే సరఫరా అవుతుందా..?లేదా..?అనే విషయాలను అడిగి తెలుసుకొన్నారు. పబ్లిక్ కుళాయిలకు ట్యాపులను బిగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ట్యాపులు లేకపోవడంవల్లనే తాగునీరు వృధా అయ్యే అవకాశం ఉందన్నారు. రైల్వే స్టేషన్ రోడ్డులో పర్యటించి అక్కడి పరిసరాలను పరిశీలించారు. చెత్తా చెదారాలను తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. రోడ్డు పక్కనున్న వ్యర్థాలను తీసేయాలని సిబ్బందికి సూచించారు. పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలంతా సహకరించాలని కోరారు.

## విశ్రాంత పిడి కోన గోవిందరావు మృతి బాధాకరం

**కర్లపాలెం,సెప్టెంబర్30,ప్రభాతవార్త:** మాజీ గవర్నర్ కోన ప్రభాకరావు పెద్దకుమారుడు, ఆర్ట్స్ కాలేజీ విశ్రాంత పిడి, ప్రముఖ నాటక రచయిత కోన గోవిందరావు మృతి పట్ల మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ సీతారామిరెడ్డి సంతాపాన్ని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు అత్యంత ఆప్తులు మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి సోదరుడు అయ్యిన కోన గోవిందరావు ఆకాల మరణానికి చింతిస్తున్నామని అని ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు ఆ దేవదేవుడు ఓదార్పు కలుగజేయాలని సానుభూతి తెలిపారు.



## ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పని సరిగా పాటించాలి


**బాపట్ల,సెప్టెంబర్30,ప్రభాతవార్త:** వాహనదారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించడంతో పాటు శిరస్త్రాణం ధరించి వాహనాన్ని నడపడం ద్వారా ఏదైన ప్రమాదం జరిగితే



ప్రాణానికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉంటుందని బాపట్ల పోలీస్ సబ్ డివిజనల్ అధికారి రామాంజనేయులు తెలిపారు.సోమావారం బాపట్ల పట్టణ పోలీస్ స్టేసన్‌లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ఎవరు ప్రాణాలు కోల్పోకూడదని జిల్లా ఎస్పీ తూఫార్ దూడి ఆదేశాల మేరకు పట్టణంలో అవగాహన సదస్సు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.ఇప్పటికే జరుగుతున్న చాలా ప్రమాదాలలో వాహనదారులు తలకు గాయాలయి మరణిస్తున్నారని ప్రమాదాలు జరగకుండా పోలీస్ శాఖ ఇప్పటికి అనేక చర్యలు చేపట్టిందన్నారు.ఇప్పటికే శిరస్త్రాణంపై కళాశాలలో, ప్రధాన రహదారులలో ప్రజలకు విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ మహమ్మద్ జాని, రూరల్ సిఐలు హరికృష్ణ,గంగాధర్‌లు పాల్గొన్నారు.

## 3వ తేది నుండి 13వ తేది వరకు దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు

**బాపట్ల,సెప్టెంబర్30,ప్రభాతవార్త:** శ్రీలిలా త్రిపుర సుందరీ పీఠం ఆధ్వర్యంలో ఈనెల 3వ తేది నుండి 13వ తేది వరకు దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు బాపట్ల కోన ప్రభాకరావు కళాక్షేత్రంలో జరుగుతాయని పీఠం నిర్వాహకులు నెమలికంటి హనుమంతరావు తెలిపారు.సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతి రోజు ఉదయం సాయంత్రం విశేష అలంకరణలో పూజలు, 4వ తేది శుక్రవారం ఉదయం 10గంటలకు సామూహిక లలితా సహస్రనామ పారాయణ,6వ తేది ఆదివారం ఉదయం బాలా పూజ,సాయంత్రం 4.30గంటల నుండి 6గంటల మద్య రాహుకాల దీపారాధన,కూష్మాండ దీపారాధన,9వ తేది బుధవారం మూల నక్షత్రం సందర్భం ఆ పద్మ పుష్పార్చాన,10వ తేది గురువారం దుర్గాష్టమి నాడు బిల్వార్చన, 11వ తేది శుక్రవారం మహర్నవమి నాడు పుష్పార్చాన,సువాసినీపూజ సాయంత్రం 6గంటల నుంచి ఉచిత సామూహిక కుంకుమార్చన,12వ తేది శనివారం ఉదయం కుబేర కుంకుమార్చన పుష్పర్చాన,మహానివేదనలు,రక్షాబంధన పూజ,సాయంత్రం శమీపూజ, 13వ తేది ఆదివారం ఉదయం 9గంటల నుండి నవగ్రహ లక్ష్మీ గణపతి,రుద్ర సహిత చండీ సప్తశతీ మంత్రపూర్వక చండీ హోమము,పూర్ణాహుతిలు విశేష పర్వదినముల యందు నిర్వహించబడును,ఈ పూజలలో పాల్గొనదలచిన భక్తులు సెల్ 9701489906 నెంబరును సంప్రదించాలని ఆయన కోరారు.



## స్మశాన భూములు లేని గ్రామాలకు తప్పనిసరిగా స్మశాన భూములు ఏర్పాటు చేయాలి : కలెక్టర్

**బాపట్ల,సెప్టెంబర్30,ప్రభాతవార్త:** స్మశాన భూములు లేని ఎస్సీ,ఎస్టీల గ్రామాలకు తప్పనిసరిగా స్మశాన భూములు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు.సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం స్థానిక కలెక్టరేట్‌లో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మశాన భూములు లేని ఎస్సీ,ఎస్టీలు ఇబ్బందులు పడుతుంటే అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు.ప్రభుత్వ పోరంబోకు భూములను గుర్తించాలని,అలాంటి భూములు లేని పక్షంలో వాగు పోరంబోకు భూములను అధికారులు చూపాలన్నారు.వాగు పోరంబోకు భూములను అధికారికంగా ఇవ్వడం కుదరని నేపథ్యంలో పరివాహక ప్రాంతం వద్ద భూమిని కేటాయించిన తదుపరి అడంగులలో నమోదు చేయాలన్నారు.ఆధార్



కార్డు లేకుంటే వారికి జనన దృవీకరణ పత్రాలు ఇచ్చి వెను వెంటనే ఆధార్ కార్డులు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన అర్జీలను తక్షణమే పరిష్కరించాలన్నారు.గడువు దాటిన అర్జీలు జిల్లాలో ఉండరాదని హెచ్చరించారు.నాణ్యతతో పరిష్కరించక పోవడంతోనే 41 అర్జీలు పునరావృతం అయ్యాయన్నారు. నిర్లిప్త వీడాలని ఆయన సూచించారు.అక్టోబర్ 1వ తేదిన మంగళవారం ఉదయం ఫించన్ నగదు పంపిణీ ప్రారంభించాలని అధికారులను ఆయన ఆదేశించారు.ఐదున్నర గంటలకే సచివాలయాల సిబ్బంది క్షేత్రస్థాయిలో ఉండాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు ఎంపిడివోలు క్షేత్ర పరిశీలన చేయాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్,జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు,బాపట్ల ఆర్డివో పి గ్లోరియా తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రులందరూ ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవాలి

### -తహాశీల్దార్ ఇసుకపల్లి ప్రశాంతి

**పొన్నూరు, సెప్టెంబరు 30,ప్రభాతవార్త:** అర్హులైన పట్టభద్రులందరూ ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవాలని తహాశీల్దార్ ఇసుకపల్లి ప్రశాంతి కోరారు. స్థానిక తహాశీల్దార్ కార్యాలయంలో ఆమె అందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. కృష్ణా, గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గానికి మార్చిలో ఎన్నికలు జరగనున్నందున ఓటు హక్కు పొందేందుకు ఫారం-18 నమోదు చేసి, అందుకు సంబంధించిన పత్రాలను జతచేసి ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. డిగ్రీ ప్రొవిజనల్,ఆధార్‌కార్డు, ఓటర్ ఐడి కార్డులను ఫోటోస్టాట్ తీయించి అటెస్టేషన్ చేయించాలని కోరారు. రెండు పాస్ పోర్టు ఫోటోలను జత చేయాలన్నారు. గతంలో ఎలాంటి ఓటరు లిస్ట్ లేదని, ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తులను పరిశీలించి అన్ని అర్హతలను బట్టి ఓటు హక్కు ఇవ్వడం జరుగుతుందన్నారు.



## ఎక్సైజ్ సిఐగా రమేష్

పొన్నూరు, సెప్టెంబరు 30,ప్రభాతవార్త: పొన్నూరు ఏరియా ఎక్సైజ్ సిఐగా మేడికొండ రమేష్‌బాబు సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీలో భాగంగా తిరుపతి జిల్లా గూడూరు నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈయన గతంలో నెల్లూరు జిల్లా ఉదయగిరి, ప్రకాశం జిల్లా కంభం, గుంటూరు జిల్లా గుంటూరు-1,సత్తెనపల్లి తదితర చోట్ల విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన మద్యం పాలసీని సక్రమంగా, పక్కాగా అమలు చేయడంతోపాటు ఎక్కడా అక్రమ మద్యం విక్రయాలు జరగకుండా, బెల్టుషాపులు నిర్వహణ లేకుండా చర్యలు తీసుకొంటామన్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలు సరఫరా కాకుండా, అక్రమ మద్యం వ్యాపారాలు జరగకుండా చర్యలు తీసుకొంటామన్నారు. పొన్నూరు, కాకుమాను, పెదనందిపాడు మండలాల్లో అక్రమ మద్యం, గంజాయి రవాణా కాకుండా కఠిన చర్యలు తీసుకొంటామన్నారు. ఎక్కడైనా అక్రమంగా మద్యం, గంజాయి విక్రయాలు జరుగుతున్నట్లు తెలిస్తే ప్రజలు నేరుగా తమకు సమాచారం ఇవ్వవచ్చున్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.



## 3నుండి శరన్నవరాత్రి మహోత్సవాలు

పొన్నూరు, సెప్టెంబరు 30,ప్రభాతవార్త: పట్టణ పరిధి, సాయినగర్‌లో కొలువైవున్న శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో ఈ నెల 3వ తేదీ నుంచి 12వ తేదీ వరకు శరన్నవరాత్రి మహోత్సవాలు జరుగుతాయని శ్రీ షిరిడి సాయి సేవా మండలి సభ్యులు తెలిపారు. శ్రీ షిరిడి సాయిబాబా 106వ పుణ్యతిథి ఉత్సవాలను పురస్కరించుకొని జరిగే ఈ ఉత్సవాలలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. ప్రతి రోజు ఉదయం 10గంటల సాయి సహస్రనామ కుంకుమపూజలు జరుగుతాయన్నారు. 12వ తేదీన బాబా పుణ్యతిథి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతాయన్నారు.13వ తేదీన అన్న ప్రసాదవితరణ, 14వ తేదీన స్వామివారి నగరోత్సవం జరుగుతుందన్నారు.

## జిల్లాస్థాయి క్రీడా పోటీలకు కేటీఎస్ విద్యార్థులు

**మాచర్ల, సెప్టెంబరు 30 ప్రభాతవార్త:** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యాన నిర్వహించిన మాచర్ల నియోజకవర్గస్థాయి క్రీడా పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపి జిల్లాస్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ హనుమంతురావు తెలిపారు. కబడ్డీలో అండర్ - 14 విభాగంలో ఎస్కె అబ్దుల్ అఫీజ్, అండర్ - 17లో పి శివనాగఅంజి, వాలీబాల్‌లో అండర్ - 14 విభాగంలో కె గౌతమ్, చదరంగం అండర్ - 14 విభాగంలో ఎన్ దీక్షిత ఒడ్డి, శ్రీలక్ష్మి, అండర్ - 17 విభాగంలో పుష్పితలు జిల్లా స్థాయికి ఎంపికైనట్లు చెప్పారు. సోమవారం పాఠశాలలో విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పీడీ అంజినాయక్, స్కూల్ ఇన్‌చార్జిలు గౌరి, నాగజ్యోతి, శ్రీలక్ష్మిరెడ్డి పాల్గొన్నారు.



## కౌన్సిలర్ల హక్కులను కాలరాస్తున్నారు : ఇండిపెండెంట్ కౌన్సిలర్ షరీఫ్

**గురజాల, సెప్టెంబరు 30 ప్రభాతవార్త:** దాచేపల్లి నగర పంచాయతీ సమావేశంలో టీడీపీ, వైసీపీ కౌన్సిలర్లు ఉత్సవ విగ్రహాలుగా, జీవం లేని యంత్రాలు లాగా నగర పంచాయతీ వార్డులలో కౌన్సిలర్లు ప్రతిపాదించిన పనులు కాకుండా ఛైర్మన్, బయటి వ్యక్తులు ప్రతిపాదించిన పనులు అజెండాలో పెట్టి తీర్మానాలు చేయిస్తూ కౌన్సిర్ల హక్కులను కాలరాస్తున్నారని 14వ వార్డు ఇండిపెండెంట్ కౌన్సిలర్ షరీఫ్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం జరిగిన నగర పంచాయతీ సమావేశంలో నేలపై కూర్చొని తన నిరసన తెలిపారు. మున్సిపల్ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారని, కౌన్సిలర్లకు గౌరవం లేని చోట కుర్చీలో కాకుండా కింద కూర్చుంటానని అన్నారు. కాగా ఛైర్మన్, కమిషనర్ దశలవారీగా అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు చేస్తామని హామీనివ్వడంతో తన నిరసన విరమించి కుర్చీలో కూర్చున్నారు.



## సమన్వయంతో ఉపాధి పనులను గుర్తించాలి

**దుర్గి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో ఉపాధి పనులు గుర్తించాలని ఎంపిపి ఏచూరి సునీతాసాయిశంకర్ అన్నారు. సోమవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఉపాధి పనుల గుర్తింపై ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ



సిబ్బందికి జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అవసరమున్న ప్రతి ఒక్కరికి ఉపాధి పనులు చూపించే విధంగా పనులు గుర్తించాలన్నారు. గ్రామాలలో గుర్తించిన పనులను గ్రామసభలలో వెల్లడించాలని ఎక్కువ మందికి పనులు కల్పించేవిధంగా పనులను గుర్తించాలన్నారు. కూలీలకు 100 రోజులు పనులు కల్పించాలని లేబర్ బడ్జెట్‌కు అనుగుణంగా సిసి రోడ్లు, మెటీరియల్ కాంపొనెంట్ పనులు పూర్తిచేయాలన్నారు. మంగళవారం ఉదయం 5 గంటలనుంచే పింఛన్ల పంపిణీ చేపట్టాలని, సాయంత్రం లోపు 90శాతం పింఛన్ల పంపిణీ చేయాలన్నారు. పింఛన్ల పంపిణీలో, ఉపాధి పనుల గుర్తింపులో అశ్రద్ధ చేయవద్దన్నారు. కార్యక్రమంలో యన్ఆర్ఈజీయస్ ఎపివో గంగనబోయిన చిన్నవెంకటేశ్వర్లు, మండల వ్యవసాయాధికారి అమీర్‌రెడ్డి, ఎంపిడిఒ గుప్తా, పంచాయితీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు సచివాలయ సిబ్బది తదితరులు పాల్గొన్నారు.

## సినీపరిశ్రమకు రేపల్లె నియోజకవర్గం అనుకూలం


**చెరుకుపల్లి, సెప్టెంబరు 30, ప్రభాతవార్త :** రానున్న కాలంలో సినిమా పరిశ్రమకు పెనుమూడి, నిజాంపట ్నం ఒడరేవులు ఎంతో అనుకూలమైనవని ఎపి మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రముఖ దర్శకుడు దోనేపూడి దిలీప్‌రాజా అన్నారు. ఆదివారం రాత్రి చెరుకుపల్లి వచ్చిన ఆయన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెనుమూడి వద్ద సినిమా నిర్మాణాలకు ఆర్టిస్టులు ఉండేందుకు రెండు భవన నిర్మాణాలు చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు విజ్ఞప్తి చేశామన్నారు. సానుకూలంగా స్పందించిన మంత్రి అనగాని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్ళి నిర్మాణాలకు అనుకూలంగా తన వంతు కృషి చేస్తామని తెలిపారన్నారు. ఏ రాష్ట్రమైనా ఏ భాషైనా సినీపరిశ్రమ అంతా ఒక్కటేనని ఏ సినిమాకు అవార్డు వచ్చినా అది భారతీయ చలనచిత్రరంగం మొత్తానికి చెందుతుందన్నారు. తెలుగు సినీనటి ప్రియమణికి జాతీయస్థాయి అవార్డు రావటం గర్వకారణమన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చిత్రపరిశ్రమను ప్రోత్సహిస్తే సినిమా రంగం ఎపికి వచ్చేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చిత్రపరిశ్రమ సభ్యులు, పలువురు పాల్గొన్నారు.



## విద్యార్థులు కంటి విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి

### -లయన్స్‌క్లబ్ అధ్యక్షురాలు కొమ్మూరి దుర్గారాణి

**పొన్నూరు, సెప్టెంబరు 30,ప్రభాతవార్త:** విద్యార్థులు కంటి చూపు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని లయన్స్‌క్లబ్ అధ్యక్షురాలు కొమ్మూరి దుర్గారాణి సూచించారు. స్థానిక ఆలపాటి సుబ్బారాయుడు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గారాణి మాట్లాడుతూ ఎల్‌వి ప్రసాద్ కంటి వైద్యశాల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు కంటి విషయంలో జాగ్రత్తలు పాటించక పోతే ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. తగినంత వెలుతురులో మాత్రే చదవడం, వ్రాయడం వంటివి చేయాలన్నారు. చూపు సక్రమంగా కనిపించనట్లయితే తక్షణమే వైద్యుల సలహా మేరకు నడుచుకోవాలన్నారు. దృష్టిలోపం అనేది ఎక్కువ మంది విద్యార్థుల్లో ఇటీవల కనబడుతుందన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థినులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బిఎల్ఎన్ రెడ్డి, కోశాధికారి కొల్లేరు శ్రీనివాసరావు, ఎంజెఎఫ్ సూరా రామారావు,గూడవల్లి గంగాధరరావు తదితరులు పాల్గొన్నారు.



## పట్టణ టిపిఎస్‌గా రాఘవరావు

**పొన్నూరు, సెప్టెంబరు 30,ప్రభాతవార్త:** మునిసిపల్ పట్టణ ప్రణాళికా విభాగం సూపర్‌వైజర్‌గా పూసుకూరి రాఘవరావు బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీలలో భాగంగా సత్తెనపల్లి నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈయన గతంలో బాపట్ల, తెనాలి, మంగళగిరి, గురజాల, దాచేపల్లి, తాడేపల్లి, వెంకటగిరి తదితర చోట్ల పనిచేశారు. ఈ సందర్భంగా రాఘవరావు మాట్లాడుతూ పట్టణ ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. మునిసిపల్ కమిషనర్ ఆదేశాలకు లోబడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఇంటి నిర్మాణాలు చేపట్టేవారు తప్పని సరిగా అందుకు సంబంధించి ప్లాను పొందాల్సి ఉందన్నారు. అక్రమ కట్టడాలపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలిపారు.



## విజ్ఞాన్స్‌లో ఇంకుబేషన్ సెంటర్ ప్రారంభం

**పొన్నూరు, సెప్టెంబరు 30,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్, ఫుడ్ టెక్నాలజీ విభాగంలోని అగ్రికల్చరల్ అండ్ హార్టికల్చరల్ సైన్సెస్ డిపార్టుమెంట్,



యూఎస్ఏఐడి, సిఫార్, వరల్డ్ ఆగ్రోఫారెస్ట్రీల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ట్రీ బేస్డ్ ఎంటర్‌ప్రైజెస్ ఇంకుబేషన్ సెంటర్‌ను సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఇంకుబేషన్ సెంటర్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఇండియాలోని యూఎస్ఏఐడి జనరల్ డెవలప్‌మెంట్ ఆఫీస్ డైరెక్టర్ టెగెన్‌ఫెల్‌డెట్ మార్క్ హాజరై సెంటర్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విజ్ఞాన్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో ట్రీ బేస్డ్ ఎంటర్‌ప్రైజ్ ఇంకుబేషన్ సెంటర్‌ను ప్రారంభించిన ఘనత విజ్ఞాన్స్ యూనివర్సిటీకే దక్కుతుందన్నారు. అంతేకాకుండా విజ్ఞాన్స్‌లో ఏర్పాటు చేసిన సెంటర్ దేశంలోనే రెండ అత్యధికమైన ఇంకుబేషన్ సెంటరని తెలిపారు. దేశ ఆర్థిక వృద్ధిని పెంచడంతోపాటు జనాభా ప్రయోజనాలను ప్రభావితం చేయడానికి, గ్రామీణ యువతతోపాటు వ్యాపారవేత్తలలో స్కిల్స్‌ను అభివృద్ధి చేసి లక్ష్యాలను సులభతరంగా అందుకునేలా చేయడమే ఈ సెంటర్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ అవుట్‌సైడ్ ఫారెస్ట్ ప్రాంతాల్లో కూడా మొక్కలను విరివిగా పెంచినట్లయితే ప్రజల జీవనోపాధి, పర్యావరణ వ్యవస్థ సేవలను మెరుగుపరుస్తుందన్నారు. అడవులను విపరీతంగా నరికివేయడం వల్ల ఉష్ణోగ్రతలు పెరిగి గ్లోబల్ వార్మింగ్ పెరిగే అవకాశం ఉందన్నారు. తత్ఫలితంగా వచ్చే పరిణామాలను మనం తట్టుకోలేమన్నారు. అందువల్ల ప్రతి విద్యార్థి ఖాళీ ప్రదేశాలలో గ్రీనరీ మొక్కలను నాటాలని పిలుపునిచ్చారు. అతిథులను డాక్టర్ లావు రత్తయ్య సత్కరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, అగ్రికల్చరల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రాయశ్చిత్తానికి దీపారాధన పూజ

**పొన్నూరు, సెప్టెంబరు 30,ప్రభాతవార్త:** తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి లడ్డూ ప్రసాదం అపవిత్రమైన సందర్భంగా అందుకు ప్రాయశ్చిత్తంగా కూటమి నాయకులు సాక్షి శ్రీ భావనారాయణస్వామి దేవాలయంలో దీపారాధన కార్యక్రమాన్ని సోమవారం రాత్రి నిర్వహించారు. శ్రీ వేంకటేశ్వరస్వామి



ప్రసాదాన్ని అపవిత్రం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఆ భగవంతుడే వారిపై చర్యలు తీసుకొనే విధంగా చూడాలన్నారు. ఈ సందర్భంగా భావదేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయంలో పెద్ద ఎత్తున శంఖు, తిరునామం, చక్రం ఆకారంలో దీపాలను వెలిగించి దీపారాధన చేశారు. ఈ సందర్భంగా గోవింద నామాలు పఠించారు. భక్తుల నినాదాలతో దేవాలయ ప్రాంగణం మార్మోగిపోయింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కలపాల శ్రీనివాసరావు, గోవాడ వెంకటకృష్ణారావు, తాళ్ళూరి అప్పారావు, వద్రాణం ఉదయ్, కలపాల విజయలక్ష్మి, శంకర్, దేశింశెట్టి సూర్య, షేక్ కరీముల్లా, నాగిశెట్టి సుబ్బారావు, బొప్పన బాపనయ్య తదితరులున్నారు.

1-10-TERA PAGE 8:1-10-TERA PAGE 8.qxd 9/30/2024 8:40 PM Page 1



# 80% రికవరీ సాధించిన 'దేవర'

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ టైటిల్ పాత్రలో నటించిన చిత్రం దేవర. కొరటాల శివ దర్శకత్వం వహించారు. నందమూరి కళ్యాణ్ రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుధ ఆర్ట్స్ పతాకాలపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ.కె నిర్మించిన ఈ మూవీ సెప్టెంబర్ 27న వరల్డ్ వైడ్ గ్రాండ్ రిలీజ్ అయింది. బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కథానాయికగా నటించిన ఈ చిత్రంలో బాలీవుడ్ వెర్సటైల్ స్టార్ సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడి పాత్రలో నటించారు. భారీ అంచనాలతో విడుదలైన దేవర చిత్రం బాక్సాఫీస్ దగ్గర సెన్సేషన్ క్రియేట్‌చేస్తోంది. ప్రపంచవ్యాప్తంగా భారీఎత్తున విడుదలైన ఈచిత్రం తొలి రోజున రూ.172 కోట్ల వసూళ్లను సాధించింది. అదే స్పీడుని కొనసాగిస్తోంది. ఈ వారాంతం ముగిసే వరకు అంటే ముడు రోజుల్లోనే రూ.304 కోట్ల గ్రాస్‌కలెక్షన్స్‌ను సాధించడం విశేషం. ఇప్పటి వరకు వచ్చిన కలెక్షన్స్ చూస్తుంటే 80శాతం రికవరీఅయ్యింది. తెలుగు రాష్ట్రాల్లో దేవర మూవీ బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తోంది. ఇప్పటి వరకు తెలుగు రాష్ట్రాల్లో రూ.87.69 షేర్ కలెక్షన్స్ సాధించింది. అలాగే హిందీలోనూ చక్కటి వసూళ్లు వస్తున్నాయి. నార్త్ బెల్ట్‌లో దేవర సినిమా కలెక్షన్స్ నెమ్మదిగా పెరుగుతూ వస్తున్నాయి. హ్యూజ్ ఎక్స్‌పెక్టేషన్స్‌తో ప్రారంభమైన ఈ సినిమా అదే జోరుని కొనసాగిస్తోంది. నాలుగో రోజు కూడా థియేటర్స్ అన్నీ హౌస్ ఫుల్ కలెక్షన్స్‌తో కొనసాగుతుండడం విశేషం. దేవర సినిమాకు ప్రేక్షకుల నుంచి ఎక్స్‌ట్రార్డినరీ రెస్పాన్స్ వస్తోంది. సోషల్ మీడియాలో సినిమాను అద్భుతమని ప్రశంసిస్తూ రివ్యూస్ పోస్ట్ చేస్తున్నారు ఆడియన్స్. సముద్ర తీర నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమాలో మేజర్ అంశాలతో పాటు భయం లేని వారియర్స్ చుట్టూ చెప్పిన కథ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఎన్టీఆర్ హీరోగా నటించిన ఈ చిత్రంలో జాన్వీ కపూర్, సైఫ్ అలీఖాన్‌లతో పాటు ప్రకాష్ రాజ్, శ్రీకాంత్, షైన్ టామ్ చాకో, అజయ్, గెటప్ శీను తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటించారు. శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్‌గా, ఆర్. రత్నవేలు సినిమాటోగ్రాఫర్‌గా, సాబు సిరిల్ ప్రొడక్షన్ డిజైనర్‌గా, అనిరుద్ సంగీత దర్శకుడిగా వర్క్ చేశారు. దేవర సినిమా తెలుగుతో పాటు తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లోనూ రిలీజ్ అయ్యింది.



# ప్రేక్షకుల్ని ఆకట్టుకునే మూవీ 'కలి'

యంగ్ హీరోలు ప్రిన్స్, నరేష్ అగస్త్య నటిస్తున్న సినిమా కలి. ఈచిత్రాన్ని ప్రముఖ కథా రచయిత కె.రాఘవేంద్ర రెడ్డి సమర్పణలో రుద్ర క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తోంది. శివ శేషు దర్శకత్వం వహిస్తున్నారు. లీలా గౌతమ్ వర్మనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సైకలాజికల్ థ్రిల్లర్ కథతో తెరకెక్కిన ఈ సినిమా అక్టోబర్ 4న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈనేపథ్యంలో చిత్ర విశేషాలను తన ఇంటర్వ్యూలో తెలిపారు దర్శకుడు శివ శేషు. చిన్నప్పటి నుంచి సాహిత్య చదవడం, రచనలు చేయడం అలవాటు. స్క్రిప్ట్ బాగా రాస్తాను. దర్శకుడు కావాలన్నది నా కోరిక. కొంతకాలం బిజినెస్ చేశాను. కానీ తిరిగి నేను ఇష్టపడే చిత్ర పరిశ్రమకే వచ్చాను అన్నారు. లాక్ డౌన్ టైమ్‌లో కలి పేరుతో స్క్రిప్ట్ రెడీ చేశాను. ప్రిన్స్‌కు చెబితే చాలా బాగుంది చేద్దామని అన్నారు. రుద్ర క్రియేషన్స్ బ్యానర్‌పై గౌతమ్ వర్మ ప్రొడ్యూస్ చేసేందుకు ముందుకొచ్చారు. అలా మా కలి మూవీ మొదలైంది. అయితే ప్రారంభంలో కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నాం. జగపతి బాబుని ఓ క్యారెక్టర్‌కు అనుకున్నాం. అయితే మూవీ ప్రొడక్షన్‌కు జగపతి బాబు కాస్టింగ్ సెట్ కాలేదు. దాంతో నరేష్ అగస్త్యకు ఈ కాన్సెప్ట్ చెప్పాను ఆయనకు బాగా నచ్చి మూవీలో నటించారు. కలి కథ సిద్ధమయ్యాక యేడాదిన్నర ప్రీ ప్రొడక్షన్, కాస్టింగ్‌కు టైమ్ పట్టింది. ఈ సినిమా ఒక లొకేషన్‌లో జరుగుతుంది. ఫిలింసిటీలో సెట్ వేశాం. మా సినిమా పనిచేసిన కాస్ట్ అండ్ క్రూ టీమ్ అంతా యంగ్ బ్యాచ్. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు ఆత్మహత్యలు పరిష్కారం కాదు అనే అంశాన్ని మా మూవీలో చెబుతున్నాం. ఓ సర్వే ప్రకారం ప్రపంచం లో 70శాతం మంది ఏదో ఒక సందర్భంలో ఆత్మహత్య ఆలోచన చేస్తున్నారు. కలి చిత్రంలో ప్రిన్స్ చేసిన శివరామ్ క్యారెక్టర్ చాలా మంచి వ్యక్తం. అతని మంచితనం వల్ల ఎన్నో ఇబ్బం దులు ఎదుర్కొంటాడు. మెత్తగా ఉండే వాడిని సొసైటీ ఆడుకుంటుంది. అలా అతి మంచితనంతో ఉన్న శివరామ్ సమస్యల వల్ల ఆత్మహత్య చేసుకోవాలని అనుకుంటాడు. ఆ సమయంలో అతని ఇంటికి ఓ అపరిచిత వ్యక్తి వస్తాడు. ఈ క్యారెక్టర్ నరేష్ అగస్త్య చేశాడు. అతను వచ్చాక శివరామ్ లైఫ్‌లో జరిగిన ఘటనలు ఏంటి అనేది ఈ చిత్ర కథాంశం.



# సాయి దుర్గ తేజ్ రూ.5లక్షల విరాళం

మరోసారి తన మంచి మనసు చాటుకున్నారు సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్. చిన్నారి గుండెలకు తన వంతు భరోసా కల్పించారు. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా ప్యూర్ లిటిల్ హార్ట్స్ ఫౌండేషన్ హైదరాబాద్ బంజారాహిల్స్ రెయిన్ బో చిల్డ్రన్స్ హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు సాయి దుర్గ తేజ్. చిన్నారుల్లో హృదయ సంబంధ సమస్యలకు చికిత్స అందించేందుకు ప్యూర్ లిటిల్ హార్ట్స్ ఫౌండేషన్ చేస్తున్న ప్రయత్నాన్ని సాయి దుర్గ తేజ్ అభినందించారు. ఈ సంస్థకు తన వంతుగా 5 లక్షల రూపాయల విరాళాన్ని అందించారు. మనమంతా కలిసి పిల్లల ఆరోగ్యకరమైన భవిష్యత్తును సృష్టిద్దామంటూ పిలుపునిచ్చారు సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్. ఆయన మంచి మనసును రెయిన్‌బో చిల్డ్రన్ హాస్పిటల్ వైద్యులు, ప్యూర్ లిటిల్ హార్ట్స్ ఫౌండేషన్ నిర్వాహకులు ప్రశంసించారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుండే సాయి దుర్గతేజ్, ఇటీవల రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు, వరదలతో ఇబ్బందిపడిన తెలుగు ప్రజలను ఆదుకునేందుకు తన వంతుగా 20 లక్షల రూపాయల విరాళాన్ని అందించారు. అలాగే విజయవాడలో పర్యటించి అమ్మ అనాథాశ్రమానికి 2 లక్ష రూపాయలు, ఇతర సేవా సంస్థలకు 3 లక్షల రూపాయలు విరాళం అందచేశారు. తనకు వీలైనంత సేవా కార్యక్రమాలు చేస్తూ అవసరంలో ఉన్న వారికి అండగా నిలబడుతూ రియల్ హీరో అనిపించుకున్నారు సాయి దుర్గ తేజ్.



# 'తండేల్' వెయ్యి మంది ఆర్టిస్టులతో సాంగ్ షూట్

యువ సామ్రాట్ నాగ చైతన్య మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా మూవీ తండేల్. చందూ మొండేటి దర్శకత్వంలో అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై బన్నీ వాస్ గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా డి.మత్స్యలేశం గ్రామంలో జరిగిన నిజ జీవిత సంఘటనల ఆధారంగా రూపొందిస్తున్నారు. నిజమైన సంఘటనలే అయినప్పటికీ, ఇద్దరు ప్రేమికుల మధ్య వారి జీవితాల్లో జరిగిన ఎమోషన్స్, ఇన్సిడెన్స్ చాలా గ్రిప్పింగ్‌గా ఫిక్షనల్ స్టోరీ కంటే థ్రిల్లింగ్‌గా ఉండబోతున్నాయి. శైవ క్షేత్రం దక్షిణ కాశీగా పేరు గాంచిన పురాతన శివాలయం శ్రీకాకుళంలోని శ్రీ ముఖలింగం. ఇక్కడ మహాశివరాత్రి ఉత్సవాల్లో అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. దీని స్ఫూర్తితో, టీమ్ సినిమా కోసం అద్భుతమైన, మునుపెన్నడూ చూడని శివరాత్రి పాటను చిత్రీకరించింది. మ్యాసీవ్ సెట్స్, హై ప్రొడక్షన్ వాల్యూస్‌లో అద్భుతమైన శివరాత్రిని గ్రాండ్‌గా స్కేల్‌లో షూట్ చేశారు. దేవి శ్రీ ప్రసద్ ఒక టైమ్‌లెస్ క్లాసిక్ సాంగ్‌ని కంపోజ్ చేశారు. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ చేసిన ఈ సాంగ్‌లో నాగ చైతన్య,సాయి పల్లవి, వేలాది మంది డ్యాన్సర్‌లతో కలిసి అద్భుతంగా అలరించారు. ఈ శివరాత్రి పాట ఎనర్జిటిక్ పెర్ఫార్మెన్స్‌లతో నాగ చైతన్య కెరీర్‌లో స్పెషల్ సాంగ్స్‌లో ఒకటిగా ఉండబోతోంది. ఈ అద్భుతమైన శివరాత్రి పాటను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సాంగ్ షూట్ నుంచి రెండు పోస్టర్లను మేకర్స్ విడుదల చేశారు. నాగ చైతన్య, సాయి పల్లవి ఇద్దరూ డ్యాన్సర్లతో పాటు డ్యాన్స్ చేస్తూ సంప్రదాయ దుస్తులలో కనిపించారు. పోస్టర్లు హై ప్రొడక్షన్ వాల్యూస్, గ్రాండ్ స్కేల్‌ని ప్రజెంట్ చేశాయి. ఈ చిత్రానికి నేషనల్ అవార్డ్ విన్నింగ్ కంపోజర్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. షామ్‌దత్ సినిమాటోగ్రాఫర్, నేషనల్ అవార్డ్ విన్నర్ నవీన్ నూలి ఎడిటర్. శ్రీ నాగేంద్ర తంగాల ఆర్ట్ డిపార్ట్‌మెంట్‌ని నిర్వహిస్తున్నారు. తండేల్ మూవీ పాన్ ఇండియాలో తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది.






# 'మా' సభ్యులందరికీ ఫ్రీ హెల్త్ చెకప్ క్యాంప్..

మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ సభ్యులందరికీ కూడా ఫ్రీ మాస్టర్ హెల్త్ చెకప్ క్యాంప్‌ను నిర్వహించారు. మా ఆధ్వర్యంలో ప్రెసిడెంట్ విష్ణు మంచు, వైస్ ప్రెసిడెంట్ మాదాల రవి ఈ హెల్త్ క్యాంప్‌ను జివికె హెల్త్ హబ్ ద్వారా ఏర్పాటు చేశారు. ఈ ఫ్రీ హెల్త్ చెకప్‌లో 'మా' సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం మీడియాతో విష్ణు మంచు మాట్లాడుతూ, డా.శాస్త్రికి, జివికె హెల్త్ హబ్‌కు థాంక్స్. మా సభ్యులందరికీ ఫ్రీ హెల్త్ చెకప్ క్యాంప్ నిర్వహిస్తున్నారు. ఉదయం 7 గంటల నుంచి హెల్త్ క్యాంప్ ప్రారంభమైంది. వేల ఖర్చుతో కూడుకున్న ఈ హెల్త్ చెకప్‌ను ఫ్రీగా అందిస్తున్నందుకు థాంక్స్. ఇది ఇకపై ఇలా కొనసాగాలని కోరుకుంటున్నాను అని అన్నారు. మాదాల రవి మాట్లాడుతూ జివికె హెల్త్ హబ్‌తో కలిసి మాస్టర్ చెకప్‌ను గ్రాండ్‌గా నిర్వహిస్తున్నాం. మా అధ్యక్షుడు విష్ణు మంచు మాసభ్యుల ఆరోగ్యానికి ఎప్పుడూ ప్రాధాన్యత ఇస్తుంటారు. ఇది మాఆధ్వర్యంలో నాలుగో హెల్త్ క్యాంప్. మా సభ్యుల ఆరోగ్యం, సంక్షేమం కోసం హెల్త్ కార్డులను జారీ చేశాం. వాటిని అందరూ వినియోగించుకోవాలి. దేశంలో అత్యవసర సేవల విషయంలో జివికె సంస్థ చేస్తున్న కృషి అందరికీ తెలిసిందే. మా సభ్యుల కోసం ఇలా హెల్త్ క్యాంప్‌ను ఏర్పాటు చేసేందుకు సాయం చేసిన జివికెకి థాంక్స్ అని అన్నారు. శివ బాలాజీ మాట్లాడుతూ, మా ఆధ్వర్యంలో ఇది నాలుగో ఫ్రీ హెల్త్ క్యాంప్. జివికె హెల్త్ హబ్ ద్వారా ఇది చాలా సక్సెస్ ఫుల్‌గా జరిగింది. అందరికీ థాంక్స్ అని అన్నారు. డా.శాస్త్రి మాట్లాడుతూ, వరల్డ్ హార్ట్ డే. హార్ట్ ఎటాక్‌లు రాకుండా నిరోధించాలి. డైట్, హెల్త్ పట్ల అందరూ అవగాహనతో ఉండాలి. ఒత్తిడిని తగ్గించుకోవాలి. ఆర్టిస్టులకి ఎక్కువగా స్ట్రెస్ ఉంటుంది. అందుకే వీరి కోసం స్పెషల్‌గా మాస్టర్ చెకప్ చేస్తున్నాం. తగినంత నిద్ర, స్పిరిట్యువల్ హెల్త్ కూడా చూసుకోవాలని అన్నారు.




# 'శ్వాగ్' ట్రైలర్ రిలీజ్

కంటెంట్ కింగ్ శ్రీవిష్ణు, ట్యాలెంటెడ్ డైరెక్టర్ హసిత్ గోలి 'రాజ రాజ చోర' బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత యూనిక్ ఎంటర్‌టైనర్ శ్వాగ్‌తో అలరించడానికి రెడీ అయ్యారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మరో 4 రోజుల్లో సినిమా విడుదలకు సిద్ధమవుతుండగా, మేకర్స్ థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు. 1551 నుంచి మగవాడి ప్రయాణం అంటూ ట్రైలర్ ప్రారంభమవుతుంది. స్వాగనిక రాజవంశంలో ప్రతి రాజు మగ వారసుడిని కలిగి ఉండాలని కోరుకుంటాడు. అయితే 1970ల నుంచి ఈ వంశానికి చెందిన యయాతి సాదాసీదా జీవితాన్ని గడుపుతాడు. అతనికి కుమార్తెలు మాత్రమే ఉంటారు. మరొక యుగానికి చెందిన భవభూతి, సింగ తన వారసుడిని తెలుసుకుంటాడు. రాజవంశం నిధిని అప్పగించడం అతని బాధ్యత. అయితే వింజమర రాణి దీన్ని అడ్డుకోవడానికి ప్రయత్నిస్తుంది. విభిన్న టైమ్‌లైన్‌లలో సెట్ చేయబడిన కథ, జెండర్ గేమ్స్‌ని ట్రైలర్ చాలా ఆసక్తికరంగా ప్రజెంట్ చేసింది. దర్శకుడు హసిత్ గోలి ఈ ట్రైలర్ ద్వారా ప్లాట్‌ను క్లారిటీ, ఇన్‌సైట్‌తో అందించారు. శ్రీ విష్ణు 4 డిఫరెంట్ గెటప్‌లలో అద్భుతమైన నటన కనబరిచారు. భిన్నమైన బాడీ లాంగ్వేజ్, డిక్షన్, గెటప్‌లతో అరించారు. భవభూతి పాత్ర ఎక్స్ ట్రార్డినరీగా ఉంది. రీతూ వర్మకు ఇంపార్టెంట్ క్యారెక్టర్లో న అద్భుతమైన నటనతో ఆకట్టుకుంది. మీరా జాస్మిన్ తన రీఎంట్రీలో చేస్తున్న చిత్రంలో చాలా కీలక పాత్రను పోషించింది. దక్ష నగర్కర్, శరణ్య ప్రదీప్, సునీల్ తమ పాత్రలతో ఆకట్టుకున్నారు. ఎంటర్‌టైన్‌మెంట్, యాక్షన్, ఫన్ అన్నీ ఎలిమెంట్స్ అద్భుతంగా ఉన్నాయి. వేదరామన్, శంకరన్ బ్రిలియంట్ సినిమాటోగ్రఫీ, వివేక్ సాగర్ ఎక్సలెంట్ స్కోర్‌తో ట్రైలర్‌ని మరింతగా ఎలివేట్ చేశారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ప్రొడక్షన్ వాల్యూస్ ఉన్నంతగా ఉన్నాయి. జిఎం శేఖర్ ఆర్ట్ డైరెక్టర్ కాగా, నందు మాస్టర్ స్టంట్ డైరెక్టర్. అక్టోబర్ 4న విడుదల కాన్ను ఈ సినిమా, ఎంటర్‌టైన్‌మెంట్ అల్టిమేట్ డోస్ ట్రైలర్‌తో అంచనాలని మరింతగా పెంచింది. నటీనటులు: శ్రీవిష్ణు, రీతూవర్మ, మీరా జాస్మిన్, రక్ష నాగర్కర్, శరణ్య ప్రదీప్,సునీల్, రవిబాబు, గెటప్ శ్రీను, గోప రాజు రమణ.



# 'రహస్యం ఇదం జగత్' టీజర్!

కొత్తదనంతో కూడిన చిత్రాలను, వైవిధ్యమైన కథలను మన తెలుగు ప్రేక్షకులు ఆదరించడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు. ఇక వాళ్లతో ఆసక్తిని కలిగించే సైన్స్ ఫిక్షన్ అండ్ మైతాలాజికల్ థ్రిల్లర్స్ అంటే, అందునా మన పురాణాలు, ఇతిహాసాల గురించి ఏదైనా అంశంతో రూపొందిన చిత్రమంటే ఎంతో ఆసక్తితో చూస్తారు. సరిగ్గా అలాంటి జానర్‌లోనే రాబోతున్న చిత్రం రహస్యం ఇదం జగత్. రాకేష్ గలేబి, స్రవంతి పత్తిపాటి, మానస వీణ, భార్గవ్ గోపీనాథం ముఖ్యతారలుగా రూపొందుతున్న చిత్రం రహస్యం ఇదం జగత్. సింగిల్ సెల్ యూనివర్స్ ప్రొడక్షన్ పతాకంపై కోమల్ ఆర్ భరద్వాజ్ దర్శకత్వంలో పద్మ రావినూతుల, హిరణ్య రావినూతుల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సైన్స్ ఫిక్షన్ అండ్ మైథలాజికల్ థ్రిల్లర్‌గా ఈ చిత్రం రూపొందుతుంది. నవంబరు 8న చిత్రం విడుదల కానుంది. ఇటీవల ఈ చిత్రం నుంచి విడుదల చేసిన ప్రమోషనల్ కంటెంట్ డేట్ అనౌన్స్‌మెంట్ గ్లింప్స్‌కు అనూహ్యమైన స్పందన వచ్చింది. కాగా ఈ చిత్రం టీజర్‌ను అమెరికాలోని డల్లాస్‌లో విడుదల చేశారు మేకర్స్ తొలి సారిగా ఓ తెలుగు చిత్రం అమెరికాలో టీజర్ విడుదల చేయడం ఇదే తొలిసారి. డల్లాస్‌లోని యూనివర్శిటీ ఆఫ్ టెక్సాస్ డల్లాస్‌లో జరిగింది. అక్కడ ఉన్న క్యాంపస్ మూవీ థియేటర్‌లో టీజర్ ఆవిష్కరణ జరిగింది. ఈ వేడుకలో యూనివర్శిటీ స్టూడెంట్స్‌తో పాటు అమెరికాలోని సినీ ప్రేమికులు, తానా నాటా అసోసియేషన్ ప్రతినిధులతో పాటు ఇతర తెలుగు అసోసియేషన్ సభ్యులు కూడా హాజరయ్యారు. ఇప్పటి వరకు యుఎస్‌లో ఇలాంటి ఫంక్షన్ జరగడం ఇదే తొలిసారి కావడంతో భారీ ఎత్తున ఆడియన్స్ హాజరయ్యారు.త



# 'మిస్టర్ ఇడియట్' ట్రైలర్ లాంచ్

మాస్ మహరాజ్ రవితేజతమ్ముడు రఘు కొడుకు మాధవ్ హీరోగా నటిస్తోన్న సినిమా 'మిస్టర్ ఇడియట్'. ఈచిత్రంలో సిమ్రాన్ శర్మ హీరోయిన్‌గా నటిస్తోంది. జెజెఆర్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఎల్ఎల్‌పి పతాకంపై శ్రీమతి యలమంచి రాణి సమర్పణలో నిర్మాత జెజె ఆర్ రవిచంద్ మిస్టర్ ఇడియట్ సినిమాను నిర్మిస్తున్నారు. పెళ్లి సందడి చిత్రంతో కమర్షియల్ హిట్ అందుకున్న దర్శకురాలు గౌరీ రోణంకి డైరెక్ట్ చేస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీఅవుతోంది. హైదరాబాద్‌లో మిస్టర్‌ఇడియట్ సినిమా ట్రైలర్ రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎడిటర్ విప్లవ్ నైషధం మాట్లాడుతూ, మిస్టర్ ఇడియట్ కంటెంట్ ఉన్న మంచి కమర్షియల్ మూవీ. ఈ చిత్రంతో మాధవ్, సిమ్రాన్ పరిచయం అవుతున్నా, వాళ్ల నటన ఎక్కడా కొత్తవాళ్లు చేసినట్లు అనిపించదు. ఈ చిత్రానికి వర్క్ చేసే అవకాశం ఇచ్చిన డైరెక్టర్‌కి, ప్రొడ్యూసర్ రవిచంద్‌కి థాంక్స్ అన్నారు. సినిమాటోగ్రాఫర్ రామ్ రెడ్డి మాట్లాడుతూ, మిస్టర్ ఇడియట్ సినిమా ట్రైలర్ చాలా బాగుంది. నిర్మాత రవిచంద్ నా మిత్రుడు. గతంలో హ్యాష్ ట్యాగ్ బ్రో అనే సినిమా చేశాడు. అది ఒటిటిలో రిలీజైంది. మరో సినిమా చేయాలనుకున్నప్పుడు ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ కథతోనే సినిమా నిర్మించాలని ప్లాన్ చేశాడు. పెళ్లి సందడి సినిమా వంటి చక్కటి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చేసిన గౌరి దగ్గర ఉన్న స్క్రిప్ట్ నచ్చి మిస్టర్‌ఇడియట్ ప్రారంభించాడు. ఈ సినిమాలో మాధవ్, సిమ్రాన్ పోటా పోటీగా మూవీచివరి దాకా నటించారు. వాళ్లు ఎక్కడా కొత్త యాక్టర్స్ అనిపించదు. మంచి టెక్నీషియన్స్ ఈ సినిమాకు వర్క్ చేశారు. సినిమా డెఫనెట్‌గా మీ అందరికీ నచ్చుతుంది అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ అనూప్ రూబెన్స్ మాట్లాడుతూ, మిస్టర్ ఇడియట్ సినిమాకు వర్క్ చేయడం మంచి ఎక్స్‌పీరియన్స్ ఇచ్చింది. గౌరీ వండర్ ఫుల్ డైరెక్టర్. మాధవ్, సిమ్రాన్ ఈ చిత్రంతో తెరకు పరిచయం అవుతున్నారు. ఈ సినిమా వారితో పాటు మా టీమ్ అందరికీ బిగ్ హిట్ ఇవ్వాలని కోరుకుంటున్నా అన్నారు. డైరెక్టర్ గౌరి రోణంకి మాట్లాడుతూ మిస్టర్ ఇడియట్ సినిమాకు మా టీమ్ ఎంతో సపోర్ట్ చేసింది. మ్యూజిక్ డైరెక్టర్ అనూప్‌కి సినిమా ప్రారంభంలోనే చెప్పాను. మీ మ్యూజిక్‌తో సినిమా హిట్టై పోవాలని, ఆయన మా కథను అర్థం చేసుకుని మంచి మ్యూజిక్ ఇచ్చారు అన్నారు. హీరో మాధవ్ మాట్లాడుతూ, ఫస్ట్ టైమ్ మీడియా ముందు మాట్లాడుతున్నా. మిస్టర్ ఇడియట్ ట్రైలర్ లాంచ్‌కు వచ్చిన డైరెక్టర్ ప్రశాంత్ శర్మకి థాంక్స్. అలాగే నిర్మాత బెక్కెం. వేణుగోపాల్‌కి థాంక్స్. మా సినిమాను మీ ముందుకు తీసుకురావడంలో కొద్దిగా లేట్ అయ్యింది. మేము శాటిస్ఫై అయ్యే వరకు సినిమాను రిలీజ్ చేయొద్దని భావించాం అన్నారు. హీరోయిన్ సిమ్రాన్ మాట్లాడుతూ, మిస్టర్ ఇడియట్ ట్రైలర్ రిలీజ్‌లో బాగా మాట్లాడేందుకు ప్రిపేర్ అయ్యా. కానీ మీ అందరి ఎనర్జీ చూశాక మాటలన్నీ మర్చిపోయా. ట్రైలర్ రిలీజ్‌కు వచ్చినదాని కంటే వెయ్యింతల ప్రేక్షకులు థియేటర్స్‌కు వచ్చి ఎంజాయ్ చేస్తారని ఆశిస్తున్నా అన్నారు. అతిథిగా వచ్చిన డైరెక్టర్ ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ, రవితేజ ఇండస్ట్రీలో ఎంతో మందిని ఎంకరేజ్ చేశారు. నన్ను కూడా ఆయన ఎంకరేజ్ చేశారు. ఈ ఫంక్షన్‌కు పిలిచినప్పుడు మాధవ్‌ను సపోర్ట్ చేయడం నా బాధ్యతగా భావించి వచ్చాను. నేను కాదు ఇండస్ట్రీలో చాలా మంది మాధవ్‌ను సపోర్ట్ చేస్తారు. సిసిఎల్‌కు వెళ్లినప్పుడు రఘు ఒక సాంగ్ చూపించారు. అది మిస్టర్ ఇడియట్‌లో మాధవ్ చేసిన సాంగ్. చాలా బాగుంది ఎవరు హీరో అని అడిగితే మా అబ్బాయి అని చెప్పారు అన్నారు.



1-10Pg5.qxd:1-10Pg5.qxd 01/01/01 7:03 AM Page 1





## మహారాష్ట్ర 'రాజ్యమాత'గా గోమాత

**ముంబయి,సెప్టెంబరు 30:** మహారాష్ట్ర ప్రభుత్వం ఆవును తమ రాష్ట్ర సంపదగా గుర్తించింది. "రాజ్యమాత గోమాత"గా ప్రకటిస్తూ నోటిఫికేషన్ జారీచేసింది. వేదాలు, పురాణాల్లో కూడా గోమాత ప్రాశస్త్యాన్ని గుర్తించారని, అందుకే గోమాతను రాజ్యమాతగా పరిగణిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీచేసింది. ఆయుర్వేదం, పంచగవ్య చికిత్సల్లో కూడా ఆవు పాలను వినియోగిస్తారని సేంద్రీయ వ్యవసాయంలో గోమూత్రం, ఆవుపేడను సుస్థిరంగా వినియోగిస్తారని, బహుళప్రయోజనకారి అయిన గోమాతను విస్మరించడం భావ్యం కాదని మహారాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇందుకు సంబంధించి ప్రభుత్వం చేసిన తీర్మానాన్ని రాష్ట్ర వ్యవసాయం, పాడి పశుసంవర్ధకశాఖ, మత్స్యశాఖ సర్క్యులర్‌ను జారీచేసింది. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు త్వరలో రాబోతున్న తరుణంలో గోమాతను దైవమాతగా భావిస్తూ ఆధ్యాత్మిక భావనలు, శాస్త్రీయ, చరిత్రాత్మక ప్రాధాన్యతను అందరికీ తెలియజేయాలని నిర్ణయించినట్లు పశుసంవర్ధకశాఖ వెల్లడించింది. శతాబ్దాలుగా గోమాత భారత సంస్కృతి సాంప్రదాయాల్లో భాగం అయిందని అందువల్లనే గోమాతను రాజ్యమాతగా పరిగణించినట్లు వెల్లడించింది. సేంద్రీయ వ్యవసాయంలో గోమూత్రం, గోవు పేడలను వినియోగించడం ద్వారా పౌష్టికాహార ఉత్పత్తులను సాధించుకునే అవకాశాలు పుష్కలంగా ఉన్నందుననే ఆవును రాజమాతగా గుర్తించినట్లు మహారాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

## సుప్రీం జోక్యంతో దళిత యువకుడికి ఐఐటి సీటు




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 30:** ప్రతిష్టాత్మకమైన ఐఐటి ధన్‌భాద్‌లో ఫీజు చెల్లించలేని పరిస్థితుల్లో న్యాయం కోరిన విద్యార్థికి సుప్రీంకోర్టు భరోసా ఇచ్చింది. ఒక ప్రతిభ ఉన్న దళిత బాలుడు ఇలా ఆతడు తన చదువు కాలాన్ని వృధా కానీయడం ఉపేక్షించదగినది కాదని, వెంటనే ఆతడికి అడ్మిషన్ ఇవ్వాలని సుప్రీం చీఫ్‌జస్టిస్ డివైచంద్ర చూడ్ ఐఐటి ధన్‌బాద్‌కు ఆదేశాలు జారీచేసారు. ఆతడు చెల్లించాల్సిన ఫీజు కోసం విద్యార్థి తండ్రి ఎస్సీఎస్టీ కమిషన్, జార్ఖండ్; మద్రాస్ న్యాయసేవా అథారిటీ, చివరకు హైకోర్టులను ఆశ్రయించినా ఫలితం దక్కలేదని, చివరకు సర్వోన్నత న్యాయస్థానానికి వచ్చాడంటే చదువుపట్ల ఆతనికి ఉన్న ఆపేక్ష, శ్రద్ధ, అకుంఠిత పట్టుదల అర్థం అవుతోందని సుప్రీం చీఫ్‌జస్టిస్ వ్యాఖ్యలుచేసారు. ఇలాంటి ప్రతిభ కలిగిన విద్యారులను ప్రోత్సహించాలని ఆయన సూచించారు. ఫీజు చెల్లించేందుకు నాలుగు రోజులే గడువు ఉంది. ఆతని తండ్రి ఉత్తరప్రదేశ్‌కు చెందినవాడు కావడం సాధ్యమైన అన్ని చోట్లా ఫీజు సొమ్ములకోసం తిరగడం కనిపించింది. మూడునెలల తర్వాత ఫీజు గడువు ముగిసపోయింది. దీనితో ఎస్సీఎస్టీ కమిషన్‌ను ఆశ్రయించాడు. ఆ తర్వాత జార్ఖండ్, మద్రాస్ హైకోర్టులను ఆశ్రయించినా న్యాయం జరగలేదు. చివరకు సుప్రీంకోర్టు తలుపులు తట్టాడు. ఇలాంటి యువ ప్రతిభావంతుడు వృధాగా పోనీయమని న్యాయపరంగా అన్ని సంస్థలను ఆశ్రయించాడు. పిల్లర్‌నుంచి పైవరకూ అన్ని చోట్లా తిరిగాడని, ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని, వెంటనే ఆతడికి సీటు ఇవ్వాలని ఐఐటి ధన్‌బాద్‌కు సుప్రీం చీఫ్‌జస్టిస్ ఆదేశాలు జారీచేసారు.

## భారతీయులకు అందుబాటులో మరో 2.5లక్షల వీసా అపాయింట్‌మెంట్లు




**వాషింగ్టన్, సెప్టెంబరు 30:** అమెరికా వెళ్లాలని అనుకునే భారతీయుకు అగ్రరాజ్యం మరో అవకాశం కల్పించింది. అదనంగా 2.5 లక్షల వీసా అపాయింట్‌మెంట్లను అందుబాటులో ఉంచుతున్నట్లు ప్రకటించింది. పర్యాటకులు, నైపుణ్యం కలిగిన కార్మికులతోపాటు విద్యార్థులకు ఇవి దోహదం చేస్తాయని తెలిపింది. ఈ మేరకు భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం సోషల్ మీడియా వేదికగా ప్రకటన విడుదల చేసింది. తాజాగా విడుదల చేసిన స్లాట్‌ల వల్ల వేలాది మంది భారతీయ దరఖాస్తుదారులు సకాలంలో ఇంటర్వ్యూలు పొందడానికి దోహదం చేస్తాయని అమెరికా రాయబార కార్యాలయం పేర్కొంది. అంతేకాకుండా అమెరికా-భారత్ సంబంధాలను మరింత బలోపేతం చేయడంలో కీలకమైన ప్రయాణాన్ని సులభతరం చేస్తుందని అభిప్రాయపడింది. వరుసగా రెండో యేడాది కూడా పది లక్షలకుపైగా నాన్ ఇమ్మిగ్రెంట్ వీసా అపాయింట్‌మెంట్లను చేపట్టినట్లు యుఎస్ ఎంబసీ పేర్కొంది. ప్రస్తుతం కుటుంబీలు, బిజినెట్, పర్యాటకులపై దృష్టి సారించింది. మరోవైపు గతేడాది మాదిరిగానే ఈసారి కూడా భారీ సంఖ్యలో విద్యార్థి వీసాలు జారీ చేసినట్లు అమెరికా రాయబార కార్యాలయం వెల్లడించింది. విద్యార్థి వీసాలు భారీగా జారీ చేయడం వరుసగా నాలుగోసారి కావడం గమనార్హం. అయితే, ఇప్పటివరకు ఎన్ని జారీ చేసిందనే విషయమై స్పష్టత ఇవ్వలేదు. 2023లో మాత్రం 1.4 లక్షల మంది భారతీయ విద్యార్థులకు అమెరికా వీసాలు ఇచ్చింది.

## ఇక ఇజ్రాయెల్‌పై సుదీర్ఘయుద్ధమే!

### హెజ్బుల్లా డిప్యూటీ చీఫ్ కమాండెంట్



**బీరూట్, సెప్టెంబరు 30:** ఇజ్రాయెల్ హెజ్బుల్లా మధ్యవైరం మరింత తీవ్రతరం అవుతోంది. భీకర దాడులతో హెజ్‌బొల్లాకు చెందిన కీలక నేతలను ఇజ్రాయిల్ హతమార్చడంతో ఉద్రిక్తతలు మరింతగాపెరిగాయి. నస్రల్లా మరణం తర్వాత హెజ్‌బొల్లా డిప్యూటి సెక్రటరీ జనరల్ తాత్కాలిక నాయకుడిగా నైమ్ కసేమ్ ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలోనే ఆయన తొలిసారి ప్రసంగించారు. ఇజ్రాయెల్‌పై పోరాటం కొనసాగుతుందని ప్రతిజ్ఞ చేసారు. భూతలదాడులుప్రారంభించాను కుంటే మేం కూడా సిద్ధమేనని, హెజ్బుఒల్లాలోని కీలక మిలిటరీక మాండర్లను లక్ష్యంగాచేసుకుని దాడులు చేసారు కానీ ఆ దాడులు మా సైనిక సామర్థ్యాలను ప్రభావితంచేయలేకపోయాయని, వారిస్థానంలో కొత్తవారిని భర్తీచేసామని, మాప్రాంతాలను రక్షించుకునేందుకు ఇజ్రాయిల్‌పై పోరాటంకొనసాగిస్తామని సంస్థ సుదీర్ఘయుద్ధానికి సిద్ధం అయిందని నైమ్ కసేమ్ చెప్పారు. హెజ్‌బొల్లా లక్ష్యంగా ఇజ్రాయెల్ భీకర దాడులతో విరుచుకుపడుతోంది. అధిపతి హసన్ నస్రల్లాప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. తర్వాత మరో కీలకనేతను కూడా ఐడిఎఫ్ దళాలు హతమార్చాయి. దీనితో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరోసారి భగ్గుమన్నాయి. దాడులుప్రారంభం అయిన తర్వాత నస్రల్లాతోనే సహా ఆరుగురు కీలక కమాండర్లు మరణించారు. లెబనాన్‌లో వేయికిపైగా మృతిచెందినట్లు తెలుస్తోంది. కాగా మరణించిన నస్రల్లా మృతదేహం స్వాధీనంచేసుకున్నట్లు ప్రకటించింది. ఆయన ఒంటిపై ఎలాంటి గాయాలు కనిపించలేదు. బాంబుల వర్షం కురిసిన సమయంలో షాక్‌కి గురై ఆయన ప్రాణాలు కోల్పోయి ఉండవచ్చనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే హెజ్‌బొల్లానుంచి స్పష్టత రాలేదు. ఇజ్రాయెల్ దాడులకారణంగా పదిలక్షలమంది తమ నివాసాలను వీడివెళ్లిపోయారని లెబనాన్ ప్రకటించింది.

## ఇజ్రాయెల్ కాల్పుల్లో సిరియా అధ్యక్షుడి సోదరుడు మృతి



**డమాస్కస్, సెప్టెంబరు 30:** సిరియా అధ్యక్షుడు బషర్ అల్ అసద్ సోదరుడు మహేర్ అల్ అసద్ ఇజ్రాయిలీ దళాలు కాల్చిచంపినట్లు ప్రక టిం చింది. ఇజ్రాయిలీ సైనిక అధికారులు ప్రకటించినా సిరియావైపునుంచి మాత్రం మహేర్ అల్ అసద్ హత్యను ధృవీకరిస్తూ అధికారిక ప్రక టనలు రాలేదు. ఇప్పటికే సిరియా అధ్యక్షుడు బషర్ అల్ అసద్ బావమరిది డమాస్కస్‌లో జరిగిన బాంబు పేలుడులో మరణించారు. జనరల్ అస్సెఫ్ షాకత్ అసద్ అక్క బుష్రాను వివాహమాడారు. కేబినెట్‌లో డిప్యూటి రక్షణ మంత్రిగా కొనసాగుతున్నారు అసద్ అంతర్గత సర్కిల్‌లో ఆస్సెఫ్‌కు అత్యంత ప్రాధాన్యం ఉం టుంది. అలాగే రక్షణమంత్రి దావుద్ రజీహా ను కూడా ఇజ్రాయిల్ దాడుల్లోనే చనిపోయారు. అం తర్గత వ్యవహారాల మంత్రి మహ్మాద్ షార్‌కు తీవ్ర గాయాలయ్యాయి.

# 'ఒకదేశం ఒకే ఎన్నిక'కు కేంద్రం కసరత్తు



**మొత్తం 18 సవరణలకు కోవింద్ కమిటీ సిఫారసులు**

**పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టాలని నిర్ణయం**

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 30:** ఒకదేశం ఒకే ఎన్నిక అమలుచేసేందుకుగాను కేంద్రం వచ్చే శీతాకాల సమావేశాల్లో మూడు బిల్లులను ప్రవేశ పెడుతోంది. వీటిలో రెండు బిల్లులు రాజ్యాంగ సవరణకు ఉద్దేశించినవి. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలు, స్థానిక సంస్థలకు దశలవారీగా ఎన్నికల నిర్వహణస్థానంలో ఏకకాలంలో అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు తర్వాత స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించేందుకు నిర్ణయించారు. ఈమేరకు మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ తన నివేదికను అందచేసిన సంగతి తెలిసిందే. కోవింద్ కమిటీ ఇప్పటికే ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించేందుకు సూచించింది. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలకు మొదటి విడత ఆ తర్వాత 100 రోజుల్లోపు స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని తీర్మానించింది. ఇందుకోసం రాజ్యాంగానికి 15 సవరణలు చేయాల్సి ఉంటుందని ప్రతిపాదించింది. ఈ 15 సవరణలను రెండు రాజ్యాంగసవరణ బిల్లులు ఆమోదించవేయాల్సి ఉంటుందని కూడా వెల్లడించింది. దీనితో ప్రభుత్వం కోవింద్‌కమిటీ సిఫారసులను 2029 నుంచి అమలుకు తీసుకురావాలని నిర్ణ యిం చింది. దేశంలోని 17 రాష్ట్రాలు అసెంబ్లీల కాల పరిమితి మూడు ఏళ్లకంటే తక్కువ కాలమే ఉంది. మొత్తం మూడు అధికరణాలకు సవరణలు చేయడంతోపాటు మొత్తం 12 కొత్త ఉప క్లాజ్‌లను చేర్చాల్సి ఉంటుందని కూడా కోవింద్ కమిటీ సూచించింది. ఈ మూడు చట్టాలు కూడా అసెంబ్లీలు ఉన్న కేంద్రపాలితప్రాంతాలకు సంబంధించినవి. దీనితో కొత్తగా చేర్చాల్సిన ఉప క్లాజ్‌లు సవరణలతోపాటు 18కి పెరిగాయి. అయితే వీటిని చట్టసభల్లో ఆమోదించేందుకు మూడింట రెండొంతుల మెజార్టీ అవసరం అవుతుంది. ఇందుకు ప్రభుత్వానికి 362 మంది సభ్యుల మద్దతు అవసరం అవుతున్నది. ఎన్డీయేకు 292 మంది సభ్యులు మాత్రమే ఉన్నారు. ఎక్కువ విపక్ష పార్టీలు, తటస్థంగా ఉన్న పార్టీలు కూడా ఈ ఏకకాలం ఎన్నికలను వ్యతిరేకిస్తున్నాయి. మిత్రపక్షంగా ఉంటూ వచ్చిన బిజెడి కూడా ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించింది. ఇపుడు రాజ్యాంగంలోని 82ఎ అధికరణానికి ఉపక్లాజ్(1) చేర్చడం అంటే నియమిత తేదిని చేర్చాల్సి ఉంటుంది. అలాగే ఉప క్లాజ్(2)ను 32ఎ అధికరణానికి చేర్చి లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలకు నియమనిబంధనలను తెలియజేస్తుంది. 83ఎ అధికరణం(2)కు కొత్తగా రెండు ఉపక్లాజ్‌లు (3)(4)లను చేర్చాలి. లోక్‌సభ కాల పరిమితి, రద్దుకు సంబంధించి వీటిని చేర్చాల్సి ఉంటుంది. ఏకకాలం ఎన్నికలు అన్న పదం చేర్చేందుకుగాను 327వ అధికరణాన్ని సవరించాల్సి ఉంటుంది. అలాగే ఉభయ సభల్లో ఆమోదం పొందిన తర్వాత దేశంలో కనీసం 50శాతం రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోదించి కేంద్రానికి తిప్పిపంపాల్సి ఉంటుంది. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి కూడా 50 శాతం రాష్ట్రాల అసెంబ్లీల ఆమోదం పొందాల్సి ఉంటుంది.

ఇక రెండో రాజ్యాంగ సవరణ బిల్లులో ఓటర్ల జాబితాల తయారీ ఎన్నికల సంఘంతో సంప్రదింపులు, రాష్ట్రాల ఎన్నికల కమిషన్లతో సంప్రదింపులకు సంబంధించి చేయాల్సి ఉంటుంది. మున్సిపాలిటీలు, పంచాయతీలకు సంబంధించి ఏకకాలంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన సవరణలో 324(ఎ) అధికరణానికి సవరణలుచేయాల్సి ఉంది. ఇక మూడో బిల్లును మూడు చట్టాల్లోని ఉన్న నిబంధనలను సవరించడానికి సంబంధించింది. అసెంబ్లీలతో కూడిన కేంద్రపాలిత ప్రాంతాల్లో వీటిని అమలుచేయాలి. పుదుచ్చేరి, జమ్ము కాశ్మీర్, ఢిల్లీ రాష్ట్రాల అసెంబ్లీల నియమనిబంధనలు మార్చాల్సి ఉంటుంది. ఇందుకోసం జాతీయ రాజధాని ప్రాదేశికప్రాంతం ఢిల్లీచట్టం 1991ని కూడా సవరించాలి. అలాగే కేంద్రపాలిత ప్రాంతాల చట్టం 1963ను, జమ్ముకాశ్మీర్ పునర్ వ్యవస్థీకరణ చట్టం 2019ని కూడా సవరించాల్సి ఉంటుంది.

## టెహ్రాన్‌లో పర్యటించనున్న రష్యా ప్రధాని



**మాస్కో, సెప్టెంబరు 30:** హెజ్‌బొల్లా గ్రూప్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులతో పశ్చిమాసియా దద్దరిల్లుతోంది. ఇరాన్ మద్దతున్న ఆ గ్రూప్ చీఫ్ హసన్ నస్రల్లాను మట్టుబెట్టిన సంగతి విదితమే. ఈ దాడులు కొనసాగుతున్న వేళ.. రష్యా కీలక ప్రకటన చేసింది. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో తమ ప్రధాని మిఖాయిల్ మిషుస్తిన్ పర్యటించనున్నారని తెలిపింది. ఆ దేశ అధ్యక్షుడితో సమావేశం కానున్నారని వెల్లడించింది. ప్రస్తుత ఉద్రిక్తతల వేళ.. ఇప్పటికే ఇరాన్, లెబనాన్ విదేశాంగ మంత్రులతో రష్యా విదేశాంగ మంత్రి చర్చలు జరిపారు. నస్రల్లా మరణాన్ని మరో రాజకీయ హత్యగా అభివర్ణించింది. లెబనాన్‌పై దాడులు ఆపాలని సూచించింది. ఇటు ఉక్రెయిన్‌తో రష్యా యుద్ధం చేస్తుంటే అటు ఇజ్రాయెల్, ఇరాన్‌ల మధ్య తీవ్ర ఉద్రికత్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ తరుణంలో రష్యా, ఇరాన్ తమ మైత్రిని పెంపొందించుకుంటున్నాయి. 'ఏ సంక్షోభానికైనా యుద్ధం సమాధానం కాదని మేము విశ్వసిస్తాం. యుద్ధంలో అన్నీ కోల్పోవాల్సి వస్తుంది. అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించి అగ్రరాజ్యం మాపై ఆంక్షలు విధించి వాణిజ్యపరమైన అవకాశాలు మూసేసింది. కష్టకాలంలో సాయం చేసేవారిని టెహ్రాన్ ఎప్పటికీ మరచిపోదు. మేము వ్యాపార సంబంధాలు పెంపొందించుకుంటున్నాం. అందులో భాగంగానే రష్యాతో వ్యాపార సంబంధాలు కొనసాగిస్తాం. ఇరాన్‌లో అన్ని వ్యాపారాలను ఎందుకు మూసివేశారో యూరోపియన్లు సమాధానం చెప్పాలి. ఇరాన్ ఏమైనా ఒప్పందాలను ఉల్లంఘించిందా?' అని ఇరాన్ ఉపాధ్యక్షుడు మహమ్మద్ జావేద్ జరీఫ్ ప్రశ్నించారు. ఇదిలా ఉంటే.. హెజ్‌బొల్లా అం తమే లక్ష్యంగా ముందుకు సాగుతోన్న ఇజ్రా యెల్.. తాజాగా లెబనాన్ రాజధాని బీరుట్ నగరంలో ఓ నివాస భవనంపై వైమానిక దాడులతో విరుచుకుపడింది. ఈ నగరంలోని నివాస సముదాయాలపై ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సు దాడులు చేయడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. హెజబొల్లా ఉగ్రవాదులు నివాస సముదాయాలోలన తమ ఆయుధాలు, క్షిపణులను దాచి పెట్టారని, వాటిని నిర్వీర్యం ఇప్పటికే ఐడిఎఫ్ ప్రకటించింది. పౌరులు ఆ ఇళ్లను ఖాళీ చేసి వెళ్లిపోవాలని హెచ్చరించిన సంగతి విదితమే.

## రెజ్లర్లను కలవడానికి ప్రధానికి 5 నిమిషాలు దొరకలేదా?

### మోడీపై ప్రియాంక విమర్శలు



**చండీగఢ్, సెప్టెంబర్ 30:** అసెంబ్లీ ఎన్నికలకు మరికొన్ని రోజులే మిగిలి ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆయా పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. అధికార పీఠాన్ని సొంతం చేసుకునేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే అంబాలలో కాంగ్రెస్ ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ వాద్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మోడీ సర్కార్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. మనదేశ స్టార్ రెజ్లర్లు అసలు ఏం చేశారు? న్యాయం కోసం రోడ్డుపై నిరసనలు తెలిపారు. అయినా, రెజ్లర్లను కలవడానికి ప్రధాని నరేంద్ర మోడీకి 5 నిమిషాల సమయం కూడా దొరకలేదు. ఇంతవరకు ఆయన ఒక్కసారి కూడా వారితో సమావేశం కాలేదు. రెజ్లర్లను బిజెపి ప్రభుత్వం రోడ్డున పడేసింది. ఒలింపిక్స్‌లో ఏం జరిగిందో ప్రజలంతా చూశారు. ఆత్మగౌరవం కోసం మీరంతా పోరాడుతున్నారు. ద్రవ్యోల్బణానికి వ్యతిరేకంగా పోరాడుతూనే ఉన్నారు. ఇంతవరకు మీ కోసం మోడీ సర్కార్ ఏమీ చేయలేదు. హర్యానా ప్రజలు ఆత్మగౌరవంతో జీవించాలంటే బిజెపి ప్రభుత్వాన్ని సాగనంపాల్సిన అవసరం ఉంది అంటూ ప్రియాంకగాంధీ విరుచుకుపడ్డారు. భారత రాజ్యాంగ మార్పు గురించి కొందరు నాయకులు మాట్లాడుతున్నారని, అలాంటి ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని హర్యానా ప్రజలకు ఆమె పిలుపునిచ్చారు. కాగా హర్యానాలో అక్టోబర్ 5న అసెంబ్లీ ఎన్నికలుజరగనుండగా ఫలితాలు 8న విడుదల కానున్నాయి. ఈ ఎన్నికల్లో అధికారాన్ని చేజిక్కించుకునేందుకు కాంగ్రెస్, బిజెపి తో సహా ఇతర పార్టీలు తీవ్రంగా యత్నిస్తున్నాయి. ఈ క్రమంలోనే రెజ్లర్ల సమస్యను ప్రియాంక ప్రస్తావిస్తూ ప్రధాని మోడీపై విమర్శలు కురిపించారు. ఈ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రాహుల్‌గాంధీ ఎన్డీయే ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల తరువాత హర్యానా లో మార్పు వస్తుంది. కానీ కేంద్రంలో మా ప్రభు త్వం ఏర్పాటయ్యాక పేదల జేబుల్లోకి ఎంత డబ్బు వెళుతోంది. వారి జేబుల నుంచి ఎంత బయటకు వస్తుందన్నది తెలుసుకుంటా. ఈ విషయాన్ని మాత్రం అంత సులభంగా వదిలిపెట్టను. ప్రస్తుతం హర్యానాలో పోటీకి దిగిన చిన్న పార్టీలు బిజెపి చెందినవే. వారి రిమోట్ కంట్రోల్ కాషాయ పార్టీ చేతిలో ఉంది. ప్రధానంగా కాంగ్రెస్, బిజెపి మధ్యే పోరు కొనసాగుతోంది అంటూ విమర్శలు చేశారు.

## కర్ణాటక ముఖ్యమంత్రిపై ఇడి కేసు నమోదు

### మనీలాండరింగ్ అభియోగాలతో ఇసిఐఆర్ దాఖలు



**బెంగళూరు, సెప్టెంబరు 30:** కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్యపై ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మనీలాండరింగ్ అభియోగాలతో కేసులు నమోదు చేసారు. ముడా భూకుంభకోణంలో పెద్దఎత్తున సొమ్ము చేతులు మారిందని చెపుతూ ఈడీ అధికారులు లోకాయుక్త నమోదుచేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా కేసులునమోదుచేసారు. ఈడీ అధికారులు లోకాయుక్త నివేదిక ఆధారంగానే ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్‌ఫర్మేషన్ రిపోర్టు నమోదుచేసారు. సిద్దరామయ్య, ఆయన భార్య బిఎం పార్వతి, బావమరిది మల్లిఖార్జున స్వామి, భూమిని విక్రయించిన దేవరాజులపై కేసులు నమోదయిన సంగతి తెలిసిందే. ఇపుడు ఈడీ అధికారులు కూడా వీరందరిని విచారించనున్నారు. దేవరాజునుంచి భూమిని కొనుగోలుచేసి సిద్దరామయ్య భార్యకు బహుమతిగా ఇచ్చినట్లు రికార్డుల్లో చూపించడాన్ని లోకాయుక్త, ఇతర దర్యాప్తు సంస్థలు తప్పుపట్టాయి. బెంగళూరులోని ఒక ప్రత్యేక కోర్టు గతవారమే లోకాయుక్త పోలీసులు కేసులునమోదుచేయాలని ఆదేశించడంతో ముడా కుంభకోణానికి ప్రాధాన్యం పెరిగింది. గవర్నర్ తావర్‌చంద్ గెహ్లోత్ సీఎం సిద్దరామయ్యను ప్రాసిక్యూషన్‌చేసేందుకు అనుమతి మంజూరుచేయడం ఆపై హైకోర్టు సమర్థించిన నేపథ్యంలో ఈ ముడా భూకుంభకోణం మరింతగా తెరపైకి వచ్చింది. 14 భూమి ప్లాట్లను అక్రమంగా, చట్టవ్యతిరేకంగా కేటాయింపులు జరిపారని తేల్చారు. తాజాగా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఆయనపై మనీలాండరింగ్ అభియోగాలు నమోదుచేసారు. ఎఫ్ఐఆర్‌నమోదయిందంటే ఈడీ అధికారులకు నిందితుడుగా చేర్చినవారిని ప్రశ్నించడం ఆపై వారి ఆస్తులు జప్తుచేసే అధికారాలు కూడాఉన్నాయి. అంతేకాకుండా విచారణలో నిందితులుగా భావిస్తున్నవారిని అరెస్టుచేసే అధికారాలు కూడా ఉన్నాయి. 76 ఏళ్ల సిద్దరామయ్య ముడా వ్యవహారంతో తనపై కక్షతీర్చుకునే కుట్రలు జరుగుతున్నాయని తానేమి భయపడనని రాజకీయంగా నమోదయిన కేసు అని కొట్టిపారేసారు. కోర్టు తనపై దర్యాప్తుచేయాలని ఆదేశించినా తాను మాత్రం రాజీనామా చేయబోనని వెల్లడించారు.

## స్పీడు తగ్గించమన్నాడని కానిస్టేబుల్‌ను ఈడ్చుకెళ్లిన కారు!



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 30:** దేశరాజధాని ఢిల్లీ రహదారులపై మరో దారుణం జరిగింది. ఒక కారు అతివేగంగాపోలీస్ కానిస్టేబుల్‌ను ఢీకొట్టి ఆపై ఈడ్చుకుంటూ వెళ్లింది. తలకు తీవ్ర గాయాలయిన ఆతడు ఆసు పత్రికి తీసుకెళ్లేలోపే మరణించాడు. వేగం తగ్గించమని ఆకారు డ్రైవర్‌కు చెప్పడమే ఆ పోలీస్ తప్పిదం అయింది. ఒళ్లు గగు ర్పొ డిచే ఈ ఘోరం సీసిటివి కెమేరాలో రికార్డు అయింది. సందీప్‌అనే 30 ఏళ్ల కానిస్టే బుల్ మఫ్టీలో నాంగ్లోయి ప్రాంతంలో మోటా రుసైకిల్‌పై గస్తీ నిర్వహిస్తుండగా వెనకనుంచి వ్యాగన్ ఆర్ కారు అతివేగంగా వస్తుండడాన్ని గమనించాడు. నెమ్మదిగా వెళ్లమని సైగచేసి ముందుకు కదిలాడు. కానీ ఆ కారుడ్రైవర్ మరింత వేగంగా పోనిచ్చి మోటారుసైకిల్‌పై ఉన్న సందీప్‌ను ఢీకొట్టి ఈడ్చుకెళ్లాడు. దానితో ఆతడి తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు ఆసుపత్రికి తీసుకెళ్లేలోపలే ఆతడు ప్రాణాలు కోల్పోయాడు. ఆకారులోని ఇద్దరు వ్యక్తులు కారును వదిలేసి పరారయ్యారు. హత్యకేసు నమోదుచేసిన పోలీసులు నిందితులకోసం గాలిస్తున్నారు. నిందితులిద్దరిలో ఒకరు అక్రమ మద్యం వ్యాపారం చేస్తుంటాడని సమాచారం. కాగా ఢిల్లీలో రోడ్డుప్రమాదాలపై వాగ్వాదాలు హింసాత్మక ఘటనలకు దారితీస్తున్నాయి. గతనెల ఫరీదాబాద్‌లో తమ కారును తగిలాడనే కోపంతో ఆటోడ్రైవర్‌ను కొందరు వ్యక్తులు కొట్టి చంపారు. జులైలో ఇలాగే రోడ్డుపై గొడవతో ఒక వ్యక్తి మోటారుసైకిల్‌పై ఇద్దరుపిల్లలతోకలిసి వెళుతున్న దంపతులపై కాల్పులుజరిపాడు. బుల్లెట్ తగిలి 30 ఏళ్ల మహిళ చనిపోయింది.



## 29 యేళ్లుగా పరారీలో ఉన్న 65 యేళ్ల మహిళ అరెస్టు

**ముజఫరానగర్(యుపి), సెప్టెంబరు 30:** వరకట్న వేధింపుల కేసుకు సంబంధించి 29 ఏళ్లుగా పరారీలో ఉన్న 65 ఏళ్ల మహిళను యూపి పోలీసులు అరెస్టుచేసారు. ఆదివారం ఆమె నివసిస్తున్న బరౌత్ పట్టణంలోని ఆమె నివాసంనుంచే ఆమెను అదుపులోకి తీసుకున్నారు. ఆమె పేరు వారిసా అని పోలీసులు తెలిపారు. గడచిన 29 ఏళ్లుగా పొరుగుననే ఉన్న భాగ్‌పట్ జిల్లాలో పోలీసులకు దొరక్కుండా తిరుగుతున్నట్లు తేలింది. రహీసు భార్య వారిసా 1995లో దాఖలయిన కేసుకు సంబంధించి నిందితురాలిగా ఉన్నారు. 498(ఎ) వరకత్న వేధింపులు, 323(ఉద్దేశ్యపూర్వకంగా అవమానించడం), సెక్షన్ 504 (అశాంతిని రెచ్చగొట్టేందుకు ఉద్దేశ్యపూర్వకంగానే అవమానించడం వంటి ఐపిసి సెక్షన్లకింద కేసునమోదుచేసారు. వరకట్న నిషేధ చట్టం సెక్షన్ మూడు, నాలుగు కింద కూడా ఆమెపై కేసులునమోదుచేసారు. ఆమె భర్తపై చేసిన ఫిర్యాదు ఆధారంగా అభియోగాలునమోదయ్యాయి. ఆతని సోదరుడు, ఇతర అత్తింటివారు తమ కోడలిపై వరకట్న వేధింపులు జరుగుతున్నాయని ఫిర్యాదులుచేసారు. వారిసా తప్పించుకుని తిరుగుతుండటంతో ఆమెకు సంబంధించిన సమాచారం తెలియజేసినవారికి పదివేల రూపాయలు నగదు బహుమతి కూడా అందచేస్తామని ఎస్పీ ప్రజాపత్ తెలిపారు. గాలింపులో భాగంగా ఆమె బరౌత్‌లో నివసిస్తున్నట్లు గుర్తించి ఆమెను వెంటనే అదుపులోకి తీసుకున్నారు.

## త్రిపురలో తల్లిని సజీవదహనం చేసిన దుర్మార్గులు

**అగర్తలా, సెప్టెంబరు 30:** కనిపెంచి పెద్దచేసిన మాతృమూర్తిని సజీవదహనంచేసిన ప్రబుద్ధుల వైనం వెలుగులోకి వచ్చింది. ఒక తల్లి ఇద్దరు కుమారులు ఆమెను చెట్టుకు కట్టేసి నిప్పంటించి సజీవదహనంచేసారు. సమాచారం అందుకున్న పోలీసులు ఆ ఇద్దరు వ్యక్తులను అరెస్టుచేసారు. త్రిపురలోని చంపక్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిదిలో ఈసంఘటన జరిగింది. ఖమర్‌బారిలోనివసించే ఇద్దరు వ్యక్తులు శనివారం రాత్రి 62 ఏళ్ల వృద్ధురాలైన తల్లిని చెట్టుకు కట్టేసారు. ఆమెకు నిప్పంటించడంతో సజీవంగా కాలి మరణించింది.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరి సజీవదహనం అయిన తల్లి మృతదేహాన్ని పోస్టుమార్టంకోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ దారుణానికి పాల్పడిన ఆమె ఇద్దరు కుమారులను అరెస్టు చేసారు. మరోవైపు ఏడాదిన్నర కిందటభర్తను కోల్పోయిన ఆ మహిళ తన ఇద్దరుకుమారులతో కలిసి జీవిస్తున్నదని పోలీసులు తెలిపారు. ఆమె మరో కుమారుడు అగర్తలాలో ఉంటున్నట్లు చెప్పారు. వృద్ధురాలి దారుణహత్యకు కుటుంబ కలహాలు కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ సంఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## 'యా..యా.. ఏమిటి? ఇదేమీ కాఫీ షాప్ కాదు



**న్యాయవాదిపై చీఫ్‌జస్టిస్ ఆగ్రహం**

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 30:** సుప్రీంకోర్టులో ఒక న్యాయవాది వాదనలతీరుపై చీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్ ఆగ్రహం వ్యక్తంచేసారు. ఒక కేసు విచారణలో సిజెఐ న్యాయవాదికి చురకలు వేసారు. సదరు న్యాయవాది వాదనలు వినిపించేక్రమంలో పదేపదే యా యా అని పలకడంపై సిజెఐ విస్మయం వ్యక్తం చేసారు. యా యా అనే పదం గౌరవప్రదమైన పదం కాదంటూ సీరియస్ అయ్యారు. మీరు కాఫీషాప్‌లో లేరు. కోర్టు రూమ్‌లో ఉన్నారు. పదాలను జాగ్రత్తగా వాడండి 'యా' అనే పదం అంటే నాకు, మా న్యాయమూర్తుల బెంచ్‌కు అలర్జీ. అలాంటి పదాలు వాడేందుకు మిమ్మల్ని మేం అనుమతించం' అంటూ సిజెఐ చంద్రచూడ్ లాయర్‌కు చీవాట్లుపెట్టారు. ఈ న్యాయవాది 2018లో సుప్రీంకోర్టులో దాఖలైని ఒక రివ్యూ పిటిషన్‌పై వాదనలు వినిపించడం ప్రారంభించారు. ఆ పిటిషన్ రాజ్యాంగంలోని 32వ అధికరణంతో ముడిపడి ఉంది. భారత పౌరుల ప్రాథమిక హక్కులకు విఘాతం కలిగినపుడు వారికి రాజ్యాంగపరిహారపు హక్కును కల్పించడమే ఆర్టికల్ 32 ప్రత్యేకత. ఈ పిటిషన్‌లోప్రతివాదిగా సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గగోయ్‌పేరును కూడా పిటిషనర్ చేర్చారు. దీనిపై చీఫ్‌జస్టిస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసారు. సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తిస్థాయి వ్యక్తిపేరును పిటిషన్‌లో ఎలా చేరుస్తారని ప్రశ్నించారు. ఆపేరును తొలగించాలని కోర్టు రిజిస్ట్రీని చీఫ్‌జస్టిస్ ఆదేశించారు. ఈక్రమంలో మరోసారి లాయర్ స్పందిస్తూ గతంలో ఇదే పిటిషన్‌ను నాటిస ఇజెఐ జస్టిస్ రంజన గగోయ్ డిస్మిస్ చేసారని, తదుపరి సిజెఐ ఠాకూర్ ధర్మాసనం ఎదుట రివ్యూ పిటిషన్ వేసామని, దాన్ని కూడా డిస్మిస్‌చేసారని ఇపుడు వేసిన పిటిషన్‌లో అందుకే గొగోయ్‌ను ప్రతివాదిగా చేర్చామని చెప్పారు. దాంతో చీఫ్ జస్టిస్ ఈపిటిషన్‌తో రంజన్‌గగోయ్‌కు సంబంధంలేదని ఆయన పేరు తొలగించాలని ఆదేశించారు.

# డిటోనేటర్లతో జరిగిన దాడిలో - వీఆర్ఏ నరసింహులు మృతి

## - భార్యకు తీవ్రగాయాలు - రిమ్స్‌కు తరలింపు



**పులివెందుల, సెప్టెంబరు 30, ప్రభాతవార్త :** పులివెందుల నియోజకవర్గంలోని వేముల మండలంలోని వి.కొత్తపల్లె గ్రామంలో గ్రామ రెవెన్యూ సహాయకుడు (వీఆర్ఏ)గా పనిచేస్తున్న ఎలంకూరి నరసింహులు కుటుంబంపై ఆదివారం రాత్రి 10.30గంటలకు గుర్తు తెలియని వ్యక్తులు డిటొనేటర్‌తో దాడి చేసిన సంఘటనలో వీఆర్ఏ ఎలంకూరి నరసింహులు (45) మృతిచెందగా అతని భార్య సుబ్బలక్షుమ్మకు తీవ్రగాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే.. ఆదివారం రాత్రి నరసింహులు తన నివాసంలో భార్య సుబ్బలక్షుమ్మ, ఇద్దరు కుమారులతో కలిసి నిద్రిస్తుండగా నరసింహులు మంచం కింద గుర్తు తెలియని వ్యక్తులు డిటొనేటర్‌ను పెట్టి పేల్చడంతో నరసింహులుకు, అతని భార్య సుబ్బలక్షుమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని చుట్టుపక్కల వారు, కుటుంబ సభ్యులు వెంటనే 108 వాహనం ద్వారా కడప రిమ్స్‌కు తరలించారు. నందిపల్లె గ్రామం వద్దకు వెళ్లే సరికి నరసింహులు మృతిచెందగా తీవ్రగాయాలైన సుబ్బలక్షుమ్మను కడప రిమ్స్‌కు తరలించారు. వీరికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. విషయం తెలుసుకున్న డీఎస్పీ మురళినాయక్, సీఐ నాగరాజు, ఎస్సై ప్రవీణ్‌కుమార్‌లు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. సంఘటనా స్థలంలోని పలు వస్తువులను స్వాధీనం చేసుకుని అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు. విషయం తెలుసుకున్న వేముల మండల తహసీల్దారు ఇందిరారాణి, రెవెన్యూ ఇన్‌స్పెక్టరు రేఖ, సిబ్బందితో కలిసి సోమవారం ఉదయాన్నే సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. అయితే ఈ హత్యకు వీఆర్ఏ నరసింహులు భార్య సుబ్బలక్షుమ్మ అక్రమ సంబంధమే ప్రధాన కారణమంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు సీఐ తెలిపారు. గ్రామంలో ఎటువంటి సంఘటనలు జరగకుండా పోలీసులు గస్తీని ఏర్పాటు చేశారు.



బాధిత కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెక్కును అందచేస్తున్న మంత్రి

# మంత్రి సవిత మాట ఇచ్చిన 24 గంటల్లోనే సాయం

## - పిడుగుపాటుతో మృతి చెందిన కుటుంబానికి రూ.8.75 లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేత

**గోరంట్ల, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :** గోరంట్ల మండలం దిగువగంగంపల్లితాండాలో ఆదివారం తెల్లవారుజామున పిడుగుపాటుకు గురై మృతి చెందిన దశరథినాయక్ కుటుంబాన్ని మంత్రి సవితమ్మ పరామర్శించి వారి చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. దిగువగంగంపల్లి తాండాలో జరిగిన అన్యాయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి మంత్రి సవితమ్మ తీసుకెళ్లి మంజూరు చేపించి హామీ ఇచ్చిన 24 గంటల్లోనే తక్షణ సాయం కింద ఎక్స్‌గ్రేషియా చెక్కును మంత్రి సవితమ్మ బాధిత కుటుంబానికి అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ అధికారులతో కలిసి దిగువగంగంపల్లి తాండాకు సోమవారం చేరుకుని మృతి చెందిన వారికి ఒక్కొక్కరికి 4 లక్షలు, పాడి ఆవుకు 37,500 చొప్పున మరణించిన ఇద్దరికి 8 లక్షలు, మరణించిన పాడి ఆవులకు 75 వేల రూపాయల చెక్కును దశరథినాయక్ కుమారుడు జగదీష్‌నాయక్‌కు మంత్రి సవితమ్మ చేతుల మీదుగా అందచేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు ప్రమాదం ఏ రూపంలో వచ్చినా కూటమి ప్రభుత్వం ఆదుకునేందుకు ఎల్లవేళలా సిద్ధంగా వుంటుందన్నారు. మృతి చెందిన దశరశినాయక్ కుటుంబానికి ప్రభుత్వం రాబోవు రోజుల్లో సైతం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందచేస్తామన్నారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక సిఐ గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డీఒ భాగ్యరేఖ, మండల టిడిపి నాయకులు అశ్వర్థరెడ్డి, సుబ్బారెడ్డి, చింతా భాస్కర్‌రెడ్డి, ఉత్తమరెడ్డి, బాలకృష్ణ, నరేష్,

జయరాం, పసుపులేటి శ్రీనివాసులు, ఉమర్‌ఖాన్, నరేంద్రరాయల్, రాగిమేకలపల్లి గంగాధర్‌రెడ్డి, కమ్మవారిపల్లి శేఖర్, బెల్లాలచెరువు చంద్ర, హరినాథ్‌రెడ్డి, మాజీ సర్పంచు సుధాకర్‌రెడ్డి, జనసేన మండల అధ్యక్షులు సంతోష్, జిల్లా కార్యదర్శి సురేష్, మల్లాపల్లి మహమ్మద్, స్థానిక నాయకులు రుద్రప్రకాష్, రామస్వామి, నరసింహులు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలను నిర్మాణాత్మకంగా అమలు

### సిఎం చంద్రబాబుతో సిపిఐ నేతలు

**విజయవాడ,సెప్టెంబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నిర్మాణాత్మకంగా అమలు చేయాలని సీపీఎం రాష్ట్ర సమితి సీఎం చంద్రబాబునాయుడుకు విజ్ఞప్తి చేసింది.సోమవార రాష్ట్రసమితి ప్రతినిధి వర్గ సీఎం చంద్రబాబును ఆయన ఛాంబరులో కలుసుకుంది. బుడమేరు, కొల్లేరు అక్రమణల తొలిగింపు, పోలవరం నిర్వాశితులకు న్యాయం చేయడం గాంధీ జయంతి రోజున ఖైదీల విడుదల వంటి అంశాలపై సీపీఐ రాష్ట్రసమితి కార్యదర్శి చంద్రబాబుకు విజ్ఞప్తి చేసారు.సీపీఐ సీనియర్ నాయకులు,మాజీ ఎంఎల్‌సీ జల్లి విల్సన్, సీపీఐ జిల్లా సమితి కార్యదర్శి అక్కినేని వనజ తదితరులు సీఎం చంద్రబాబును కలిసిన వారిలో ఉన్నారు.

# తోబుట్టువులా ఆదరించిన రాజమండ్రి ప్రజలను ఎన్నటికీ మరువలేను!

## - ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ బ్లడ్ బ్యాంక్ ప్రారంభించిన నారా భువనేశ్వరి



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:** ప్రజలకు ఉపయోపపడే విధంగా మెమోరియల్ ట్రస్ట్ కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతాయని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి, ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి స్పష్టం చేశారు. 1997లో ప్రారంభించిన ట్రస్ట్ విద్య, వైద్యం, మంచినీటి సౌకర్యం వంటి కార్యక్రమాలను కొనసాగిస్తోందని ఆమె తెలిపారు. ప్రజాసేవే లక్ష్యంగా ఎన్టీఆర్ ట్రస్ట్ సహాయం చెయ్యడానికి ఎప్పుడూ ముందుంటుందన్నారు. స్థానిక ప్రకాశ్‌నగర్‌లో గోరంట్ల శాంతారావు (జిఎస్సార్) మెమోరియల్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో 'ఎన్టీ ఆర్ మెమోరియల్ ట్రస్ట్ బ్లడ్ బ్యాంక్'ను సోమవారం ఉదయం ఆమె ప్రారంభించారు. ఎన్టీఆర్ మమోరియల్ ట్రస్ట్ సీఈఓ రాజేంద్రకుమార్, రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, జిఎస్సార్ మెమోరియల్ ఫౌండేషన్ ట్రస్టీ వెంకటలక్ష్మి, ఎండి డాక్టర్ గోరంట్ల రవిరామ్ కిరణ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భువనేశ్వరి మాట్లాడారు. చంద్రబాబు 53 రోజులు జైల్లో ఉన్నప్పుడు రాజమండ్రి ప్రజలు నన్ను తోబుట్టువులా ఆదరించారన్నారు. మా కుటుంబానికి ధైర్యాన్ని ఇచ్చారన్నారు. అప్పట్లో ఎంత బాధలో ఉన్నా, ప్రజలు చూపిస్తున్న ఆదరణ, ఇస్తున్న భరోసాతో ధైర్యం తెచ్చుకున్నానన్నారు. మాకు ఆశ్రయం ఇచ్చి అండగా నిల్చి, నన్ను ముందుకు నడిపించిన రాజమండ్రి ప్రజలు నా కుటుంబ సభ్యులు అని తెలిపారు. వారిని ఎన్నటికి మరువలేనని ఆమె పేర్కొన్నారు. రాజమండ్రి ప్రజలు, దాతలు గురించి ఎంత చెప్పినా తక్కువేనన్నారు. వారందరికీ పాదాభివందనాలు అని ఆమె పేర్కొన్నారు. బ్లడ్ బ్యాంక్ ఎక్కడ పెట్టాలనే ప్రశ్న వచ్చినప్పుడు రాజమండ్రిలో తప్పకుండా పెట్టాలన్నారు.

## సీమలో తిరిగే తిరుపతి - కదిరిదేవరపల్లి పాసింజర్ మరో నెల రోజులపాటు పాక్షిక రద్దు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** ఉమ్మడి రాయలసీమ జిల్లాల మీదుగా తిరుపతి-కదిరిదేవరపల్లి-తిరుపతి మధ్య తిరిగే ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను అక్టోబర్ ఆఖరు వరకు గుంతకల్లు- కదిరిదేవరపల్లి-గుంతకల్లు మధ్య పాక్షికంగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నైరుతి రైల్వే, హుబ్లీ డివిజన్ పరిధిలోని బళ్లారి-కదిరిదేవరపల్లి మధ్య రైల్వే స్టేషన్‌లో యార్డు విస్తరణ ఆధునీ కరణ పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగు తున్నందున కదిరిదేవరపల్లి- తిరుపతి- కదిరిదేవరపల్లి మధ్య తిరిగే ప్రత్యేక ప్యాసింజర్ రైలు సర్వీసులను గుంతకల్లు-కదిరిదేవరపల్లి-గుంతకల్లు మధ్య పాక్షికంగా రద్దు చేసారు.

# రాష్ట్రంలో త్వరలో ఎన్ సి సి డైరెక్టరేట్లు

**తిరుపతి విద్య,సెప్టెంబర్ 30,ప్రభాతవార్త:** ఏపీ,తెలంగాణా స్టేట్లకు త్వరలో ప్రత్యేక ఎన్ సీ సీ డైరెక్టరేట్లను ఏర్పాటు చేస్తామని ఎన్ సీ సీ డైరెక్టర్ జనరల్ లెఫ్టినెంట్ జనరల్ గుర్బీర్పాల్ సింగ్ పేర్కొన్నారు.సోమవారం తిరుపతి ఎన్ సీ సీ హెడ్ క్వార్టర్ ను సందర్శించిన ఆయన మీడియాతో మాట్లాడారు.తెలుగు రాష్ట్రాలలో ఎన్ సీ సీ పనితీరు అద్భుతంగా ఉందని,క్యాడెట్లు దేశవ్యాప్తంగా జరిగే అన్ని ఈ వెంట్లలో ప్రతిభ చూపుతున్నారని కొనియాడారు.ఏపీలో అమరావతి కేంద్రంగా ప్రత్యేక ఎన్ సీ సీ డైరెక్టరేట్ ఏర్పాటుకు ప్రభుత్వం 5 ఎకరాల స్థలం కేటాయించడం జరిగిందన్నారు.కేంద్రం ఈ విషయం పై ప్రత్యేక దృష్టి సారించిందని త్వరలో ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు.దీంతో పాటు ఎన్ సీ సీ అకాడమీ ఏర్పాటు పై సైతం చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.రాష్ట్రంలో ఎన్సీసీ శిక్షణ,మౌళికవసతులు సంతృప్తికరంగా ఉన్నాయని తెలియజేశారు.ఎన్సీసీ క్యాడెట్ల సంఖ్య పెంచేందుకు మరిన్ని చర్యలు తీసుకుంటామన్నారు.

పట్టణ ప్రాంతాలతో పాటు రూరల్ ఏరియాలలో సైతం ఎన్ సీ సీ నీ విస్తరించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.అనంతరం ఎన్సీసీ క్యాడెట్ల గార్డ్ ఆఫ్ ఆనర్ ప్రదర్శనను ఆయన అభినందించారు.

ఈ సమావేశంలో ఏపీ,తెలంగాణ గ్రూప్ కమాండర్ సతీందర్ దాహియా,ఎన్ సీ సీ అధికారులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ ఆలయంలో వైభవోపేతంగా దసరా ఉత్సవాలు

## దేవదాయ శాఖమంత్రి ఆనం రామనారాయణరెడ్డి నేతృత్వంలో ఆహ్వానం



మంత్రి నారా లోకేష్‌కు ఆహ్వానం పలుకుతున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 30, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో అక్టోబర్ 3 నుండి వైభవోపేతంగా జరగబోతున్న దసరా ఉత్సవాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఆహ్వానం పలికారు. సోమవారం రాష్ట్ర దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, కమీషనర్ సత్యనారాయణ, ఈఓ కెఎస్ రామారావులు సిఎం చంద్రబాబు నాయుడు నివాసానికి వెళ్లి ఆహ్వాన పత్రికను అందించారు. అలాగే రాష్ట్రమంత్రి నారా లోకేష్‌కు కూడా దసరా ఉత్సవ ఆహ్వాన పత్రికను అందించి ఉత్సవాలలో దుర్గమ్మను దర్శించుకోవాలని ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు నాయుడుకు, మంత్రి నారా లోకేష్‌కు వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. దుర్గమ్మవారి ప్రసాదం, చిత్రపటాన్ని అందించారు.

**- హుండీ లెక్కింపుల్లో 2కోట్లు:** దుర్గమ్మకు భక్తులు సమర్పించిన కానుకలను సోమవారం లెక్కించగా రు.2,05,75,873లు వచ్చినట్లు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివారల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. అలాగే బంగారం 266 గ్రాములు, వెండి 5కెజిల 562 గ్రాములు, విదేశీ కరెన్సీ అయిన యుఎస్ డాలర్స్ 568, యుఎఇ దిర్హామ్స్ 185, ఒమన్ 31 రియల్స్, నైజీరియా 2500నైరాలు, మలేషియా 35 రింగేట్లు, ఇంగ్లాండ్ 20పౌండ్లు, కెనడా 40 డాలర్లు, కువైట్ 1 దినార్, సౌదీ 5 రియాల్స్, కెనడా 5 డాలర్లు, స్కాట్లాండ్ 10 పౌండ్లు, ఇంగ్లాండ్ 30 డాలర్లు, ఆస్ట్రేలియా 50 డాలర్లు, సింగపూర్ 110 డాలర్లు, మాల్దీవ్స్ 10 రుఫియాలు, కతార్ 118 రియాల్స్ లను భక్తులు కానుకలుగా సమర్పించారన్నారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ డిప్యూటి ఇఓ రత్నరాజు, ఏఇఓలు, ఎస్‌పిఎఫ్, ఆలయ సిబ్బంది, దేవదాయ శాఖ అధికారులు, సిబ్బంది, పోలీస్ సిబ్బంది, శ్రీ అమ్మవారి సేవాదారులు పాల్గొన్నారు.

**- దుర్గమ్మ సేవలో సినీనటుడు కార్తి:** దుర్గమ్మను సోమవారం సినీనటుడు కార్తి, సత్యం సుందరం చిత్రబృందం దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు, తదుపరి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- కూచిపూడి నృత్యంతో దుర్గమ్మకు నీరాజనం:** దుర్గమ్మకు కూచిపూడి నృత్యంతో కళాకారులు నీరాజనాలర్పించారు. సోమవారం జడ్చర్లలోని శ్రీ సాయి కృప కూచిపూడి కళాక్షేత్రంకు చెందిన నాట్యాచార్యులు పడాల బిందు మాధవి మరియు ఆమె శిష్యబృందం ప్రణవాకారం సిద్ది వినాయకం, అష్టలక్ష్మి స్తోత్రం, ఓం జయతాంగి దేవి చాముండి, చక్కటితల్లికి చాంగుభళా, గరుడగమనతవ, ముద్దుగారే యశోద, ఒకపరి ఒకపరి, పుష్పాంజలి లకు అనుగుణంగా నృత్యరీతులను ప్రదర్శించారు.

**- వేదోక్తంగా సూర్యోపాసన:** దుర్గమ్మ ఆలయంలో వేదోక్తంగా ఆదివారం సూర్యోపాసన సేవను నిర్వహించారు.

# 3నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు - ముస్తాబైన అమ్మవారి ఆలయాలు

**తొట్టంబేడు, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** 'అమ్మలగన్నయమ్మ..ముగురమ్మల మూలపుటమ్మ చాల పెద్దమ్మ సురారులమ్మ, కడుపారడి బుచ్చిన యమ్మదన్నులో నమ్మిన వేల్పుటమ్మల మనమ్ముల నుండెడియమ్మ దుర్గా..మాయమ్మ కృపాబ్ధి యిచ్చుట మహత్వ కవిత్వ పటుత్వ సంపదల్.." హిందూ సంప్రదాయంలో శక్తిస్వరూపిణి అయిన పార్వతీ అవతారాలలో నవదుర్గలు ముఖ్యమైనవిగా భావిస్తారు. ఆ తల్లి బ్రహ్మ, విష్ణు, పరమేశ్వరుని అంశాలతో మహాసరస్వతీ, మహాలక్ష్మి, మహాకాళిగా అవతరించిందని, ప్రతి అవతారం నుంచి మరొక రెండు రూపాలు వెలువడినాయని పురాణాలు చెబుతున్నాయి. నవదుర్గలు అనగా తొమ్మిది మంది దుర్గాదేవిలు. దసరా ఉత్సవాల్లో ఈ తొమ్మిదిరోజుల్లో దుర్గాదేవి వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చి చివరిరోజు దుర్గాదేవిగా అవతరించి అందరినీ కటాక్షిస్తుందని నమ్మకం. ఈనవరాత్రుల్లో అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే సకలశుభాలు కలుగుతాయని, కోరిన కోర్కెలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం. ఈ తొమ్మిదిరోజుల పాటు భక్తులు ఎర్రని వస్త్రాలో మాలధారణ ధరించి నియమనిష్టలతో ఉండి, చివరిరోజు అమ్మవారిని దర్శించుకుంటారు. నవదుర్గల గురించి మనం తెలుసుకుందాం..

1. శైలపుత్రీ 2.బ్రహ్మచారిణిః3.చంద్రఘంట, 4.కూష్మాండః- చిరునవ్వుతో బ్రహ్మాండమును సృజించునది కాబట్టి ఈదేవిని కూష్మాండ అను పేరుతో పిలుస్తారు. 5.స్కంధమాత 6.కాత్యాయని 7.కాళరాత్రి 8.మహాగౌరిః- అష్టవర్షా భవేద్గౌరీ-మహాగౌరీ అష్టవర్షప్రాయము గలది. ఈమె గౌరవర్ణశోభలు మల్లెపూవులను, శంఖమును, చంద్రుని తలపింపచేయును. ఈమె ధరించు వస్త్రములును, ఆభరణములు ధవళకాంతులను వెదజల్లుచుండును, ఈమె చతుర్భుజ, వృషభవాహనం కలగి. తన కుడిచేతులో ఒకదానిలో అబయముద్రను, మరొకచేతిలో త్రిశూలం ధరించి ఉంటుంది. అట్లే ఎడమచేతిలో డమరుకం, వరముద్ర కలిగి ఉంటుంది. ఈమెను పూజిస్తే సంసారము నిస్సారమని తెలుసుకోవచ్చును. 9.సిద్ధిదాత్రిః- సర్వవిధ సిద్ధులను ప్రసాదించు తల్లికనుక సిద్ధిదాత్రి. పరమేశ్వరుడు సర్వసిద్ధులను దేవి కృపవలనే పొందెనని దేవి పురాణమున పేర్కొనబడింది. ఈమె పరమశివునిపై దయదలచి, ఆయన శరీరమున అర్ధభాగమై నిలిచెను. సిద్ధిదాత్రీదేవి చతుర్భుజ, సింహవాహన. ఈమె కమలముపై ఆశీనురాలై ఉంటుంది. ఈమె కుడిచేతిలో చక్రము, మరొకచేతిలోగద ధరించి ఉంటుంది. ఎడమచేతిలో గదను, శంఖమును, మరొక హస్తములో కమలమును ధరించి ఉంటుంది. ఈమెను నిష్ఠతో కొలిస్తే సకల సిద్ధులు కలుగుతాయి. ఇలా నవరాత్రుల్లో అమ్మవారు ఒక్క రోజు ఒక్కో అలంకారంలో దర్శనమిస్తారు. నవరాత్రుల్లో అమ్మవారి దేవాలయాలు భక్తులతో కిటకిటలాడుతాయి. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన అమ్మవారు రోజుకొక్కఅలంకరణ లోదర్శనమివ్వడంతో పాటు, పట్టణంలో వెలసి ఉన్న అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతాయి. ఇక కైలాసగిరిపర్వతపంక్తులో వెలసిన దక్షిణకాళికాదేవి రోజుకొక అలంకరణ చేయడంతో ఆధ్యాత్మికత వెల్లివిరుస్తుంది.

## మంగళగిరి నియోజకవర్గంనుంచి స్కిల్ సెన్సస్‌కు శ్రీకారం

### - పైలట్ ప్రాజెక్టుగా అమలుకు యంత్రాంగం సర్వసన్నద్ధం

**మంగళగిరి,సెప్టెంబర్ 30,ప్రభాతవార్త :** దేశంలోనే తొలి సారిగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న స్కిల్ సెన్సస్ ప్రాజెక్టుకుమంగళగిరి నుంచి శ్రీకారం చుట్టారు.పైలట్ ప్రాజెక్టుగా మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గంతోపాటు తుళ్ళూరు మండలంలో స్కిల్ సెన్సస్ చేపట్ట నున్నారు. స్కిల్ సెన్సస్ కోసం 100గ్రామ సచివాలయాల పరిధిలో సెన్సెక్స్ సేకరణకు సంబంధించిన లాగిన్ ఇచ్చారు.మంగళగిరి నియోజకవర్గంలో 1,35,914గృహాలు,తుళ్ళూరు మండలంలో 25,507గృహాలు కలపి మొత్తం 1,61,421 కుటుంబాల నుంచి 675మంది ఎన్యూమరేటర్లు స్కిల్ సెన్సస్ చేపట్టా మన్నారు.ఎన్యూమరేటర్లు శిక్షణ కూడా పూర్తయింది.ఫీల్డ్ టీమ్స్ కు సహాయం చేసేందుకు టెక్నికల్ టీమ్‌లను కూడా ఏర్పాటుచేశారు.ఇప్పటికే ఏన్యూమరేటర్లు, కుటుంబాలకు సంబధించిన మ్యాపింగ్ పూర్తయింది. కార్యక్రమాన్ని స్కిల్‌డెవలప్‌మెంట్ శాఖ,సిడాప్,న్యాక్ విభాగాల సిబ్బంది స్కిల్ సెన్సస్ కా ర్యక్రమంలో పాలుపంచుకుంటారు. కార్యక్రమాన్ని స్కిల్ డెవలప్‌మెంట్ హెడ్ క్వార్టర్‌నుంచి నిరంతరం పర్యవేక్షిస్తారు.పైలట్ ప్రాజెక్టులో ఏమైనా లోపాలు గమనిస్తే సరిదిద్ది రాష్ట్రవ్యాప్తంగా స్కిల్ సెన్సస్ ప్రక్రియను ప్రారంభిస్తారు. యువతలో నైపుణ్యాలను గుర్తించి అవసరమైన నైపుణ్యాభివృద్ధి అందించడం ద్వారా మెరుగైన ఉద్యోగావకాశాలు కల్పించడం స్కిల్ సెన్సస్ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం.

## పరిశ్రమలకు అవసరమైన స్కిల్స్ అందించేలా సీడ్ యాప్ ద్వారా శిక్షణ :చైర్మన్ దీపక్ రెడ్డి గుణపాటి



బాధ్యతలను స్వీకరిస్తున్న దీపక్‌రెడ్డి

**విజయవాడ సెప్టెంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యం కలిగిన యువతను అందించేలా సీడ్ యాప్ ద్వారా కృషి చేస్తామని ఆంధ్రప్రదేశ్ ఉపాధి కల్పన మరియు వ్యవస్థాపన అభివృద్ధి సంస్థ నూతన చైర్మన్‌గా ప్రమాణ స్వీకరాం చేసిన దీపక్ రెడ్డి గుణపాటి తెలిపారు. డాక్టర్ నందమూరి తారక రామారావు పరిపాలనా భవనం రెండో బ్లాక్ లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ఉపాధి కల్పన మరియు వ్యవస్థాపన అభివృద్ధి సంస్థ కార్యాలయంలో చైర్మన్‌గా సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కొత్తగా ఎంపిక చేసిన 20 మంది చైర్మన్లతో ముఖ్యమంత్రి మాట్లాడి లక్ష్యాలను నిర్ధేశించారన్నారు. ఆ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలన్నారని, అందుకు అనుగుణంగా పనిచేస్తామన్నారు. అదేవిధంగా రాబోయే ఐదు సంవత్సరా కాలంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా పనిచేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. సీడ్ యాప్ సంస్థ ద్వారా పరిశ్రమలకు కావాల్సిన శిక్షణను యువతకు ఇచ్చి ఉపాధి కల్పిస్తామన్నారు. ఉపాధి కల్పనలో కేంద్ర ప్రభుత్వం తో లింక్ అప్ అయిన పథకాలు అనేకం ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకుంటామన్నారు. ఏపీ సీడ్ యాప్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అనేక సెంటర్లు ద్వారా యువతకు శిక్షణ అందిస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. అభివృద్ధి దిశగా ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. పరిశ్రమలకు అవసరమైన మాన్ పవర్ ను అందిస్తామని, సెక్టర్ల వారీగా పరిశ్రమల వారితో చర్చిస్తామన్నారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపడుతున్న పథకాలకు ఎటువంటి నిధుల కొరత లేకుండా తప్పక కృషి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాకు అప్పగించిన బాధ్యతలను శక్తి వంచన లేకుండా కృషి చేసి అభివృద్ధి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాకు అప్పగించిన బాధ్యతలను శక్తి వంచన లేకుండా కృషి చేస్తా మన్నారు. అనంతరం ఆయన వేద పండితుల మంత్రోచ్ఛరణల మద్య చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు.

# ఇక హుండీల లెక్కింపు మందుకొట్టు మండపంలో

## ఏర్పాట్లకు ఇఒ ఇంజనీరింగ్ విభాగానికి ఆదేశాలు



కొత్తగా హుండీల కౌంటింగ్‌కు సూచించిన మండపం

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో తిరుపతి ఆర్‌జెసి శ్రీకాళహస్తీశ్వరాలయ ఫుల్ అడిషనల్ చార్జి ఇఒ ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ పలు సంస్కరణలను అమలు చేస్తున్నారు. తాజాగా హుండీల లెక్కింపు కేంద్రాన్ని ఇక మీదట మందుకొట్టు మండపంలో నిర్వహించుటకు నిర్ణయించారు.ఇందుకు సంబంధించి ఇంజనీరింగ్ విభాగానికి ఏర్పాట్లను చేపట్టాలని ఆదేశించారు. ప్రస్తుతం హుండీల లెక్కింపును గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద నిర్వహిస్తున్నారు. ఇక్కడ 2300 చదరపు అడుగుల స్థలం ఉంది. ఇందులో 200 మంది సిబ్బంది కూర్చొటానికి పర్యవేక్షణకు ఇబ్బందిగా ఉందనిమొదటి సారి హుండీల లెక్కింపుల్లో పాల్గొన్న ఇఒ చంద్రశేఖర్ ఆజాద్ గుర్తించారు.ఇక్కడ హుండీల లెక్కింపు సందర్భంగా స్వామి అమ్మవార్ల నివేదనలకు సైతం అడ్డంగా ఉన్నట్లు ఇఒ గుర్తించారు. ఇక పవిత్రమైన దేవాలయ ఆవరణలోహుండీల లెక్కింపు సిబ్బంది టీ,కాఫీలు,స్నాక్స్ తినుట వలన ఆలయానికి వచ్చే భక్తులు కౌటింగ్ సిబ్బంది గురౌతున్నారని ఇఒ భావిస్తున్నారు.ఈ అంశానికి సంబంధించి ఆలయ సీనియర్ అధికారులు,అర్చకులతో చర్చించిన మీదట కౌంటింగ్ ప్రదేశాన్ని మార్చుటకు నిర్ణయించారు. గతంలో పరిపాలనా భవనం,ఇఒ కార్యాలయం ఉండు 5వేల చదరపు అడుగుల స్థలం ఉండటం వల్ల అక్కడ ఏర్పాటుకు నిర్ణయిస్తూ ఇక్కడ పలు సదుపాయాలు కల్పించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రతి వరస హుండీ కౌటింగ్ వారు కనీసం కనబడువిధంగా కనీసం 100 సిసి కెమెరాలు ఏర్పాటు చేసి రూ.500ల రాహుకేతుదోష నివారణ పూజల మండపం వద్ద మానిటరింగ్ ఏర్పాటు చేయాలన్నారు.మానిటర్‌ను పర్యవేక్షించుటకు ఒక ఎస్.పి.ఎఫ్ సిబ్బందిని నియమించాలని ఆదేశించారు. నాలుగు స్లిప్ ఎయిర్ కండిషనర్లును ఏర్పాటు చేయాలని కాయిన్స్ నాగపడగల వేరు చేయుటకు షేకింగ్ మిషన్‌ను వెంటనే అనేక విధాలుగా ట్రయల్స్ నిర్వహించుటకు సిద్దంగా ఉంచాలని ఇంజనీరింగ్ విభాగానికి ఆదేశించారు.మంచినీరు,ఆడవారిని చెక్ చేయుటకు ఒక తాత్కాలిక క్లోజ్డ్ ప్లేస్ ఏర్పాటు చేయాలన్నారు.సరైన లైటింగ్ ముందదస్తుగా ఏర్పాటు చేయాలని,మైక్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని బ్యాంక్ సిబ్బంది,దేవస్థానం సిబ్బంది నోట్లను చేయుటకు వీలుగా టేబుళ్ళను,స్టూల్స్ చిన్నబల్లలు ఏర్పాటు చేయాలని సూచించారు.అలాగే సిబ్బంది సంప్రదాయబద్ధంగా నుదుట నామం పెట్టుకొని లోపలకు వచ్చేందుకు వీలుగా వాకిట్లో అద్దం, విభూది,గంధం ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ శాఖను ఆదేశించారు.పారిశుద్ధ్య విభాగం ముందు రోజు రాత్రే హాల్‌మొత్తం శుభ్రంగా తుడిచి,కడిగాలని ఆదేశించారు.

# జగన్‌రెడ్డి మతం క్రూరత్వం - మీడియాతో మంత్రి అనగాని

**సచివాలయం,సెప్టెంబర్ 30,ప్రభాతవార్త :** జగన్‌రెడ్డి మతం మానవత్వం కాదు క్రూరత్వమని రాష్ట్ర రెవెన్యూ,రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖమంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.గత ఐదేళ్ళలో తన క్రూరత్వంలో ప్రజలను ఇబ్బందులు పెట్టడమే కాక,పేదవారికి శ్రీవారి దర్శనం దక్కకుండా చేశారని విమర్శించారు.దేవుడి ఆస్తులను కూడా కొల్లగొట్టారని చెప్పారు. సోమవారం తనను కలిసిన మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందనేది వాస్తవ మన్నారు. అయితే జగన్‌రెడ్డి కానీ,వైసీపీ నేతలు కానీ హిందూ మతం, దేశం గురించి చేసిన వ్యాఖ్యలు బాధాకరమన్నారు. తిరుపతి లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందని వైసీపీ నేతలకు కూడా తెలుసునని,అయితే తప్పును ఒప్పుకోలేక,క్షమాపణలు కోరలేక, దేవుడ్ని నమ్మక వెకిలి వేశాలు వేస్తున్నారని,ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువులు మనోభావాలు దెబ్బతీస్తున్నారన్నారు. ఈ దేవాలయానికి వెళ్ళినా అక్కడి సాంప్రదాయాలు పాటించడం అనేది ప్రపంచవ్యాప్తంగా ఉన్న పరిస్థితి అని కానీ జగన్‌రెడ్డి...శ్రీవారిపైన విశ్వాసం లేక,డిక్లరేషన్ ఇవ్వడం ఇష్టంలేక తిరుమల పర్యటనను రద్దుచేసుకొని తిరిగి కూటమి ప్రభుత్వంపై అభాండాలు వేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల మానిఫెస్టోలో ఇచ్చిన హామీలు నెరవేర్చేలాగా వందరోజుల పరిపాలన సాగిందన్నారు.ప్రజల నోటి దగ్గరి ఆహారాన్ని లాగేసే అన్నా క్యాంటీన్లను తీసేస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోనికి రాగానే మొదటి దశలో 100అన్నా క్యాంటీన్లను,మలిదశలో 75క్యాంటీన్లను ప్రారంభించినట్లు చెప్పారు.ఎప్పుడూ లేనివిధంగా 1వ తేదిన లబ్ధిదారులకు పించన్ అందజేస్తున్నట్లు చెప్పారు.విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నియోజకవర్గంలో నైపుణ్యాల గణన ప్రారంభించినట్లు చెప్పారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఒకేరోజున 13వేల పైచిలుకు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి భవిష్యత్ కర్తవ్యా లను సూచిం చినట్లు చెప్పారు.ఈ వందరోజుల్లో సంక్షేమాన్ని,ప్రగతిని రెండు కళ్ళుగా చూసుకుంటూ ముందుకు తీసుకెళ్తున్నట్లు తెలిపారు.వరదల వల్ల రెవెన్యూ సదస్సులు కొంత ఆలస్యమై య్యాయని,అయితే కొద్ది రోజుల్లో రెవెన్యూ సదసులతోపాటు రీసర్వే పూర్తయిన గ్రామాల్లో తప్పులను సరిదిద్దే ప్రక్రియ జరుగుతుందని మంత్రి అన్నారు.

# గ్రీవెన్స్‌కు 10 అర్జీలు



**తెనాలి, సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త) :** ప్రజా సమస్యల పరిష్కార దిశగా నిర్వహించిన డివిజన్ గ్రీవెన్స్ కు 10 అర్జీలు స్వీకరించినట్లు సబ్ కలెక్టర్ సంజన సింహ పేర్కొన్నారు. సోమవారం సబ్ కలెక్టర్ సంజన సింహ అధ్యక్షతన నిర్వహించిన గ్రీవెన్స్‌లో వివిధ శాఖల డివిజన్ అధికారులు పాల్గొన్న క్రమంలో స్వీకరించి అర్జీల వివరాలు సబ్ కలెక్టర్ సంజన సింహ మీడియాకు వివరించారు. డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు అందించిన అర్జీలను సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి నిర్ణీత సమయంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలు శాఖల డివిజన్ స్థాయి అధికారులు, సబ్ కలెక్టర్ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**మండల గ్రీవెన్స్‌కు ఒక ఫిర్యాదు :-** మండల తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ కు ఒక అర్జీ వచ్చినట్లు తహశీల్దార్ కె.వి.గోపాలకృష్ణమూర్తి తెలిపారు. ప్రధానంగా రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ వాటప్స్ నెంబర్ ద్వారా సమస్యల పరిష్కారానికి ఓ కార్యచరణ ఏర్పాటు చేసిన క్రమంలో ఫిర్యాదులు సంఖ్య గణనీయంగా తగ్గుముఖం పట్టిందన్నారు. అదే విధంగా మండల గ్రామాల్లో సమస్యల పరిష్కారం దిశగా తమ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యచరణలో పలు సమస్యలకు తమ పరిధిలో పరిష్కారం తక్షణమే పరిష్కరించడం జరుగుతుందన్నారు.

# సనాతన ధర్మపరిరక్షణ పాదయాత్ర

**నరసరావుపేట, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :** ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు నాయకత్వంలో సోమవారం నిరసన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపు మేరకు కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు ర్యాలీలో పాల్గొన్నారు. స్థానిక కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం నుండి ఇస్సపాలెం అమ్మవారి దేవాలయం వరకు ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబుతో పాటు టిడిపి డాక్టర్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తా, పార్టీ సీనియర్ నాయకులు వేములపల్లి వెంకటనరసయ్య, డాక్టర్ రాంప్రసాద్, బిజెపి నాయకులు రంగిశెట్టి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు విలేకర్లతో మాట్లాడారు. సనాతన ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై



ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో జరుగుతున్న రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సంఘీభావం తెలపాల్సిన అవసరం ఉందన్నారు. కలియుగ ప్రత్యక్షదైవం వేంకటేశ్వరస్వామికి అపచారం జరగడం దారుణమ న్నారు. ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది భక్తుల హిందువుల మనోభావాలను గత వైకాపా ప్రభుత్వం అవమానించిందన్నారు. లడ్డూ ప్రసాదంలో జరిగిన అపచారానికి ప్రాయశ్చితంగా ర్యాలీ నిర్వహించామన్నారు. అన్య మతానికి చెందిన మాజీ సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి తిరుమల తిరుపతికి వచ్చేందుకు అర్హత లేదన్నారు. డిక్లరేషన్ ఇవ్వకుండా ఏ విధంగా వేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటారని ప్రశ్నించారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో తిరుమల ప్రతిష్ఠను దిగజార్చారన్నారు. ఆయన చేసిన తప్పులకు వేంకటేశ్వరస్వామి ఎన్నికలలో ఘోర ఓటమి చెందే విధంగా ఆగ్రహం వ్యక్తం చేశారన్నారు. శ్రీవారిపై నమ్మకం లేని కారణంగానే డిక్లరేషన్ ఇచ్చేందుకు వైకాపా నాయకులు ఇష్టపడటం లేదన్నారు. హిందూ దేవతల జోలికి వస్తే ఎంతటివారికైనా కూటమి ప్రభుత్వం క్షమించబోదని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగ భద్రత కల్పించాలి

**తెనాలి, సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త) :** ప్రభుత్వ మద్యం దుకాణాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగ భద్రత



కల్పించాలని తెనాలి డిపో కమిటీ అధ్యక్షులు పినపాటి కొండలరాజు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ఆంధ్రప్రదేశ్ స్టేట్ బెవరేజెస్ కార్పొరేషన్ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో ఎంఎంఎల్ డిపో అసిస్టెంట్ మేనేజర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. సెప్టెంబర్ 30నాటికి ప్రభుత్వ మద్యం పాలసీ రద్దవుతున్న సందర్భంగా గత ఐదేళ్ళుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న సూపర్‌వైజర్లు అలాగే సేల్స్ మెన్స్, ఉద్యోగ భద్రతపై పలుమార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చినా ఫలితం శూన్యమన్నారు. ప్రభుత్వం నుండి ఎటువంటి లిఖిత పూర్వక అధికారిక, అనుకూల ప్రకటన రాకపోతే అక్టోబరు ఒకటి నుండి తమ విధులను బహిష్కరించ రాష్ట్ర నాయకత్వంతో పాటు నిరవధిక సమ్మెకు దిగనున్నామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 3వేల600మంది ప్రభుత్వం మద్యం దుకాణల్లో ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన విధులు నిర్వహించే విధంగా గత ప్రభుత్వం అధికారికంగా నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. జీవో నెంబరు 357/2019ద్వారా సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో తమను మద్యం దుకాణాలలో నియమించడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వ నూతన మద్యం పాలసీ విధానం తమను అన్యాయం చేస్తుందన్నారు. కాంట్రాక్టు ప్రాతిపదికన ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యార్హతను బట్టి నియామకాలు జరపాలని ప్రభుత్వాన్ని కోరారు. కమిటీ సభ్యులు పినపాటి వంశీ మాట్లాడుతూ 2021సంవత్సరంలో కరోనా మహమ్మారి ప్రపంచాన్ని వణికిస్తున్న సమయంలో కూడా రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహించామని గుర్తు చేశారు. అలాగే సెప్టెంబర్ 7న ప్రకటించిన రాష్ట్ర బంద్‌ను విజయవంత చేయడం వరదల కారణంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను దెబ్బతీయకూడదనే ఉద్దేశ్యంతో తాత్కాలికంగా రద్దు చేశామన్నారు. తమను గనుక ఉద్యోగాలను కోల్పోతే 15వేల మంది కుటుంబాలు రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ రజాక్, డి.సురేష్, భాస్కర్, గోపి, ప్రకాష్, ఆనంద్, అశోక్, శ్రీనివాస్, నాగూర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# శాఖాహారంతో ఆరోగ్యం

**సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :** శాఖాహారంతో ఆరోగ్యం లభిస్తుందని ఆయుష్ పెరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. పట్టణంలో మహాకరుణ శాఖాహార ర్యాలీని పల్నాడు జిల్లా పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ అధ్యక్షులు ఎస్.వి.ఎస్.రామారావు నేదురెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎస్.రామా రావు, పి.గాంధీ ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రెడ్డినగర్ మైత్రేయ బుద్ధ పిరమిడ్ నుండి మల్లమ్మసెంటర్ మీదుగా గీతామందిరం వరకు ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు హాజరై మాట్లాడారు. ధ్యాన జ్ఞాన శిక్షణ



నిర్వాహకు లను ఆయన అభినందించారు. ప్రకృతిని ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. ఆరోగ్యకరమైన ఆహారాన్ని ప్రకృతి ఇస్తుందన్నారు. పండ్లు, పాలు, తేనె, ఆకుకూరలు వంటివి మనిషికి ఎంతో ఆరోగ్యాన్ని ప్రసాదిస్తాయన్నారు. హిందూ సాంప్రదాయం శాఖాహారాన్ని బోధిస్తుందన్నారు. వంద సంవత్సరాలకు పైగా ఆయుష్‌ను శాఖాహారమే ఇస్తుందన్నారు. శరీరంలోని గుండె, లివర్, రక్తనాళాలు, కిడ్నీ వంటి ముఖ్యమైన అవయవాలు శాఖాహారంతో ఆరోగ్యంగా, పదిలంగా ఉంటాయని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు వివరించారు. ఈ కార్యక్రమంలో బి.వి.చంద్రశేఖర్, నీలిమా, రవితేజ పాల్గొన్నారు.

# నియోజకవర్గ వైకాపా విస్తృతస్థాయి సమావేశం

నరసరావుపేట, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త : కృష్ణా - గుంటూరు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికలలో వైకాపా అభ్యర్థి గౌతమ్‌రెడ్డిని గెలిపించుకోవాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక జమిందార్ ఫంక్షన్‌హాల్లో సోమవారం నియోజకవర్గ వైకాపా విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పూనూరు గౌతమ్‌రెడ్డిని గెలిపించాలని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులకు పిలుపునిచ్చారు. అభ్యర్థి గౌతమ్‌రెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో వైకాపా విజయం తథ్యమన్నారు. ఈ ఎన్నికల్లో విజయం సాధించడం ద్వారా వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నూతన ఉత్సాహంతో ముందుకు వెళ్తుందన్నారు. పార్టీ అధినేత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ట్రేడ్ యూనియన్ అధ్యక్షులుగా ఉన్న గౌతమ్‌రెడ్డిని అభ్యర్థిగా ప్రకటించడం సరైన నిర్ణయం అన్నారు. గడిచిన



నాలుగు నెలల టిడిపి పాలనలోనే ప్రజా వ్యతిరేకత పెరిగిపోయిందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా పాలనలో అవినీతి కనిపిస్తుందన్నారు. చివరకు విజయవాడ వరద బాధితుల సహాయంలోనూ అవినీతికి పాల్పడిన ఘనతను కూటమి ప్రభుత్వం మూటగట్టుకుందన్నారు. కేంద్రంతో పాటు పెద్ద మనస్సుతో దాతలు వందల కోట్ల రూపాయలను బాధితులకు సహాయం చేసేందుకు అందించారని, అదే విధంగా నిత్యావసర సరుకులు, ఆహారం వంటివి సైతం ఇతర రాష్ట్రాల నుండి పంపడం జరిగిందన్నారు. ఆ నిధులన్నీ పక్కదారి పట్టించి తమ జేబుల్లో వేసుకున్నారని, బాధితులకు తూతూమంత్రంగా పులిహోర ప్యాకెట్లు, బిస్కెట్ ప్యాకెట్లు మాత్రమే ఇచ్చారన్నారు. నరసరావుపేట నియోజకవర్గంలో ఐదు వేలకు పైగా గ్రాడ్యుయేట్ ఓట్లను చేర్పించుకోవాల్సిన లక్ష్యం ఉందన్నారు. పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తల కుటుంబాలకు సంబంధించి డిగ్రీ పూర్తి చేసినవారు ఎక్కడ ఉన్నా ఆన్‌లైన్‌లో ఓటు నమోదు చేసుకోవచ్చున్నారు. పట్టణంలోనూ, మండలంలోని గ్రామాలలోనూ పార్టీ ఇన్‌ఛార్జిలు, మాజీ కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, జెడ్పీటీసీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, గౌతమ్‌రెడ్డి విజయమే లక్ష్యంగా పని చేయాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ అభ్యర్థి గౌతమ్‌రెడ్డి మాట్లాడుతూ తన విజయానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# తెలుగు చలనచిత్ర రంగానికి ఎస్‌పి బాలు సేవలు ఎనలేనివి

**నరసరావుపేట, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :** తెలుగు చలనచిత్ర రంగానికి ఎస్.పి.బాలు సేవలు ఎనలేనివని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ



అరవింద్‌బాబు అన్నారు. స్థానిక టౌన్‌హాల్లో ఆర్కెస్ట్రా కళాకారుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం నాల్గవ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు హాజరయ్యారు. ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కళాకారులను ఉద్దేశించి మాట్లాడారు. తెలుగు చలనచిత్ర పరిశ్రమ ఉన్నంతకాలం బాల సుబ్రహ్మణ్యం పాటలు, గాత్రం, గానం పదిలంగా ఉంటాయన్నారు. పాటలతో ఆయన కోకిలగా అలరించారన్నారు. సినిమా సంగీతం అంటే బాలసుబ్రహ్మణ్యం అనే స్థాయికి ఎదిగారన్నారు. పల్నాడు జిల్లాతోనూ ఆయనకు మంచి అనుబంధం ఉందని తెలియజేశారు. జీవిత సత్యాలను, మనిషి జీవితంలో అనేక దశలలో ఉండే సుఖ సంతోషాలను కవులు పాటగా రాస్తే అద్భుతంగా ఆయన పాడేవారని తెలిపారు. ఆయన పాడిన పాటలు పదిలంగా మన చెవులలో మార్మోగుతూ ఉంటాయన్నారు. గానకోకిల బాలసుబ్రహ్మణ్యం లేకపోవడం తెలుగువారికి లోటని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు సత్కరించారు. పట్టణ ప్రముఖులు పొన్నపాటి ఈశ్వరరెడ్డి, బత్తుల మురళీ, లక్ష్మి, రంగిశెట్టి రామకృష్ణ, రఫీ, యాజ్ఞవల్క్యశర్మ తదితరులు పాల్గొన్నారు.

# సమర్థవంతంగా పింఛన్లను పంపిణీ చేయాలి

## -వీడియో కాన్ఫరెన్సులో కలెక్టర్ అరుణ్‌బాబు

కారంపూడి, సెప్టెంబరు 30 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతినెలా అవ్వాతాతలకు అందిస్తున్న పింఛన్లను సమర్థవంతంగా పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు వీడియో కాన్ఫరెన్సులో అధికారులను ఆదేశించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం



వీడియో కాన్ఫరెన్సు జరిగింది. మండలంలోని వివిధ శాఖల అధికారులు సమన్వయంతో ప్రతి ఇంటికి వెళ్లి పింఛన్లు అందించాలని కోరారు. పింఛన్ల పంపిణీలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఉమాదేవి, మండల విస్తరణాధికారి సత్యప్రసాద్, ఏపీఓ కోటిరెడ్డి, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు వైద్యశిబిరం

**కారంపూడి, సెప్టెంబరు 30 ప్రభాతవార్త:** స్వచ్ఛతాహి సేవ పక్షోత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక ఎంపీఈఓ కార్యాలయంలో గ్రామాల్లో పనిచేసే క్లాప్ మిత్ర, పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత వైద్యశిబిరం జరిగింది. వైద్యశిబిరాన్ని ఎంపీడీఓ ఉమాదేవి ప్రారంభించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి రమ్య,



సీహెచ్ఓ మల్లయ్య, వైద్యసిబ్బంది వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఉమాదేవి మాట్లాడుతూ క్లాప్ మిత్రలు ఆరోగ్యంగా ఉంటేనే పల్లెలన్నీ ఆరోగ్యంగా ఉంటాయన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు. క్లాప్ మిత్రలకు జీతాలను వెంటనే చెల్లిస్తామని వారికి ప్రధానమంత్రి జీవన్ సురక్ష వంటి బీమా పథకాలను తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల విస్తరణాధికారి సత్యప్రసాద్, స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ సుబ్బారావు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# జనసేన ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

**నరసరావుపేట టౌన్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :** జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమానికి పార్టీ నాయకులు అద్దేపల్లి ఆనంద్, గుప్తా శ్రీకాంత్, కృష్ణంశెట్టి గోవిందు, బెల్లంకొండ అనీల్, మిరియాల వెంకటసుబ్బమ్మ, కిషోర్, మల్లి, చెన్నుపల్లి సాంబ, రేణుక, జడ శ్రావణి, నిర్మలా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇస్సపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయంలో మూడు నామాల రూపంలో దీపాలంకరణ చేశారు. సనాతన ధర్మ పరిరక్షణకై రాష్ట్ర డిప్యూటీ సిఎం, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు



ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతున్నా యన్నారు. సనాతన ధర్మాన్ని, హిందూ మతాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తిరుమల తిరుపతి పవిత్రతను, లడ్డూ ప్రసాదం యొక్క విశిష్టతను రక్షించాల్సిన బాధ్య తను పవన్‌కళ్యాణ్ స్వీకరించి ముందడుగు వేశారన్నారు. తిరుమల తిరుపతి ప్రపంచంలోనే గొప్ప దేవాలయమని, కోట్లాది మంది భక్తుల మనోభావాలకు సంబంధించిన విషయమని తెలియజేశారు. లడ్డూ తయారీలో జరిగిన కల్తీని నిగ్గుతేల్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి ఒక్క హిందువు డిప్యూటీ సిఎం కొణిదెల పవన్‌కళ్యాణ్ చేస్తున్న పోరాటానికి మద్దతు తెలపాలన్నారు. హిందువుల మనస్సులో మెదులుతున్న కష్టాన్ని తొలగించేందుకు పవన్‌కళ్యాణ్ ప్రాయశ్చిత దీక్షను చేశారన్నారు. దేవాలయ వ్యవస్థలో తిరిగి ఇటువంటి విషయాలు పునరావృతం కాకుండా హిందూ ధర్మాన్ని, తిరుమల తిరుపతి పవిత్రతను కాపాడుకునే బాధ్యత జనసేనతో పాటు ప్రజలకు ఉందని జనసేన పార్టీ నాయకులు తెలియజేశారు.

# తెలుగు సాహిత్యంలో లెజెండ్ గుర్రం జాషువా

**గుంటూరు విద్య,సెప్టెంబర్ 30,ప్రభాతవార్త :** సాంప్రదాయ కాలంలో ఎన్నో అవమానాలు ఎదురొ న్న జాషువా,వాటినే నిచ్చనగా చేసుకొని తెలుగు సాహిత్యంలో లెజెండ్‌గా నిలిచిన మహోన్నతుడు కవి గుర్రం జాషువా అని ఆంధ్రక్రైస్తవ కళాశాల కరస్పాండెంట్ మోస్ట్ రెవ.కె.ఎఫ్.పరదేశీబాబు అన్నారు.ఆంధ్రక్రైస్తవ కళాశాల తెలుగు విభాగాధిపతి డాక్టర్ కనపాల జోసఫ్ ఆధ్వర్యంలో గుర్రం జాషువా జయంతి వేడుకలు కళాశాల్లో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొమ్మాలపాటి మోజెస్ మాట్లాడుతూ గుర్రం జాషువా తన కవిత్వం ద్వారా




లోకంలో జరుగుతున్న అన్యాయాలపై ఎక్కుపెట్టిన కవిత్వం అగ్నిగోళం అని,అవి దెబురించేవి కావని,గూబలను గుద్ది పలకరించేవి అని పేర్కొన్నారు.ఆంధ్రక్రైస్తవ కళాశాల్లో జాషువా 129వ జయంతి వేడుకల సందర ్భంగా పలువురు జాషువా కవిత్వజ్వాలల గురించి అభిప్రాయాలను వారి ప్రసంగాల ద్వారా తెలియజేశారు.ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లెల్లమూడి మాతృశ్రీ ఓరియెంట్ కాలేజీ లెక్చరర్ డాక్టర్ చదలవాడ విజయ కుమార్ మాట్లాడుతూ జాషువా తన కవిత్వంలో కరుణరసంలో నుంచి వీరరసాన్ని పొంగించిన జాషువా అవి భావోద్వేగంలో,శైలిలో ఆయన్ను ఇంకొకరితో పోల్చలేమన్నారు.కళాశాల తెలుగు శాఖాధ్యక్షుడు,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కనపాల జోసఫ్ మాట్లాడుతూ జాషువా ఆనాటికి,ఈనాటికి సాటిలేని మహాకవి అని ప్రశంసించారు.ఆయన కవిత్వం చెక్కుచెదరనిదని,తెలుగు పద్యానికి హృద్యమైన శైలిని అందించారన్నారు.అనంతరం విద్యార్థులచే జాషువా పద్యాలను పాడించారు.అలాగే పేద విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలను కళాశాల తెలుగు శాఖాధ్యక్షుడు,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కనపాల జోసఫ్ బహుకరించారు.కార్యక్రమంలో తెలుగు శాఖ లెక్చరర్ డాక్టర్ కిరణ్ కుమార్,శ్యామ్,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎస్టీ బాలుర విద్యార్థుల ఎంపిక

**కారంపూడి, సెప్టెంబరు 30 ప్రభాతవార్త:** రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు కారంపూడి ఎస్టీ బాలుర విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ వేణుగోపాల్ సోమవారం తెలిపారు. ఈ నెల 23న జరిగిన నియోజకవర్గస్థాయి ఖోఖో పోటీల్లో అండర్-17 విభాగంలో ఎం.రాజశేఖరనాయక్, ఆర్.అంజినాయక్‌లు జిల్లాస్థాయికి ఎంపికయ్యారని, 28వ తేదీన చిలకలూరిపేటలోని ఏఎంజీ పాఠశాలలో జరిగిన బాక్సింగ్ పోటీల్లో అండర్ -14లో వి.బీమా తేజానాయక్, అండర్-17లో బి.హనుమానాయక్‌లు రాష్ట్రస్థాయి



పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థులు జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఎంపిక కావడంతో వైస్ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, పీఈటీ జేఎల్‌హెచ్ ఫ్రాంక్లిన్, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

# ఎన్ఇసి విద్యార్థుల ప్రతిభ

**నరసరావుపేట, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :** నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాల ఎంబిఏ విద్యార్థులు జాతీయస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ చూపారు. విద్యార్థుల అభినందన కార్యక్రమంలో సోమవారం కళాశాల ఛైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ ఎస్.వెంకటేశ్వర్లు కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు మాట్లాడుతూ ఎంబిఏ విద్యార్థులు షేక్.జాస్మిన్, కవిత, పి.అఖిల్‌బాబు, ఎస్.రాకేష్‌లు జాతీయస్థాయిలో జరిగిన నేషనల్ లెవల్ మేనేజ్‌మెంట్ ఫెస్ట్‌లో తమ ప్రతిభతో ద్వితీయస్థానంలో నిలిచారన్నారు. కళాశాలలో విద్యార్థులకు చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసం, నూతన సాంకేతిక అంశాలు, బిజినెస్ మార్కెట్‌కు సంబంధించిన విధానాలను బోధిస్తున్నామన్నారు. విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని కళాశాల యాజమాన్యం వివిధ కార్యక్రమాలను నిర్వహించి ప్రోత్సహిస్తుందని ఛైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి.పట్టాభిరామ్, వైస్ ఛైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి.సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# తమిళనాడు రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా ఉదయనిధి స్టాలిన్ నియామకం అభినందనీయం

**గుంటూరు విద్య,సెప్టెంబర్ 30,ప్రభాతవార్త :** తమిళనాడు రాష్ట్ర ఉపము ఖ్యమంత్రిగా ఉదయనిధి స్టాలిన్ నియామకం అభినందనీయమని బహుజన మహాసేన రాష్ట్ర గౌరవాధ్యక్షులు హేతువాది చింతా రామ్‌ప్రసాద్ అన్నారు.పెరియార్ జయంతి వేడుకల కార్యక్రమంలో రాంప్రసాద్ మాటా ్లడారు.పెరియార్ యొక్క హేతువాద భావజాలంతో



డిఎంకె పార్టీ ఏర్పడిందన్నారు.దేశంలో జాతీయ పార్టీలు మాత్రమే రాజ్యం ఏలుతున్న సమయంలో 1967స ్వంతంగా స్పష్టమైన మెజార్టీతో రాష్ట్రస్థాయి ఎన్నికల్లో దేశ చరిత్రలో తొలిసారి ఒక ప్రాంతీయపార్టీగా డిఎంకె అధికారంలోనికి రావడం అప్పట్లో సంచలనాత్మకమైన రాజకీయ అంశమని రాంప్రసాద్ పేర్కొన్నారు. హేతువాదం,సోషల్ జస్టిస్,సోషలిస్టు భావాజాల పునాదులపై పరిపాలన చేసు ్తన్న తమిళనాడు డిఎంకె పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రజాస్వామ్య హితంగా ఉదయనిధి స్టాలిన్‌ను ఉపముఖ్యమంత్రిగా నియమించడం ఎంతో హర్షణీయమని పేర్కొన్నారు.హేతువాద భావాలు కలిగిన స్టాలిన్ లాంటి ఆదర్శభావాలు ఉన్న నాయకులు దేశానికి ఎంతోఅవసరం అని బహుజన మహాసేనా రాష్ట్ర అధ్యక్షుడు వర్దన్ యాదవ్ తెలిపారు.

# కెఎన్‌పిఎస్ ఆధ్వర్యంలో ఆందోళన

**నరసరావుపేట, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :** కెఎన్‌పిఎస్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కలెక్టర్, ఎస్పీ కార్యాలయాల వద్ద ఆందోళన కార్యక్రమాలను నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి కె.కృష్ణ మాట్లాడుతూ చిలకలూరిపేట మండలం యడవల్లి గ్రామానికి చెందిన ఉయ్యాల ఏడుకొండలు ఇంటిని జేసిబితో కూల్చడం జరిగిందన్నారు. ఈ సంఘటనలో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదును పోలీసులు ఎంతమాత్రం పట్టించుకోలేదన్నారు. గత నెల 18న ఎస్.టి.కాలనీలో ఈ సంఘటన జరిగిందన్నారు. బాధితుని ఇంటిని కూల్చివేయడంతో పాటు కులం పేరుతో సైతం దూషించారన్నారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలను కలవకుండా గ్రామంలో బాధితులను నిర్బంధించారన్నారు. బలవంతంగా పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి గ్రామస్తులతో సంతకాలు చేయించడం శోచనీయమన్నారు. బాధితునికి న్యాయం చేయాలని, విచారణలో అన్యాయం చేసిన పోలీస్ అధికారులపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర కార్యదర్శి కె.కృష్ణ డిమాండ్ చేశారు. ధర్నా కార్యక్రమంలో నాయకులు నాగేశ్వరరావు, రాజశేఖర్, జయమ్మ, కొండారెడ్డి, ఏడుకొండలు, సాంబయ్య, ఝాన్సీ, దయామణి, శ్రీలక్ష్మి, కిషోర్ పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులు

**యడ్లపాడు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వంకాయలపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు రాష్ట్ర స్థాయి బాస్కట్ బాల్ టీమ్ ఎంపికైనట్లు పాఠశాల హెచ్ జె రవి తెలిపారు. ఈ సందర్భంగా అయన వివరిస్తూ ఉమ్మడి గుంటూరు జిల్లా బాస్కట్ బాల్ టీమ్ ఎంపిక కార్యక్రమం నరస్సరావుపేట పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల నందు సోమవారం నిర్వహించిన ఎంపికలలో పాఠశాలలోని 9వ తరగతి విద్యార్థిని పి నాగవైష్ణవి అండర్-17 ఉమ్మడి జిల్లా టీమ్‌కు, మరోక విద్యార్థిని బి హంసిక అండర్-14 ఉమ్మడి గుంటూరు జిల్లా టీమ్‌కు ఎంపిక అవ్వటం జరిగిందన్నారు. అక్టోబర్ 17,18,19 తేదీలలో జరిగే అండర్-17విభాగంలో జరుగు రాష్ట్రస్థాయి



పోటీలలో ఉమ్మడి గుంటూరు జిల్లా టీమ్‌కు విద్యార్థిని ప్రాతినిద్యం వహిస్తుందని, ఈ పోటీలు పశ్చిమ గోదావరి జిల్లా మర్టెరు లో జరుగనున్నాయన్నారు. అక్టోబరు చివరి వారంలో వినుకొండలో జరిగే అండర్-14విభాగంగా రాష్ట్రస్థాయి పోటీలలో విద్యార్థిని బి హంసిక ఉమ్మడి గుంటూరు జిల్లా టీమ్‌కు ప్రాతినిధ్యం వహించటం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పిడి బి శ్రీనివాస్‌ను, విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు మరియు గ్రామ సర్పంచ్ వడ్డేపల్లి నరసింహారావు, పాఠశాల చైర్మన్ టి రాముడు, గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

1-10pg10.qxd:1-10pg10.qxd 01/01/01 7:07 AM Page 1





## మహిళల టి20 ప్రపంచకప్ వార్మప్‌లో
# భారత్ ఘన విజయం

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) మహిళల టీ20 ప్రపంచకప్ తొలి వార్మప్ మ్యాచ్‌లో భారత్ విజయం సాధించింది. ఈమ్యాచ్‌లో భారత్ అమ్మాయిల జట్టు 20పరుగుల తేడాతో వెస్టిండీస్ మహిళల జట్టుపై గెలిచింది. మొదట బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 141 పరుగులు చేసింది. జెమీమా రోడ్రిగ్స్ 40 బంతుల్లో 52 పరుగులు, 5 ఫోర్లతో అర్థశతకంతో ఆకట్టుకోగా,యస్తిక భాటియా 24 పరుగులు, ఒకఫోర్, ఒకసిక్సర్‌తో ఫర్వాలేదనిపించింది. ఇక వెస్టిండీస్ బౌలర్లలో హేలీ మాథ్యూస్ 4 వికెట్లు పడగొట్టింది. అనంతరం లక్ష్య ఛేదనలో వెస్టిండీస్ 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 121 పరుగులు చేసింది. ఇక ఈ నెల 3 నుండి మహిళల ప్రపంచ కప్ ప్రధాన టోర్నీ ప్రారంభం కానుంది.

# దక్షిణాఫ్రికాపై ఐర్లాండ్ సంచలన విజయం

**ఢిల్లీ:** క్రికెట్ పసికూన ఐర్లాండ్ చేతుల్లోనూ దక్షిణాఫ్రికా ఓటమి పాలైంది. రెండు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా అబుదాబీ వేదికగా జరిగిన రెండో టీ20లో దక్షిణాఫ్రికా ఐర్లాండ్ సంచలన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో గెలుపుతో ఐర్లాండ్ రెండు మ్యాచ్ సిరీస్‌ను 1-1తో సమం చేసుకుంది. టీ20ల్లో ఐర్లాండ్‌కు దక్షిణాఫ్రికాపై ఇదే తొలి విజయం. ఈ మ్యాచ్‌లో ఐర్లాండ్ 10 పరుగుల తేడాతో గెలుపొందింది. అదైర్ బ్రదర్స్ బ్యాట్‌తో, బంతితో చెలరేగి ఐర్లాండ్‌కు చిరస్మరణీయ విజయాన్ని అందించారు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్ రాస్ అదైర్ మెరుపు శతకంతో 58 బంతుల్లో 100 పరుగులు, 5 ఫోర్లు, 9 సిక్సర్లు కొట్టి విరుచుకుపడటంతో నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 195 పురుగులు చేసింది. ఐర్లాండ్ ఇన్నింగ్స్‌లో పాల్ స్టిర్లింగ్ 31 బంతుల్లో 52 పరుగులు చేసి హాఫ్ సెంచరీతో రాణించాడు. దక్షిణాఫ్రికా బౌలర్లలో వియాన్ ముల్డర్ 2 వికెట్లు, ఎంగిడి, విలియమ్సన, క్రుగెర్ తలో వికెట్ పడగొట్టారు. ఇక 196 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా బ్యాటర్ మార్క్ అదైర్ (4-0-31-4), గ్రహం హ్యూమ్ (4-0-23-3) ధాటికి నిర్ణీత ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 185 పరుగులు మాత్రమే చేయగలిగింది. కాగా పరిమిత ఓవర్ల క్రికెట్‌లో దక్షిణాఫ్రికా ఇటీవల కాలంలో ఘోర ప్రదర్శనలు చేస్తుంది.

## జూనియర్ వరల్డ్ ఛాంపియన్‌షిప్..
## స్వర్ణాలతో మెరిసిన భారత్ షూటర్లు



**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ షూటింగ్ స్పోర్ట్స్ ఫెడరేషన్ (ఐఎస్ఎస్ఎఫ్) ఆధ్వర్యంలో జూనియర్‌వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ షూటర్లు, ముఖ్యంగా అమ్మాయిలు అదరగొట్టారు. ఈవరల్డ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో స్వర్ణాలతో మెరిశారు. లిమా వేదికగా జరుగుతున్న జూ.వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో పురుషుల, మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ టీమ్ ఈవెంట్స్‌లో స్వర్ణపతకాలను గెలుచుకున్నారు. మహిళలవిభాగంలో కనిష్క, లక్షిత, అంజలి 1,708 పాయింట్లతో బంగారు పతకాన్ని కైవసరం చేసుకున్నారు. అజర్‌బైజాన్, ఉక్రెయిన్ వరుసగా రెండు, మూడు స్థానాల్లో నిలిచి రజతం, కాంస్య పతకాలను దక్కించుకున్నారు. అలాగే మహిళల వ్యక్తిగత ఈవెంట్‌లో కనిష్క కాంస్యం సాధించింది. ఇక పురుషుల వ్యక్తిగత 10 మీటర్ల ఎయిర్ పిస్టర్ ఫైనల్ చేరిన ఉమేశ్, ప్రధ్యుమ్న 6,8 స్థానాల్లో నిలిచారు. కాగా ఈ వరల్డ్ ఛాంపియన్‌షిప్ పురుషుల విభాగంలో ఉమేశ్, ప్రధ్యుమ్న సింగ్, ముఖేశ్‌తో కూడిన భారత్ త్రయం 1,726 పాయింట్లు సాధించి స్వర్ణాన్ని ముద్దాడింది. ఇటలీకి రజతం దక్కగా, రొమానియా షూటర్లుకు కాంస్యం లభించింది.

## ఛాంపియన్స్ ట్రోఫీ హిస్టరీలో..
# అత్యధిక సిక్సర్లు బాదిన హీరోలు

### టాప్ 3లో భారత్ నుండి ఒక్కరికే ఛాన్స్



**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఛాంపియన్స్ ట్రోఫీ అంటేనే క్రికెట్ అభిమానులకు అదో పెద్ద పండగా. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ మొదటి ఎడిషన్ 1998లో బంగ్లాదేశ్‌లో జరిగింది. అప్పటినుండి ఛాంపియన్స్ ట్రోఫీ 8 ఎడిషన్లు జరిగాయి. ఛాంపియన్స్ ట్రోఫీ-2025 రాబోయే 9వ ఎడిషన్‌కు ఈ సారి పాకిస్థాన్ ఆతిథ్యం ఇస్తోంది. ఈ ఛాంపియన్స్ టోర్నీలో వరకూ చాలా మంది బ్యాట్స్‌మెన్స్ విధ్వంసం సృష్టించి బౌలర్లను బెంబేలెత్తించారు.

పలువురు బ్యాటర్లు సిక్సుల మీద సిక్సులు కొట్టి రాణించి ప్రత్యర్థులను ముప్పుతిప్పలు పెట్టి చిత్తు చేశారు. ఈ నేపథ్యంలో ఇప్పటి వరకూ జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ చరిత్రలో అత్యధిక సిక్సర్లు కొట్టిన బ్యాట్స్‌మెన్లు టాప్-3లో టీమిండియాకు చెందిన ఒక స్టార్ ప్లేయర్‌కు కూడా చోటు దక్కింది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో అత్యధిక స్సిక్సర్లు కొట్టిన బ్యాట్స్‌మన్స్ టాప్-3లో అగ్ర స్థానంలో టీమిండియాకు చెందిన స్టార్ ప్లేయర్, భారత్ మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ నిలిచాడు. ఈ టోర్నమెంట్‌లో ఈ మాజీ కెప్టెన్ 17 సిక్సర్లు కొట్టాడు. గంగూలీ తొలిసారిగా 1998లో ఛాంపియన్స్ ట్రోఫీ ఆడగా, మళ్లీ చివరి సారిగా 2004లో పాల్గొన్నాడు. అతడు ఛాంపియన్స్ ట్రోఫీలో మొత్తం 13 మ్యాచ్‌లు ఆడాడు. 73.88 సగటుతో 655 పరుగులు చేశాడు. ఈ సమయంలో సౌరవ్ మూడు సెంచరీలు, హాఫ్ సెంచరీలు చేశాడు. టోర్నమెంట్‌లో అతడి అత్యధిక స్కోరు 141 పరుగులు. ఛాంపయన్స ట్రోఫీలో శిఖర్ ధావన్ తర్వాత అత్యధిక పరుగులు చేసిన రెండో బ్యాట్స్‌మెన్ గంగూలీ కావడం విశేషం. ఇక యూనివర్స్ బాస్ అంటే క్రిస్ గేల్ నిలబడి సిక్సర్లు కొట్టడంలో నిపుణుడు. ఛాంపియన్స్ ట్రోఫీలోనూ అతని మ్యాజిక్ కనిపించింది. 2002 నుండి 2013 మధ్య గేల్ ఈ టోర్నమెంట్‌లో 17 మ్యాచ్‌లు ఆడాడు. ఈ సమయంలో అతను 52.73 సగటుతో 791 పరుగులు చేశాడు. ఇందులో 15 సిక్సర్లు ఉన్నాయి. ఈ సీనియర్ ఎడమ చేతి వాటం బ్యాట్స్‌మెన్ ఛాంపియన్స్ ట్రోఫీ టోర్నమెంట్‌లో 3 సెంచరీలు, ఒకక అర్థ సెంచరీని సాధించాడు. అతని అత్యధిక స్కోరు 133 పరుగులు. ఛాంపియన్స్ ట్రోఫీలో అత్యధిక పరుగులు చేసిన వారిలో గేల్ టాప్-3లో 2వ స్థానంలో ఉన్నాడు. అలాగే ఈ జాబితాలో 3వ స్థానంలో ఇయోస్ మోర్గాస్ ఉన్నాడు. ఇంగ్లండ్ మాజీ ప్రపంచ విజేత ఇయాన్ మోర్గాన్ 2009 నుండి 2017 మధ్య కాలంలో జరిగిన ఛాంపియన్స్‌ట్రోపీలో 13 మ్యాచ్‌లు ఆడాడు. ఈ సమయంలో అతను 43.90 సగటుతో 439 పరుగులు చేశాడు. అందులో అతని బ్యాటన నుండి 14 సిక్సర్లు వచ్చాయి. ఈ ఎడమ చేతి వాటం బ్యాట్స్‌మన్ టోర్నీలో 4 అర్థ సెంచరీలు ఆడాడు.




# 147 యేళ్ల ప్రపంచ టెస్ట్‌లో.. టీమిండియా అరుదైన వరల్డ్ రికార్డ్

### ఫాస్టెస్ట్ 50, ఫాస్టెస్ట్ 100 పరుగులు నమోదు

### తొలి ఇన్నింగ్స్‌లో బంగ్లా 233 పరుగులు

**ఢిల్లీ:** కాన్పూర్ వేదికగా బంగ్లాదేశ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో భారత్‌టాపార్డర్ బ్యాటర్లు చరిత్ర సృష్టించారు.ఫాస్టెస్ట్ 50, ఫాస్టెస్ట్ 100 పరుగులు నమోదు చేసి పలు రికార్డులు నెలకొల్పారు. ఈ రెండో టెస్టులో బంగ్లాదేశ్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 233 పరుగులకు ఆలౌట్ అయింది. రెండు రోజుల విరామం తర్వాత సోమవారం ప్రారంభమైన నాలుగో రోజు ఆటలో భారత్ బౌలర్లు చెలరేగారు. 107/3 ఓవర్ నైట్ స్కోరుతో నాలుగో రోజును ప్రారంభించిన బంగ్లాదేశ్ అదనంగా 126 పరుగులు చేసి తమ తొలి ఇన్నింగ్స్‌ను ముగించింది. భారత్ బౌలర్లలో జస్ప్రిత్ బుమ్రా 3 వికెట్లు పడగొట్టగా, సిరాజ్ 2 వికెట్లు, అశ్విన్ 2 వికెట్లు, ఆకాష్ దీప్ 2 వికెట్లు సాధించారు. అనంతరం మొదటి ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన టీమిండియా దూకుడుగా ఆడుతోంది. ఓపెనర్లు రోహిత్ శర్మ, యశస్వీ జైస్వాల్, గిల్ అద్భుతం చేశారు. 147 ఏళ్ల ప్రపంచ టెస్టు క్రికెట్‌లో అరుదైన రికార్డును క్రియేట్‌చేశారు. ఇన్నింగ్స్ ప్రారంభం నుంచే భారత్ ఓపెనర్లు రోహిత్, జైస్వాల్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయారు. వీరిద్దరి దూకుడు ధాటికి భారత్ స్కోర్ కేవలం 3 ఓవర్లలోనే 50 పరుగుల మార్క్‌ను అందుకుంది. తద్వారా వరల్డ్ రికార్డును టీమిండియా తమ ఖాతాలో వేసుకుంది. టెస్టు క్రికెట్ హిస్టరీలోనే ఫాస్టెస్ట్ ఫిఫ్టీ చేసిన జట్టుగా భారత్ నిలిచింది. ఇంతకు ముందు ఈ రికార్డు ఇంగ్లండ్ పేరిట ఉండేది. ఈ ఏడాది జూలైలో వెస్టిండీస్‌తో జరిగిన టెస్టులో ఇంగ్లండ్ 4.2 ఓవర్లలో 50 పరుగులు చేసి ఈ రికార్డు సాధించింది. తాజా మ్యాచ్‌తో ఇంగ్లండ్ ఆల్‌టైమ్ రికార్డును రోహిత్ సేన బ్రేక్ చేసింది. 16 ఓవర్లు ముగిసే సరికి టీమిండియా 2 వికెట్లు నష్టానికి 138 పరుగులు చేసింది. అయితే జట్టు స్కోరు 50 పరుగులు దాటిన తర్వాత ఓపెనర్ రోహిత్23పరుగులతో ఔటయ్యాడు. అయినప్పటికీ జైస్వాల్ జోరు తగ్గించ లేదు వన్ డౌన్‌లో దిగిన శుభ్‌మన్ గిల్‌తో కలిసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. ఈ క్రమంలోనే జైస్వాల్, గిల్ జోడీ 10.1 ఓవర్లలోనే జట్టు స్కోరు 100 పరుగులు దాటింది. టెస్టుల్లో వేగవంతమైన 100 పరుగులు కూడా ఇదే కావడం విశేషం. క్రీజులో శుభ్‌మన్ గిల్ 37 పరుగులు, రిషబ్ పంత్ 4 పరుగులతో ఉన్నారు. అదేవిధంగా యశస్వీ జైస్వాల్ 51 బంతుల్లో 72 పరుగులు, 12 ఫోర్లు, 2 సిక్స్‌లతో అద్భుతమైన హాఫ్ సెంచరీ చేసి చెలరేగగా, రోహిత్ శర్మ 23 పరుగులు చేశాడు. తొలి ఇన్నింగ్స్‌లో మెరుపు ఓపెనింగ్‌ను మిడిలార్డర్ బ్యాటర్లు సమర్థవంతంగా వినియోగించుకున్నారు. వేగవంతమైన 50, 100, 150 తర్వాత టెస్టుల్లో ఫాస్టెస్ట్ 200 మార్క్ అందుకున్న ఘనత కూడా టీమిండియా తన పేరిట లిఖించుకుంది. ఈ మ్యాచ్‌లో టీమిండియా 24.5 ఓవర్లలో 200 మార్క్‌ను అందుకుంది. దీంతో టెస్టుల్లో అతి తక్కువ ఓవర్లలో ఈ మైలు రాయి అందుకున్న జట్టుగా టీమిండియా రికార్డు సృష్టించింది. ఈ క్రమంలో ఆస్ట్రేలియా, పాకిస్థాన్ రికార్డును బ్రేక్ చేసింది.

# 66% పెరిగిన క్రెడ్ ఆదాయం..

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30:** క్రెడిట్ కార్డు బిల్లు పేమెంట్స్ యాప్ క్రెడ్ ఆదాయం భారీగా పెరిగింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.2,473 కోట్ల ఆదాయం నమోదు చేసింది. అంతకుముందు యేడాదితో పోలిస్తే 66శాతం వృద్ధి నమోదైంది. మానటైజ్డ్ సభ్యులు పెరగడం, యూజర్‌ను చేర్చుకునే ఖర్చు తగ్గడం ఇందుకు కారణం. అంతేకాదు నిర్వహణ నష్టాలు కూడా రూ.1024 కోట్లతో పోలిస్తే రూ.609 కోట్లకు తగ్గినట్లు కంపెనీ ఓ ప్రకటనలో తెలిపింది. గతేడాదితో పోలిస్తే మానటైజ్డ్ మెంబర్ల సంఖ్య 58 శాతం మేర పెరిగిందని సంస్థ వ్యవస్థాపకుడు కునాల్ షా పేర్కొన్నారు. యూజర్‌ను చేర్చుకునే ఖర్చు సైతం 40శాతం మేర తగ్గిందని తెలిపారు. తమ ప్లాట్‌ఫామ్ వినియోగించే చేసే పేమెంట్ల విలువ కూడా 55శాతం మేర పెరిగిందని, ఒక్క యేడాది రూ.6.87 లక్షల కోట్ల విలువైన చెల్లింపులు జరిగాయని చెప్పారు. క్రెడిట్ కార్డు బిల్లు చెల్లింపులో పాటు యుపిఐ చెల్లింపులు, క్రెడ్ పే ద్వారా చేసే ఆన్‌లైన్ చెల్లింపుల సదుపాయం




వల్ల మొత్తం చెల్లింపుల సంఖ్య 254 శాతం పెరిగిందని కునాల్ చెప్పారు. వెహికల్ మేనేజ్ మెంట్ ఫీచర్‌తో గతేడాది తీసుకొచ్చిన క్రెడ్ గ్యారేజ్‌ను 6.5 మిలియన్ వాహనదారులు వినియోగిస్తున్నారని తెలిపారు. క్రెడ్ నుంచి త్వరలో మరిన్ని కొత్త ఉత్పత్తులు కూడా రాబోతున్నాయని పేర్కొన్నారు.

# మూడు లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి

**ముంబై, సెప్టెంబర్ 30:** దేశీయ స్టాక్ మార్కెట్ల సూచీలు భారీ నష్టాల్లో ముగి సాయి. గరిష్టాల వద్ద ఇన్వెస్టర్ల లాభాల స్వీకరణకు దిగడం, విదేశీ ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను వెనక్కి తీసుకోవడం వంటి కారణాలతో సూచీలు భారీగా పతనమయ్యాయి. ముఖ్యంగా రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐసిఐసిఐబ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, యాక్సిస్ బ్యాంకు షేర్లలో అమ్మకాల ఒత్తిడి సూచీలను పడేశాయి. సెన్సెక్స్ 1200 పాయింట్లకు పైగా నష్టపోగా, నిఫ్టీ 26వేల మార్కును కోల్పోయి 25,800 స్థాయికి చేరింది. ఇన్వెస్టర్ల సంపద దాదాపు రూ.3.5 లక్షల కోట్లు ఆవిరైంది. బిఎస్ఇలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.474.4 లక్షల కోట్లకు




చేరింది. చివరికి సెన్సెక్స్ 1272 పాయింట్ల నష్టంతో 84,299.78 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 368 పాయింట్లు నష్టపోయి 25,810.85 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 10 పైసలు పడిపోయి రూ.83.80కి చేరింది. జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఎన్‌టిపిసి, టాటా స్టీల్, టైటాన్ కంపెనీ, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు మాత్రమే లాభపడ్డాయి. రిలయన్స్ఇండస్ట్రీస్, యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, నెస్లే ఇండియా, టెక్ మహీంద్రా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 71.64 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 2669 డాలర్ల వద్ద కొనసాగింది. వృద్ధికి ఊతం ఇచ్చేలా చైనా ప్రభుత్వం ఇటీవల చేపట్టిన కొన్నిచర్యలు విదేశీ ఇన్వెస్టర్లు అటుగా దృష్టిసారించినట్లు మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే షాంఘై, హాంకాంగ్ మార్కెట్లు సోమవారం రాణించాయి. ఇది మన మార్కెట్లకు నెగిటివ్‌గా మారింది. పశ్చిమాసియాలో నెలకొన్న భౌగోళిక ఉద్రికత్త పరిస్థితులు కూడా ఇన్వెస్టర్లను కలవరపాటుకు గురి చేస్తున్నాయి. లెబనాన్‌పై ఇజ్రాయెల్ విరుచుకుపడుతుండడం ఇందుకు కారణం. ఫెడ్ వడ్డీ రేట్ల కోత ప్రకటన తర్వాత దూసుకెళ్లిన మార్కెట్లకు గరిష్టాల వద్ద ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు దిగడం కూడా మరో కారణంగా మార్కెట్ అనలిస్టులు చెబుతున్నారు.




# 'చిన్న మొత్తాలపై' వడ్డీరేట్లు యధాతథం

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30:** చిన్న మొత్తాల పొదుపు పథకాలపై వడ్డీరేట్లను కేంద్రం మరోసారి యధాతథంగా ఉంచింది. అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికానికి పాత వడ్డీరేట్లే కొనసాగనున్నాయి. పిపిఎఫ్, సుకన్య సమృద్ధి యోజన, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ వంటి పథకాలపై వడ్డీరేట్లను సవరించకపోవడం వరుసగా ఇది మూడోసారి. జులై-సెప్టెంబర్ త్రైమాసికంలో కొనసాగిన వడ్డీరేట్లే మూడో త్రైమాసికంలోనూ కొనసాగుతాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. నోటిఫికేషన్ ప్రకారం, సుకన్య సమృద్ధియోజన పథకంపై ఎప్పటిలానే 8.2 శాతం వడ్డీ లభించనుంది. మూడేళ్ల టర్మ్ డిపాజిట్‌పై 7.1శాతం వడ్డీ లభిస్తుంది. పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ పథకానికి 7.1శాతం, పోస్టాఫీస్ సేవింగ్స్ స్కీమ్‌పై 4శాతం వడ్డీ లభిస్తుంది. కిసాన్ వికాస్ పత్ర పథకంపై 7.5 శాతం లభిస్తుంది. 115 నెలల్లో గడువు తీరుతుంది. నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్‌పై 7.7శాతం, మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ 7.4శాతం చొప్పున వడ్డీ లభిస్తుందని ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది.


# ఎల్ అండ్ టి చేతికి కీలక ఆర్డర్

**ముంబై, సెప్టెంబర్ 30:** లార్సెన్ అండ్ టూబ్రో (ఎల్‌అండ్‌టి) సోమవారం దేశంలోని దక్షిణ ప్రాంతంలో ఎనర్జీ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్‌ను అభివృద్ధి, అమలు చేయడానికి ఆర్డర్ పొందినట్లు స్టాక్ ఎక్ఛేంజ్ ఫైలింగ్‌లో తెలిపింది. ఈ ఆర్డర్ ఎల్‌అండ్‌టికి పవర్ ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ వర్టికల్‌కు సంబంధించిన అనుబంధ సంస్థ డిజిటల్ ఎనర్జీ సొల్యూషన్స్ ద్వారా వచ్చింది. ఈ ప్రాజెక్ట్‌లో ఆంధ్రప్రదేశ్, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, తెలంగాణాలలో ప్రాంతీయ/రాష్ట్ర లోడ్ డిస్పాచ్ కేంద్రాల కోసం వ్యవస్థలను ఏర్పాటు చేస్తారు. దీనివల్ల ఎలక్ట్రిక్ గ్రిడ్‌కు సంబంధించిన డిజిటలైజేషన్ మెరుగుపడుతుంది. డిజిటల్ ఎనర్జీ సొల్యూషన్స్ అనేది పవర్ సిస్టం నిపుణుల ప్రత్యేక సెటప్. ఇది భారత్, మధ్యప్రాచ్యం, యుఎస్‌లో ఎలక్ట్రిక్ గ్రిడ్‌కు సంబంధించిన డిజిటలైజేషన్‌ను వేగవంతం చేయడానికి అధునాతన గ్రిడ్ సేవలు, పవర్ కన్సల్టింగ్ సర్వీసెస్, సిస్టం ఇంటిగ్రేషన్ పరిష్కారాలను అందిస్తోంది.

LARSEN & TOUBRO

# యుఎస్‌కు పెరిగిన స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30:** భారత్ నుంచి అమెరికాకు స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు భారీగా పెరిగాయి. గత మూడు త్రైమాసికాలలో విలువపరంగా నాన్ ఇండస్ట్రియల్ డైమండ్ల ఎగుమతులను ఇవి అధిగమించాయి. జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 2 బిలియన్ డాలర్లకు చేరుకున్నట్లు డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్ గణాంకాలు సూచిస్తున్నాయి. అదే సమయంలో డైమండ్ల ఎగుమతులు 1.44 బిలియన్ డాలర్ల వద్ద ఉన్నాయి. స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో ఆపిల్ ఐఫోన్లే కీలక పాత్ర పోషిస్తున్నాయి. డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 1.42 బిలియన్ డాలర్లకు చేరుకోగా, అప్పుడు డైమండ్ల ఎగుమతులు 1.3 బిలియన్ డాలర్ల వద్ద ఉన్నాయి. ఆ తర్వాత త్రైమాసికంలో ఎగుమతులు పెరిగి 2.02 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. 2024 ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో భారత్ నుంచి అమెరికాకు ఎగుమతుల్లో స్మార్ట్‌ఫోన్లు నాలుగో స్థానాన్ని ఆక్రమించాయి. మొబైల్ డివైజ్‌ల కోసం భారత్ తీసుకొచ్చిన ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ పథకం విజయాన్ని స్మార్ట్ ఫోన్ ఎగుమతులు సూచిస్తున్నాయని నిపుణులు అంటున్నారు. పిఎల్ఐ ప్రవేశపెట్టడానికి ముందు వీటి



ఎగుమతుల విలువ 1.6 బిలియన్ డాలర్ల వద్ద ఉండేది. ఇక భారత్ నుంచి స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో ఆపిల్ ఐఫోన్లదే అధిక వాటా. 2023 ఆర్థిక సంవత్సరంలో భారత్ నుంచి 5 బిలియన్ డాలర్ల విలువైన ఆపిల్ ఐఫోన్లు ఎగుమతయ్యాయి. మన దేశం నుంచి మొత్తం స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 11.1 బిలియన్ డాలర్లకు చేరడంలో ఇవి గణనీయ పాత్ర పోషించాయి. ఇక 2024 ఆర్థిక సంవత్సరంలో ఐఫోన్ ఎగుమతుల విలువ 10 బిలియన్ డాలర్లకు చేరుకోగా, భారత్ నుంచి మొత్తం స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో 66శాతానికి చేరాయి.

# వాణిజ్యం

## 2.17 కోట్ల సిమ్‌కార్డుల రద్దు దిశగా కేంద్రం!

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30:** సైబర్ నేరాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోన్న నేపథ్యంలో కేంద్రం మరిన్ని చర్యలకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. నకిలీ పత్రాలు సమర్పించి పొందిన, సైబర్ క్రైమ్‌లలో ప్రమేయం ఉన్న సిమ్ కార్డుల రద్దు దిశగా కేంద్రం అడుగులు వేస్తున్నట్లు తెలిసింది. ఈచర్యలో అమల్లోకి వస్తే 2.17కోట్ల సిమ్‌కార్డులు రద్దు కానున్నాయి. అలాగే 2.26 లక్షల మొబైల్ ఫోన్లను బ్లాక్ చేయనున్నట్లు కథనాలు పేర్కొన్నాయి. ఇటీవల కేంద్ర హోంమంత్రిత్వ శాఖ నిర్వహించిన సమావేశంలో ఈ కనెక్షన్ల రద్దుకు సంబంధించిన సమాచారాన్ని టెలికం శాఖ సమర్పించినట్లు తెలిసింది. ఆ సమావేశంలో బ్యూరో ఆఫ్ ఇమిగ్రేషన్, ఆర్‌బిఐ, జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ), ఐటి శాఖ,



సిబిఐకు చెందిన అధికారులు, ఇతర భద్రతా ఏజెన్సీలకు చెందిన నిపుణులు, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన సీనియర్ అధికారులు పాల్గొన్నారు. సిమ్ కార్డులు జారీ చేసేప్పుడు నో యువర్ కస్టమర్‌ని సమర్థవంతంగా అమలు చేసేందుకు పలు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది. కంబోడియా కేంద్రంగా జరుగుతున్న సైబర్ నేరాల గురించి కొన్ని నెలల క్రితం మీడియాలో కథనాలు వెలువడిన విషయం విదితమే. దాదాపు 5వేల మంది భారతీయులు ఆ దేశంలో చిక్కుకుపోయారని, వారి ఇష్టానికి వ్యతిరేకంగా, వారితో సైబర్ నేరాలు చేయిస్తున్నారని వాటి సారాంశం. డేటా ఎంట్రీ పోస్టులకు భారీ వేతనాల ఆశజూపి, సైబర్ మోసాలు చేయించేవారు. టెలీకాలర్లుగా ఫోన్లుచేసి క్రిప్టోకరెన్సీలో పెట్టుబడులు పెడితే భారీగా లాభాలొస్తాయంటూ మోసగించడమే వీరి పని. ఈ విషయం వెలుగులోకి రావడంతో కేంద్రం మంత్రిత్వశాఖలతో కలిపి ఒక కమిటీని వేసింది. బ్యాంకింగ్, ఇమిగ్రేషన్, టెలికం సెక్టార్లలో ఉన్న లోపాలను ఆ కమిటీ గుర్తించింది. ఈ నేపథ్యంలో భారతీయ నంబర్ల మాదిరిగా కనిపించే ఇంటర్నేషనల్ కాల్స్‌ను బ్లాక్ చేయాలని కొన్నినెలల క్రితం టెలికం ఆపరేటర్లకు టెలికం శాఖ ఆదేశాలు జారీ చేసింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14